ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

Official Report

PART II - Proceedings other than Questions and Answers

CONTENTS

	PAGES
Leave of absence [illegible] M.L.A. — Adopted	341
[illegible] the House ..	342
Calling attention to matters of urgent public importance [illegible] ...	342-345
Re: Agreement between Andhra Pradesh and Orissa Governments in respect of the construction of Vamsadhara Project ..	345-346
Administration of Araniyar Project	346-349
Motion on Address by the Governor ... — Adopted	349-463

Note :- *at the commencement of the speech denotes confirmation not received in time from the Member

Printed By Nagarjuna Printing Works, Hyderabad.
For the Director, Government Press, Hyderabad

THE

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

[illegible]

OFFICIAL REPORT

Sixth day of the Fourth Session of the
Andhra Pradesh Legislative Assembly

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Wednesday, the 29th June, 1960.

The House met at Half Past Eight of the Clock

(*Mr. Speaker in the Chair*)

[Questions and Answers]

(See Part I)

LEAVE OF ABSENCE TO SRI B. G. M. A. NARASINGA RAO, M. L. A.

**Sri J. B. Mutyala Rao (Gazwel-Reserved)*: Sir, I move that under Rule 265 of the Andhra Pradesh Legislative Assembly Rules, Sri B. G. M. A. Narasinga Rao, Member, Andhra Pradesh Legislative Assembly may be granted leave of absence for the present meeting of the Assembly as he is ill.

Mr. Speaker: Motion moved.

(Pause)

Mr. Speaker: The question is:

That under Rule 265 of the Andhra Pradesh Legislative Assembly Rules, Sri B. G. M. A. Narasinga Rao, Member, Andhra Pradesh Legislative Assembly may be granted leave of absence for the present meeting of the Assembly as he is ill.

The motion was adopted.

BUSINESS OF THE HOUSE.

శ్రీ జి. గంగారెడ్డి (ముధోల్):— సీలింగ్ మీద సెలెక్ట్ కమిటీ రిపోర్టు తెలుగులో యివ్వకుండానే మళ్లీ ఇప్పుడు కౌలుదారీ రిపోర్టు కూడ ఇంగ్లీషులో యిచ్చారు, తెలుగులో యివ్వలేదు.

శ్రీ కె. యల్. నరసింహారావు (ఇల్లెందు-జనరల్):— అది పార్టీ యిచ్చింది.

మిస్టర్ స్పీకర్:— ప్రభుత్వం ఇచ్చింది కాదు.

CALLING ATTENTION TO MATTERS OF URGENT PUBLIC IMPORTANCE

re: Firing at Sirpur.

మిస్టర్ స్పీకర్:— ఇప్పుడు సిర్పూర్ కార్మికుల పరిస్థితిని గురించిన విషయం ఉన్నది.

*ముఖ్యమంత్రి (శ్రీ డి. సంజీవయ్య):— అక్కడ సబ్-డివిజనల్ మేజిస్ట్రేట్ విచారణ చేస్తున్నారు. అది strict గా judicial enquiry కాక పోయినా, అది quasi-judicial enquiry అవుతుంది. ఇప్పుడు మనం తీసుకుంటే అది prejudice కాదు గదా?

మిస్టర్ స్పీకర్: *Subjudice* అయిన point arise అయ్యేవరకు ఆ విషయం మీద చెబితే తరువాత చూద్దాము. వారికి తెలిసిన information ముందు చెబుతారు.

*శ్రీ పి. సుందరయ్య (గన్నవరం): అధ్యక్షా, గత ఒకటి రెండు సంవత్సరాలుగా కాగజ్‌నగర్‌లో సిర్పూర్ పేపర్ మిల్స్, సిర్‌సిల్క్స్, ఆ ఫ్యాక్టరీలు బిర్లా మేనేజ్‌మెంట్ క్రింద నడుస్తున్నవి. అక్కడ కార్మికులకు, మేనేజ్‌మెంటుకు అనేక సందర్భాలలో ఘర్షణ జరగడం జరుగుతోంది. ఈ మధ్య పత్రికలలో మనం అంతా చూచినట్లు అక్కడ ఉన్న కార్మికుల యూనియన్‌లో రెండు చీలికలు ఉన్నవని, వారి మధ్య ఘర్షణలు జరిగాయని, ఆ ఘర్షణలలో ఒక వర్గానికి చెందిన ఒక కార్మికుడు చంపబడ్డాడని చూచినాము. దాని తర్వాత వచ్చిన ఆందోళన ఫలితంగా పోలీసులు తుపాకులు కాల్చి నలుగురు చనిపోయారని (ఈ విషయం వార్తలో) తెలుస్తోంది. దీనికి ఎవరు బాధ్యులో ఎంక్వైరీ చేయవచ్చును. చంపి

చంపుకు వచ్చి తీసుకోవచ్చును. ఆ విషయంలోకి నేను పోవడంలేదు. దాని రెండు సంవత్సరాలకు పైగా అక్కడ ఘటనలు జరుగుతున్నవి. ఆ మేనేజిమెంటు యూనియన్‌లో చీలికలు తెచ్చేందుకు ఒక గ్రూపును పెంచుకొని చేస్తోందని ఈ శాసనసభ వేదిక మీదనూ, బహిరంగంగానూ అనేకసార్లు చెబుతున్నాము. ఆ విధంగా జరుగుతున్నప్పుడు దాని ఫలితంగా ఒక గ్రూపుకు చెందిన వారిని, యింకొక గ్రూపువారు హత్య చేయడం జరిగింది, పత్రికలలో చూశాము. ఇవన్నీ చూచినప్పుడు, ప్రభుత్వం ఏమి చేస్తోందో తెలియుటలేదు. కార్మిక రంగంలో ఈ విధంగా హత్యలదాకా వెళ్లే పరిస్థితి ఏర్పడుతోంది. ఒక నెల రోజుల క్రితం ప్రాగాటూర్లో కార్మికులలో ఒకరిని చంపడం జరిగింది. ఈ విధంగా జరుగుతున్నప్పుడు గవర్నమెంటు అవలంబిస్తున్న కార్మిక విధానాలలో లోపాలు ఉన్నవా? ఈ మేనేజిమెంట్లు ప్రైవేట్ యూనియన్ పెట్టుకొంటూ పోతూండటంవల్ల భేదాభిప్రాయాలు వస్తే. అక్కడ ఉన్న కార్మికుల చేత సీక్రెట్ బాలెట్ పద్ధతిని తమకు ప్రాతినిధ్యం వహించవలసిన వారిని ఎన్నుకొనేట్లు ప్రభుత్వం ప్రయత్నం చేయుటలేదు. ఘర్షణలు జరిగి హత్యల వరకు పోనివ్వడంవల్ల ప్రభుత్వం చాల నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తోందని అనుకోవలసివస్తోంది. అక్కడ ఘర్షణలు జరుగుతున్నవి. సంవత్సరం నాడు 29, 30. కార్మికుల ఇళ్లు తగులబెట్టారు. మేనేజ్‌మెంటును కూడ కొట్టారు. పత్రికలలో చదివాము. దానికి ఎవరు బాధ్యులు అనే విషయంలోకి నేను పోవడం లేదు. ఆ రోజు దొమ్మీ జరుగుతున్నా అక్కడ armed Police Headquarters ఉన్నా జోక్యం చేసుకోలేదు. ఆ రోజు కాల్పులు జరగలేదు. ఈ రోజున వెనువెంటనే కాల్పులు జరపడం నలుగురు చనిపోవడం, జరుగుతోంది. అక్కడ పోలీసులు కాల్పులు జరపాల్సిన పరిస్థితి వచ్చేదాకా ఎందుకు ఊరుకున్నారు? ఎందుకు ఆ రకంగా జరుగుతోంది? అంతకు వారం రోజులకు ముందు అక్కడ గ్రూపులలో కొట్లాట జరిగింది. రెండు పక్షాల వారిని అరెస్టు చేశారని కూడ పత్రికలలో వార్తలు చూశాము. వాళ్ళలో భేదాభిప్రాయాలవల్ల ఒకరు చనిపోవటం, తర్వాత జరిగిన పోలీసు కాల్పులవల్ల నలుగురు కార్మికులు చనిపోవటం, చాలా మంది కార్మికులకు దెబ్బలు తగలటం జరిగింది. కార్మికులలో ఐక్యత తీసుకు వచ్చుటకు ప్రభుత్వము ఏమి చర్యలు తీసుకొంటున్నది? సీక్రెట్ బాలెట్ పెట్టి ఏ యూనియన్ ఎక్కువ ప్రాతినిధ్యం వహిస్తున్నదో ఆ యూనియన్‌ను మాత్రమే గుర్తించటము ఒక మార్గము. మెజారిటీ కలిగియున్న యూనియన్‌ను గుర్తించకపోవడం, తమ చెప్పుచేతలలో ఉండేటట్లు ఒక చిన్న పోటీ యూనియన్‌ను మేనేజ్‌మెంట్ పెట్టి ప్రోత్సహించటం వల్లనే అనేక స్థలాల్లో యీ ఘర్షణలు జరగటానికి వీలవుతున్నది. ఆ విషయాలను ప్రభుత్వం జాగ్రత్తగా పరిశీలించాలి. "అక్కడ కాల్పులు ఎందుకు జరిగినవి,

పోలీసులు కొందరపడ్డారా? పోలీసు యజమానులకు అనుకూలంగా ప్రవర్తిస్తున్నారా? అన్నది ప్రభుత్వం ఎంక్వయిరీ చేయాలి. అక్కడ పోలీసు పక్షపాతంగా ప్రవర్తిస్తున్నారనే విషయాన్ని మేము అనేకసార్లు ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చాము. "పోలీసులు ఏ పరిస్థితులలో కాల్పులు చేయవలసివచ్చింది? పోలీసులు తమ బాధ్యత సక్రమంగా నిర్వహించారా లేదా? కేవలం అల్లర్లు జరిగాయి కాబట్టి కాల్పులు కాల్చామని చెప్పటం సరైనదేనా? అన్నది తెలుసుకొనుటంకొరకు పబ్లిక్ ఎంక్వయిరీ జరపాలి. సిరిపూర్ మిల్ యజమానులు ఏ రీతిగా కార్మికులలో చీలికలు కల్పించి సంఘర్షణలకు దారి కల్పిస్తున్నారు? ఈ గొడవకు వారు ఎంతవరకు బాధ్యులు? పోలీసువారు మేనేజ్‌మెంట్ తరఫున చేరి, వారి ఇష్టం వచ్చినప్పుడు జోక్యం చేసుకోవటం, ఇష్టంలేనప్పుడు జోక్యం చేసుకోక పోవటం, ఆఖరుకు కాల్పులు జరిపి నలుగురిని చంపటం ఎందుకు జరిగింది? వీటిని గురించి ప్రభుత్వం పబ్లిక్ ఎంక్వయిరీ పెట్టడానికి పూనుకొంటుందా అని అడుగుతున్నాను. డిపార్ట్‌మెంటల్ ఎంక్వయిరీ చేస్తున్నామనటం సక్రమమైందికాదు. ఇక్కడ కొన్ని పాలసీ క్వశ్చన్స్ ఇన్‌వాల్వ్ అయిఉన్నవి. కార్మికులలో ఐక్యత పోవటం, పోటీ యూనియన్స్ రావటం, మేనేజ్‌మెంట్స్ వెనక ఉండి తోడ్పడటం, మేనేజ్‌మెంట్ ప్రోత్సాహంతో పోలీసులు కూడ జోక్యం చేసుకోవటం, ఆఖరుకు తమ ఇష్టంలేనటువంటి కార్యకర్తలను హత్య గావించటం జరుగుతున్నది. ఈ మొత్తము విషయాలన్ని తిరిగి ఆలోచించాలి. ప్రభుత్వం తప్పనిసరిగా పబ్లిక్ ఎంక్వయిరీ జరిపించి, అక్కడి పోలీసులు సక్రమంగా వ్యవహరించారా లేదా అన్నది విచారించటానికి పూనుకొంటుందా లేదా? — ఈ విషయాలన్ని మంత్రిగారు చెప్పాలని కోరుతున్నాను.

*శ్రీ డి. సంజీవయ్య :— అధ్యక్షా, 25 వ తేదీ అల్లర్లు జరగటానికి కారణం— 24 వ తారీఖున రాత్రి 11-15 గంటలకు "షేక్" అను నొక వర్కర్‌ను గ్రూపు తగాదాలవల్ల చంపటం. దానివల్ల అక్కడ అల్లర్లు వచ్చినవి. సుందరయ్యగారు చెప్పినట్లు గత రెండు సంవత్సరాలనుండి అక్కడ అల్లరిగానే ఉన్నది. కార్మికులలో గ్రూపుల వివాదాలు ఉన్నవి. కార్మికులలో అశాంతి ఉన్నది. దానిని గురించి ప్రత్యేకంగా ప్రభుత్వం శ్రద్ధ తీసుకోవటం, స్పెషల్ ఆరమ్డ్ పోలీసును అక్కడ పెట్టటం తటస్థించింది. కొంతవరకు పరిస్థితి బాగుపడి గత ఐదారు మాసాలుగా ప్రొడక్షన్ కూడ బాగా పెరగటం శాంతియుతమైన వాతావరణం నెలకొనటం జరిగింది. ఎక్కడెక్కడో చిన్న చిన్న సంఘటనలు జరగటం తప్ప ప్రమాదకరమైన పరిస్థితులు రాలేదు. కాని 24వ తేదిన జరిగినటువంటి మర్డర్ వల్ల అక్కడి పరిస్థితులు చెడిపోవటం తటస్థించింది. నేను తమకు ఇదివరకే మనవి చేసినట్లు ఆ విషయాలను సబ్ డివిజనల్ మేజిస్ట్రేట్ ఎంక్వయిరీ చేస్తున్నారు. వారి ఎంక్వయిరీ

పరిశీలనగా ఇంకేమైనా అవసరమైతే, అప్పుడు ఆలోచించవలసియుంటుంది. ఇప్పుడే పబ్లిక్ సర్వీసులకి చేయుటం న్యాయం కాదేమోనని నేను భావిస్తున్నాను. ఏమైనా— అప్పుడు పరిస్థితి అదుపులోకి వచ్చింది. ఇన్ని విషయాలు ప్రభుత్వం సూక్ష్మంగా పరిశీలన చేస్తున్నది.

re:- Agreement between Andhra Pradesh and Orissa Governments in respect of the construction of Vamsadhara Project.

*శ్రీ జి. లచ్చన్న (సోంపేట):- అధ్యక్షా, ఇటీవల పత్రికలలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి ఒరిస్సా ప్రభుత్వానికి వంశధార ప్రాజెక్టు నిర్మాణంపట్ల ఏకాభిప్రాయం కుదిరింది అని వార్తలు వచ్చాయి. ఆ విషయాన్ని మంత్రిగారి దృష్టికి తెస్తూ, వాటి వివరాలు తెలపాలని కోరుతూ ఇచ్చిన నోటీసు ఇది. ఇది పది ఏళ్లకు పైగా ఉన్న ప్రపోజల్. ప్రతి ఏటా బడ్జెటులో దానికి కొంత డబ్బు ఎలాట్ చేయటము; అనేక మంది మంత్రులు, ముఖ్య మంత్రులు, ఆర్థిక మంత్రులు శ్రీకాకుళం వచ్చినప్పుడు నేడో రేపో ఫౌండేషన్ వేస్తున్నామని ప్రకటించటము; ఇటీవలనే ప్రస్తుత మంత్రివర్గము నిర్మాణము అయిన తర్వాత జవహర్లాల్ నెహ్రూగారు దీనికి పునాది రాయి వేయటానికి ఆహ్వానించబడ్డారని ప్రకటన చేయటము జరుగుతూ వచ్చింది. రేపు జరుగుతుంది, ఎల్లుండి జరుగుతుంది, అని ప్రజలు ఆశతో ఏళ్ల తరబడి ఎదురుచూసి, అందుకు ఏ వార్తలు ప్రజలు నమ్మలేని ఒక విధాన పరిస్థితి ఏర్పడింది అనేది ప్రభుత్వం గమనించిందని నేను అనుకొంటున్నాను. ఇప్పటికి ప్రకటించిన ఈ వార్తలయినా నిజమా? ఎంతవరకు నిజం? ఆ వివరాలు చెబుతారా? ఎప్పుడు ఆ కార్యక్రమం ప్రారంభం అవుతుందో దయచేసి తెలియపరుస్తారా? అని మంత్రిగారిని ప్రార్థిస్తున్నాను.

*పబ్లిక్ వర్క్సు శాఖామాత్యులు (శ్రీ ఎ. సత్యనారాయణరాజు):- గౌరవ సభ్యులు లచ్చన్నగారు మనవి చేసినట్లు— ఈ వంశధార ప్రాజెక్టు విషయమై మూడు సంవత్సరాలుగా ప్రజలయొక్క ఆకాంక్ష ఉన్నమాట వాస్తవమేగాని, మూడు సంవత్సరాలుగా ఆ ప్రణాళిక సిద్ధముగా ఉన్నదనేది మటుకు వాస్తవం కాదు. ఈ ప్రాజెక్టు కొరకు న్యాయమైన ఆందోళన జరుగుతున్నది. అది చాలా న్యాయమైన విషయమని పూర్వపు మంత్రివర్గములు అనుకొన్నవి. దానిపైన చర్చలు సాగుతూ వచ్చాయి. పరిశీలనకూడ సాగింది. అయితే, దానిపైన కొన్ని చిక్కులు వచ్చాయి. ప్రభుత్వమే యీ అభిప్రాయానికి కారణం అని చెప్పటానికి అవకాశంలేదు. అయితే నాలుగు సంవత్సరాల కాలం అనవసరంగా కొంత పాడైంది అని మా మంత్రివర్గం భావిస్తున్నది.

దానికి ప్రభుత్వానిది బాధ్యత కాదు. అక్కడి స్థానిక పరిస్థితుల ప్రభావం వల్లనే ఆ ఆలస్యం హెచ్చుగా జరిగింది అనే విషయాన్ని మీకు నేను మనవి చేయటం సందర్భశుద్ధి అని అనుకొంటున్నాను. 14-6-60 వ తేదీన మాచ్‌ఖండ్‌లో జరిగిన అంతర్ రాష్ట్ర సమావేశములో ఆంధ్రప్రదేశ్ ఒరిస్సా రాష్ట్రాల ప్రతినిధులు పాల్గొనటం, 1956 వ సంవత్సరంలో నిర్ణయించిన రీతిగా వంశధార ప్రాజెక్టును గొట్ట దగ్గర నిర్మాణం చేయాలనేటటువంటి విషయానికి ఉభయ రాష్ట్ర ప్రభుత్వాల ప్రతినిధులు అంగీకారానికి రావటం జరిగిందని చెప్పటానికి చాలా సంతోషిస్తున్నాను. తదనుగుణ్యంగానే కేంద్ర జల విద్యుచ్ఛక్తి కమిషన్ వారికి యీ ప్రభుత్వం మొదటనే పంపిన ప్రాజెక్టు రిపోర్టుకు అంగీకారం తెలుపవలసిందిగా కూడ కోరి ఉన్నాము. ఇక దీనికి అక్షే అభ్యంతరాలు ఉండటానికి అవకాశం లేదు. ఇక దీంట్లో ఏ విధమైన ఆటంకాలు లేకుండా వెనుకబడిన ప్రాంతాల ప్రజలయొక్క నూరు సంవత్సరాల ఆకాంక్షను తీర్చే సంకల్పం సిద్ధిస్తుంది అనే ఆశ, విశ్వాసంతో ఈ ప్రభుత్వము ఉన్నది.

re: Administration of Araniyar Project

మిస్టర్ స్పీకర్ - శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యగారు అరణియార్ ప్రాజెక్టు గురించి ఒక నోటీసు ఇచ్చి ఉన్నారు. గోపాలకృష్ణయ్యగారు కోరిన దానికంటె అధికంగా పి. డబ్ల్యు. డి. మంత్రిగారు చర్యలు పుచ్చుకొన్నట్లు: మనం జయప్రదం అయినట్లు తెలుస్తున్నది. కనుక గోపాలకృష్ణయ్యగారు వేరే పెద్ద చర్చ జరపకుండా క్లుప్తంగా చెప్పవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ వావిలాల గోపాల కృష్ణయ్య (సత్తెనపల్లి) :- అర్నియార్ ప్రాజెక్టు ప్రాంతం మద్రాసునుండి మనకు వచ్చినపుడు, ఆ ప్రాజెక్టుకూడ విధిగా ఆంధ్ర ప్రాంతంలో కలపాలని పటాస్కర్‌గారు చెప్పారు. ఆ ప్రకారం మద్రాసు ఆంధ్ర బోర్డర్ బిల్లులో కూడ మనం అర్నియార్ ప్రాజెక్టు ఆంధ్రకు రావాలని అనుకున్నాము. ఆ ప్రాజెక్టు ఆంధ్ర ఏరియాకు వచ్చింది అని అనుకొన్నాము. కాని మాకు తెలిసిన ఇన్‌ఫర్మేషన్ ఏమిటంటే,- ఆ ప్రాజెక్టుకు సంబంధించిన ప్రాంతం మనకు అప్పగించారుగాని, ఆ అర్నియార్ ప్రాజెక్టు మద్రాసు అధికారులు స్వాధీన పరచుకొన్నారు; మనకు స్వాధీన పర్చలేదని తెలుస్తున్నది. అధ్యక్షులవారుకూడ ఆ ఉత్సవంనాడు అక్కడకు వెళ్లారు. "అవసరమైతే మన ప్రజలు బలంతోటి అధికారులను మెడ పట్టి నెట్టి వేయండి-చూద్దాం" అని తమరు సలహా ఇచ్చినట్లు పత్రికలలో వార్త వచ్చింది. అక్కడకు రెవిన్యూ మంత్రిగారుకూడ వెళ్లారు.

కాగితం మీద తీసుకున్నారు గాని అధికారుల ద్వారా తీసుకోలేదు. ఆ రోజునుంచి మద్రాసు గవర్నమెంటు అధికారులే అక్కడ పెత్తనం చేస్తూ మన వాళ్ళను

ఒప్పడి రాబోయలేదని తెలుస్తున్నది. మనకు ఒప్పచెప్పబడిన ప్రాంతంలోకి ఎవరి రాష్ట్ర అధికారులు రావడం అంటే మన రాష్ట్రం యొక్క స్వాతంత్ర్యమైన అధికారం లో ప్రవేశించినట్లు అవుతుంది. ఆ అధికారాన్ని మనం ప్రతిఘటించ లేకపోయినట్లయితే మన రాష్ట్రానికి ఉన్నటువంటి పట్టాను పోయినట్లు అవుతుంది. ఇది పత్రికలలో వచ్చిన వార్త. జరిగినటువంటి యదార్థం కూడ ఇదే. అధ్యక్షా వారే అక్కడ ప్రత్యక్షంగా ఉన్నారు కనుక వేరే సాక్ష్యం అక్కరలేదు. ఈ సందర్భంలో ఆంధ్ర ప్రభుత్వం అలసత్వంగా ఉన్నదని ఆంధ్ర ప్రజానీకానికి చాలా ఆందోళన ఉన్నది. ఇప్పుడు తమరు చాల ఆశాపూరితమైన మాట చెప్పారు గాని ఆ ఆందోళన మాకు యిప్పటికి కూడ తగ్గలేదు. ముఖ్యమంత్రి గారికి, పబ్లిక్ వర్క్స్ మంత్రి గారికి మాకున్న ఆవేదన తక్కువ ఉన్నదని అనుకోవడం లేదు కాని ఎందువల్ల గట్టిగా ప్రవర్తించ లేక పోయినారు, ఎందువల్ల మెతకతనం చూపించారనే సందేహం మాకందరికి ఉన్నది. మిటకులుగా వ్యవహరించారో అసమర్థులుగా వ్యవహరించారో–వారు అసమర్థులుగా వ్యవహరిస్తారని మేము ఎప్పుడూ అనుకోలేదు. మిటకులుగానే వ్యవహరించాలని, మన రాష్ట్రానికి ఉన్న పట్టాను గట్టిగానే కనపరచమని కోరుతున్నాము. సంజీవరెడ్డి గారు యిట్లాంటి సందర్భమే వస్తే మద్రాసు మోటారు బస్సులు తిరుపతికి వచ్చి పన్ను చెల్లించము అంటే ఆ driver ను arrest చేసి కారును seize చేశారు. అంతకన్న మిటకులుగా ఉంటారనే ఆశ మాకు ఉన్నది. జరిగింది కాస్తమెత్తగా జరిగినట్లు ఉన్నదేమో అది ఎందువల్ల జరిగింది? ఇప్పటికి ఏ position లో ఉన్నది? ఒక వేళ మనం స్వాధీన పరచు కొనేటట్లయితే సంతోషమే. లేకపోతే వెంటనే మన అధికారాన్నంతా ఉపయోగించి స్వాధీన పరచు కొనేటట్లయితే ఆంధ్ర ప్రజానీకం అంతా తమ అండమున్నదని మనవి చేస్తూ ఏమి జరిగిందీ చెప్పమని కోరుతున్నాను.

*శ్రీ ఎ. సత్యనారాయణ రాజు: అధ్యక్షా, 63వ నిబంధన క్రింద adjeurnment motion యివ్వడం తమతో మనవి చేసుకున్న తరువాత, Rule 74 క్రింద Statement యివ్వడానికి అనుమతి యిచ్చినందుకు తమకు ధన్య వాదాలు తెలియ జేస్తున్నాను. దీనిలో చర్చకు అవకాశం లేదని తమరు శలవిచ్చారు. పటాస్కర్ award ప్రకారం అరణియార్ ప్రాజెక్టు head works సూరట్‌పల్లి ఆనకట్ట, ఆనకట్ట నుండి వెలువడిన కొద్ది కాలువ కొత్తగా ఏర్పడిన సత్యవీడు తాలూకా Jurisdiction లోకి వచ్చినాయి. 1—4—60 వ తేదీనుండి అమలులోకి వచ్చిన ఆంధ్ర ప్రదేశ్ మరియు మద్రాసు Alteration of Boun- daries Act ప్రకారం సదరు ప్రాజెక్టును మద్రాసు ప్రభుత్వం వారు మనకు స్వాధీనం చేయవలసి ఉండినది గాని దురదృష్టవశాత్తు వారు అట్లా చేయకుండా కాల

సూచన చేయడానికి ప్రయత్నం చేశారు. మద్రాసు మంత్రి గారు అయిన భక్తవత్సలం గారికి నేను ఒక లేఖను వ్రాయడం జరిగింది. ఆ లేఖలో ప్రాజెక్టును వెంటనే మా అధికారులకు స్వాధీనం చేయవలెనని గట్టిగా వ్రాశాను. దీనికి జవాబుగా భక్తవత్సలం గారు మనం త్వరలోనే ఎక్కడో ఒకచోట conference జరుపుకుంటే మంచిది. తాము తిరుపతికి అయినా రండి, మద్రాసుకు అయినా రండి అని మమ్మల్ని ఆహ్వానించారు. మళ్ళీ వారు ఉదకమండలంలో ఉండగా అక్కడికి రమ్మని ఆహ్వానించారు. పెదవాదని అనుకుని మళ్ళీ ఆలోచించి సత్యమేమిటి చాలాకా మన ప్రాంతంలోకి వచ్చిన తరువాత ప్రాజెక్టు head works పూర్తిగా మన ప్రాంతములో ఉన్న తరువాత కాలువలు కూడ పూర్తిగా ఉన్న తరువాత మన వాళ్ళ అవసరాలు తీరకముందే దీనిని యింకో విధంగా చేయాలని ప్రయత్నం చేస్తున్నారేమోననే అనుమానం రావడంతోటె వెంటనే వారికి ఒక దీర్ఘమైన లేఖ - గోపాలకృష్ణయ్యగారు వ్రాస్తున్న దానికంటె చాలగట్టి అయిన లేఖ - వ్రాసి "మీతో కూర్చోవడానికి ఒక షరతు ఉన్నది, మీ officer యింకా అక్కడ ఉన్నారు, మా వాళ్ళ మంచితనంవల్ల అక్కడ శాంతికి భంగం కలగకుండా ఉన్నది తప్ప దానిపైన మీకు హక్కు ఉన్నదనికాదు. అక్కడకు మా ఆఫీసర్ను post చేస్తున్నాం. మేము post చేసిన officer కు మీ ఆఫీసరు వెంటనే charge ఒప్పజెప్పిన తరువాతగాని మీతో కూర్చోడానికి నేను సిద్ధంగాలేను అని ప్రభుత్వం తరపున వ్రాశాను. దానికి జవాబుగా భక్తవత్సలంగారు మరొక లేఖ వ్రాశారు. దాని ప్రకారం వెంటనే ప్రాజెక్టును మనకు స్వాధీనం చేయవలసిందిగా Madras Chief Engineer గారికి ఉత్తరువులు యిచ్చినట్లుగా 8-6-60వ తేదీన ఒక లేఖ వ్రాశారు. ఈలోగా ప్రభుత్వం ఈ పనికిగాను ఒక Assistant Engineer ను నియమించిందని యింతకుముందే మనవి చేశాను. వారిని వెళ్ళి ఆ ప్రాజెక్టును స్వాధీనం చేసుకోవలసిందిగా ఉత్తరువులు యివ్వడం అయినది. చెంగల్పట్ Executive Engineer దగ్గర నుంచి స్వాధీనం చేసుకోడానికి వారు వెళ్ళవలసిఉన్నది. వెళ్ళారని కూడ మాకు report వచ్చినది. స్వాధీనం చేసుకుని ఉంటారని చెప్పడానికి నేను సంతోషిస్తున్నాను. ఇదీ జరిగినటువంటి కథ. దీని తరువాత నిన్న వచ్చిన తంతి ఉన్నది. నేను అక్కడికి రావడంకాదు. మీరు ఈ విషయంలో మాట్లాడాలని అంటున్నారు కనుక సుహృద్భావంతో న్యాయమైన విధంగా కొన్ని నిర్ణయాలు చేసుకోవలసి ఉంటే మీరే హైదరాబాదు రావలసింది. అని నేను వారికి తిరిగి సూచించడం జరిగింది. కొన్ని తేదీలు సూచించినారు. వచ్చేనెల 13వ తేదీన వారు రావడానికి మేము కూడ అంగీకరించినాము. వారే యిక్కడికి వస్తున్నారు. మద్రాసు ప్రభుత్వానికి మనకు ఆ ప్రాజెక్టుకు సంబంధించిన విషయాలలో యింకా సంప్రదింపులు గాని, రాజీ రాయబారాలు గాని, చర్చలుగాని జరుగవలసి ఉంటే ఆ రోజున జరుగు

అంశం. ఈ నాడు వెనుకబడిన తరగతులకు అన్యాయం జరుగుతున్నది. వారికి ఇచ్చిన స్కాలర్ షిప్పులు చాలవు. వారికి మీరు ఇచ్చిన మాట నిలుపుకోండి అంటే అవి ఫలితమిస్తాయి. ఇందులో ఏవి ఇవ్వదల్చారు విషయము నిర్ణయించండి. ఈ రకమైన రాజనీతికి చాలిస్తారని ప్రభుత్వమును కోరుతున్నాము. వారికి అందరి కంటె ఉద్యోగాలు ఎక్కువగా ఇవ్వమని అడగడం లేదు. ఇప్పుడు ఇస్తున్నవారికి స్కాలర్ షిప్పులు ఇవ్వమని అడగడం లేదు. అడిగినా మీరు ఇవ్వలేరు. వకీళ్లు పోనియ్యి, తాము కనీసం చేయగల వ్యాపారము చేయగలిగిన అవకాశాలున్న వారికి కొన్ని ప్రియారిటీ ఇవ్వమని కోరితే కులతత్వం అంటున్నారు. ఇది న్యాయమైన వాదనకాదు. రిజర్వేషన్ దేనికి? అందరితో సమానంగా పోటీ చేయడానికి అవకాశం లేని, శక్తిలేని వారికి రిజర్వేషన్, కాని రిజర్వేషన్ ఉన్నది వాళ్లకి శక్తి వున్నప్పటికీ మీ హద్దుల్లోనే మీరు అణగి వుండండి. అనటం ఏ విధంగా వారి అభివృద్ధికి పాటుపడడం అవుతుంది అని అడుగుతున్నాను. విద్యా, వ్యాపార, ఆర్థిక, రాజకీయ రంగాలలో కూడ వారిని శాశ్వతంగా బానిసలుగా వుంచుటకు పని చేస్తున్న కుతంత్రం కాదా యిది అని అడుగుతున్నాము. కనుక యీ విషయాన్ని దీర్ఘంగా యోచించాలి, మాకు ఏమి భయంలేదు అనే విధంగా రాజకీయ పార్టీలు వ్యవహరిస్తే ఫలితం అనుభవించకతప్పదని మనవి చేస్తున్నాను. ప్రపంచం ఎప్పుడూ ఒకే రకంగా ఉండదు. ఎప్పటికైనా హరిజనులుగాని, వెనుకబడిన తరగతులవారు గాని "మనం ఒకరి దానధర్మాలపైన బ్రతకవలసిన అగత్యమేమి; మనం మనయొక్క బ్రతుకును బాగుచేసుకోలేమా" అని ఆలోచించుకొనే స్థితికి వస్తారు. ఒక విధంగా, వారిలో యీ గుర్తింపు కలుగజేయడానికి దోహదం చేస్తున్నారేమోనని నా లాంటి వారు భావించవలసి వస్తోంది. ఇది చాలా తీవ్రమైన సమస్య. ప్రభుత్వం వారు గమనించవలసిన అగత్యం ఉన్నది. వెనుకబడిన జాతులను వుద్ధరించడానికి పూనుకున్నామనే మాట నిలబెట్టుకోవాలంటే వెనుకబడిన వారెంతమంది ఉన్నారో రేపటి census లో లెక్కలు తీయవలసియున్నది. అంతేకాని వారినుద్ధరిస్తామనే నేతిబీరకాయ వంటి మాటలు మాత్రం చెప్పవద్దని మనవి చేస్తున్నాను. ప్రభుత్వం వారు వెంటనే తగు చర్య తీసుకోవాలి. Census Department వారికిచ్చిన Circular లో వెనుక బడిన తరగతులవారి లెక్కలు తెల్పుకునే column ఉండేది. అది, యీ మధ్య కాలంలో తీసివేయబడినది. నాకు తెలిసిన యీ భోగట్టా నిజమని నేను విశ్వసిస్తున్నాను. ఇది యిట్లా ఎందుకు చేయబడిందని నేనడుగుతున్నాను. రాబోయే census లో అయినా ఆ column ఉండాలి. కనీసం వచ్చే సంవత్సరమైనా general seats లో అందరికీ సమాన ప్రాతినిధ్యమిచ్చి merit పైన seats ఇవ్వాలని కోరుతున్నాను. హరిజనులకుగాని,

వెనుకబడిన జాతుల వారికిగాని, కొండజాతుల వారికిగాని general seats లో ప్రవేశించే హక్కు ఉన్నది. ఆ general seats కొంత మంది కోసమే reserve చేసుకోవడానికి వీలు లేదు. General seats లో రాలేని వారు reserve seats లో అయినా వచ్చేటట్లు చేయాలనేది reservation యొక్క ఆశయం. Reservation ఉన్నది కనుక general seats లో స్థానం లేదనే సూత్రాన్ని వెంటనే రద్దు చేయడానికి పూనుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అట్లా చేస్తేనే రిజర్వేషన్ చేయడంలోని ఉద్దేశం నెరవేరుతుంది.

మిస్టర్ స్పీకర్ : General seats లో రావచ్చు కదా :

శ్రీ జి. లచ్చన్న : ఒకవేళ వస్తే లెక్కకు తగ్గిస్తున్నారు. అది తెలంగాణా రీజియన్‌లో ఉన్న అవకాశం. ఆంధ్రలో అది కూడ లేదు. ఆంధ్రజోన్‌లో అమలులో ఉన్న ఆచారం ఏమంటే - మీకు అవకాశం లేదు అనకుండా మొట్టమొదటనే reserved seats కు candidates ను select చేస్తున్నారు. అందువల్ల general seats కోసం compete చేసి, తగిన merit ఉన్నవారు కూడ reserved seats లోనే వస్తున్నారు. ఇది ఆంధ్ర జోన్‌లో అమలులో ఉన్న ప్రాతినిధ్యపు స్వరూపం.

Mr. Speaker : You are talking of the ruling party. But nothing of the Constitution.

శ్రీ జి. లచ్చన్న : Constitution కు సంబంధించి కూడ మనవి చేశాను. కాకా సాహెబ్ కాలేల్కర్ రిపోర్టు తయారు చేసి పార్లమెంటుకు అందించాము, మా బాధ్యత తీరిపోయింది అంటున్నారు వారు. అది తప్పు. పార్లమెంటులో వచ్చిన ఏ యే సిఫార్సులు అమలు చేయాలో నిర్ణయించవలసిన బాధ్యత, విధి కేంద్ర ప్రభుత్వంపై ఉన్నది. Backward Classes ను అభివృద్ధి చేయాలనేది నిజమే అయితే, Census లో లెక్కలు తీసుకోవలసిన ధర్మము ఉన్నది. లేకపోతే, రాజ్యాంగములో ఇచ్చిన హామీలను మోసపుచ్చడం, శుద్ధ దొంగమాటలు చెప్పడం మాత్రమే అవుతుంది. అందువల్ల యీ పనులు చేయవలసిన అవసరమున్నది.

Mr. Speaker : There is only reservation for Scheduled Castes and Scheduled Tribes. There is no reservation as such for Harijans or Backward Classes or advanced classes. Only it is said that for the advancement of Backward Classes certain educational facilities should be given. There is no question of reservation as such. But if you say that the

party should be more equitable, it depends on the ruling party to see that justice is done to the backward communities

శ్రీ జి. లచ్చన్న :— [illegible] ఉద్యోగాలలో 'Other Backward Classes' అనే [illegible] 'Other Backward Classes' అనే వాళ్ళు [illegible] అందరికి సమానంగా [illegible] అవకాశాలు [illegible] section గా ఉన్న people తమ section ను [illegible] general seats లో అందరికీ స్థానం ఇచ్చి...

మిస్టర్ స్పీకర్ : రాష్ట్ర ప్రభుత్వం రిజర్వేషన్ చేసినట్లుగా [illegible] ఉన్నది :

The Minister for Small Scale Industries & Excise (Sri K. Lakshman Bapuji) : By law, reservation has been provided for Backward Classes for seats in colleges as also fo appointments in Government service.

Mr. Speaker : The hon. Member is right. I am sorry I did not follow the Member. With regard to the educational facilities the hon. Member is right.

శ్రీ జి. లచ్చన్న : [illegible] ప్రాతినిధ్యం గురించి అడగవలసిన పరిస్థితి రాదనే నా నమ్మకము అది వేరు విషయం.

Education కు, ప్రభుత్వోద్యోగాలకు సంబంధించి న్యాయమైన పద్ధతిలో రిజర్వేషను అమలు చేయాలంటే general seats లో అందరికీ అవకాశం ఇచ్చి selection జరిపించి, ఆ తరువాత reserved seats కు selection చేయించవలసియున్నది. అట్లా చేస్తేనే యీ రిజర్వేషన్ సరిగా జరుగుతుంది. [illegible]

శ్రీ లక్ష్మీనరసింహందొరగారు కేంద్రీకరణ, వికేంద్రీకరణల గురించి చాలా వరకు చెప్పారు. నేను అదనంగా చెప్పవలసిన పని లేదు. కాని మరొకసారి జ్ఞాపకం చేయడం మాత్రం అవసరం. 'పరిపాలనంతా మీ చేతిలోనే పెట్టినాము.' అని లోకానికి పదేపదే ప్రకటనలు చేయడం, బంట్రోతు నియామకానికి కూడ మంత్రిగారి పర్మిషన్. ఈ రెండు కూడ పరస్పర విరుద్ధంగా ఉన్నాయి. దీనిని సవరించుకోవలసిన అవసరమున్నది. ఈ నాడు జిల్లా పరిషత్తులకు, పంచాయతీ సమితులకు పవిత్రమైన బాధ్యతలు అప్పజెప్పామని ఏ మంత్రి గారు ఏ పనిమీద ఊరు వెళ్ళినా చెప్పడం జరుగుతోంది. పత్రికా విలేఖరులు తాటికాయలంత అక్షరాలతో ప్రకటింప జేస్తున్నారు. నా లాంటి వారు నిజమే ననుకొని ఏ చిన్న విషయంలో పంచాయతి సమితుల నడిగినా ప్రభుత్వం వారి approval కు వ్రాసివున్నాము అని చెప్పడం జరుగుతోంది. అధికారాలన్నీ ఇచ్చామన్నారు కాబట్టి మంత్రులకున్న అధికారాలను వదులుకోమని నేను చెప్పడం లేదు. ఎంతవరకు ఇచ్చారో స్పష్టంగా చెప్పి, వాటిని అమలు జరిపితే, వారి గౌరవం మా గౌరవం ప్రజాస్వామికంయొక్క గౌరవం కూడ దక్కడానికి అవకాశం ఉంటుంది. అంతేకాని, మాటలు కోటలు దాటడం, మనం మాత్రం మన ఇంట్లోనే పడుకోవడం జరిగితే చాలా ప్రమాదం వస్తుంది. దీనిని సవరించుకోవలసిన అవసరం ఉన్నది. ఈనాడు రాష్ట్ర ప్రభుత్వం జిల్లా పరిషత్తులకు ఇచ్చాము అని చెబుతున్న బాధ్యతలు నెరవేరాలంటే ప్రభుత్వంలోని 50% ఆదాయం వాటికి పంచాలి. ఈ నాడు 120 కోట్ల రూపాయల అప్పులున్నాయి, మరొక 400 కోట్ల రూపాయలు అప్పు చేస్తే సరిపోతుందనుకొంటాను. 400 కోట్ల రూపాయలు అప్పుచేసి జిల్లా పరిషత్తులద్వారా చేయిస్తే మైనరు ఇరిగేషను పనులు, రోడ్లు మున్నగునవి చేయగలుగుతాయి. పంచాయతీబోర్డు వారికి grants కావాలి. ఇల్లు కట్టుకోవడానికి గ్రాంటు కావాలని దరఖాస్తు పెడితే I.G.L.A. గారు "జిల్లా పరిషత్తు నడగండి, మాకు సంబంధము లేదు" అన్నారు. కొత్త చట్టం వచ్చింది కాని, జిల్లా పరిషత్తుల దగ్గర డబ్బు పెట్టలేదు, పన్నులు వేసుకోడానికి అధికారాలిచ్చాము అంటున్నారు. దీనిని పరస్పర విరుద్ధమైన పరిస్థితిలో ఉంచడం న్యాయం కాదని మనవి చేస్తున్నాను.

ఆర్థిక పరిస్థితి గురించి ఒకమాట చెప్పాలి. ఆర్థిక విషయాలు పెద్దలైన తమకు తెలుసు. నాకు తెల్సినంత వరకు 120 కోట్ల రూపాయల Public debt ఉన్నది, దీనికి వడ్డీ క్రింద ప్రతి సంవత్సరమూ 1.40 కోట్ల రూపాయలు కడుతున్నారనుకుంటాను. ఆ వడ్డీ డబ్బుతో మావంటి దిక్కుమాలిన జిల్లాలలో కనీసం 2 ప్రాజెక్టులను కట్టవచ్చు. పోతున్న వాగుకు గట్టువేయండి అంటే డబ్బు లేదంటారు. నానాటికి అప్పుల వడ్డీ పెరిగి పోతుంది ఇట్లా పెరిగి పోతూవుంటే ఇక ఆర్థిక పరిస్థితి ఏమవుతుందో, నేను ఆర్థికశాస్త్రవేత్తను కాను, చెప్పలేను. కాని బజారులో మనం

పెంటూ సమ్మరేపోనని నా అనుమానం. అటువంటి పరిస్థితి రాకుండా దృష్టి పెట్టవలసిన అగత్యం ఉన్నది.

ఇకపోతే భారీ పరిశ్రమలు, లఘు పరిశ్రమలు, కుటీర పరిశ్రమలు గురించి చెప్పవలసినది చాలా తక్కువ స్థితి ఉన్నాయి, వాటి అభివృద్ధికై చేస్తున్న పని చాలానే ఉంది. రిపోర్టుకు సంబంధించినంత వరకు ప్రోగ్రెస్సు చూచినా ఏమున్నా మిగిలిపోతుంది. ప్రభుత్వ రిపోర్టులు, పెంకుటింగు బొమ్మలతో పెద్ద పుస్తకాలు చూస్తుంటే ఎన్ని పరిశ్రమలు వచ్చాయి అని ఆశ్చర్యం కలిగిపోతుంది. విమర్శకులు చెప్పేమాట కాదుగాని ఒక్క విషయం చెబుతాను. ఏ స్కీము తీసుకున్నా అందుకు కేటాయించిన డబ్బులో ప్రభుత్వానికి ఉద్యోగులకు అయ్యే ఖర్చు ఎంత పర్సెంటేజి, actual గా ఆ స్కీమును అమలు చేయడానికి ఎంత పర్సెంటేజి అవుతుందో చూడవలసి ఉంది. ఆ విధంగా చూచినట్లయితే మొత్తం ఖర్చులో 60% ఉద్యోగులకు, ఫోటోలకు, పబ్లిసిటీకి ఖర్చు అయి 40% మాత్రమే అసలు పనికి ఖర్చు అవుతున్నదని నా నమ్మకం. నేను చెప్పింది తప్పు అయితే మంత్రిగారు నన్ను దిద్దవచ్చును. 40% మాత్రమే ఆ ఉద్దేశం నెరవేర్చడానికి అవుతున్నదంటే wastage ఎంత ఉంటున్నదో పరిశీలించవలసి ఉంది. ఉద్యోగులు లేకుండా అంతా అభూత కల్పనగా చేయగలరని నా ఉద్దేశం కాదు. కుటీర పరిశ్రమల అభివృద్ధికై ఒక లక్ష రూపాయలు కేటాయించారనుకోండి. అందులో 60 వేల రూపాయలు ఉద్యోగులకు, సైన్ బోర్డులకు ఖర్చయి మిగతా డబ్బు మాత్రమే కుమ్మరి, కమ్మరి మొదలైన కుటీర పరిశ్రమలు చేసే వారికి ముట్టుతున్నది. కుటీర పరిశ్రమలు చేసేవారి కూలి ఏమి పెరగడం లేదు. కుటీర పరిశ్రమల అభివృద్ధికై ఏర్పాటు చేసిన సంస్థలు, వారి ఆదాయం ఎంతవరకు మెరుగు అయినది అనేది పరిశీలించి చూడవలసి ఉంది. చేసిన అలాట్‌మెంట్లు ఎక్కడో ఒకచోట ఖర్చు అవుతున్నాయి. ఒక సమాన భావంలో అన్ని ప్రాంతాలకు అందుబాటు కావడం లేదు. ఆహార ముడి పదార్థాలు, ఇతర పరిశ్రమలను దృష్టిలో పెట్టుకొని ఏ జిల్లాకు ఎంత ఇవ్వాలనేది తేల్చుకోవాలని నా మనవి. ఎక్కడో ఒకచోట ఖర్చుచేయడమే ఇప్పుడు జరుగుతున్నది. దీనిని గురించి ఆందోళన చాలా కాలంగా జరుగుతున్నది. మన రాష్ట్రంలో ఏ ఒకటి రెండు జిల్లాలనో మినహాయిస్తే మిగతావన్నీ పారిశ్రామికంగా వెనుకబడిన జిల్లాలే. మనకు మహానదులున్నాయి, పరిశ్రమలను అభివృద్ధి చేసుకోడానికి అనేక వీలున్నాయి. శ్రీకాకుళం జిల్లాను తీసుకుంటే ప్రయివేటు రంగంలో పెట్టిన ఫెర్రో మాంగనీసు పరిశ్రమ తప్పితే, ప్రభుత్వ రంగంలో ఏర్పాటు కాబోతున్న కోఆపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీని మినహాయిస్తే, వేరే పరిశ్రమలు లేవు. రెండవ ప్రపంచ యుద్ధ కారణంగా తప్పని సరిగా కేంద్ర ప్రభుత్వం హార్బరును అభివృద్ధి చేయవలసి వచ్చింది. ఆత్మరక్షణకై హార్బరును వృద్ధిచేశారు కాని విశాఖ జిల్లా

వెనుకబడిన జిల్లా అని కాదు. విశాఖపట్నం key position లో వుండబట్టి అభివృద్ధి చేసారు. అక్కడే కొంచెం పారిశ్రామికాభివృద్ధి జరుగుతోంది. ఈ రెండు జిల్లాల లోను పారిశ్రామికాభివృద్ధికై — భారీ పరిశ్రమలు కాని చిన్న పరిశ్రమలు కాని కుటీర పరిశ్రమలు కాని.. ఎంత ఎక్కువ ఖర్చు చేసారని చెప్పడానికి ఆస్కారం ఉన్న దని నా వుద్దేశ్యం. నేను. అన్ని జిల్లాలకు సరిగా సమానంగా అలాట్ మెంట్లు సర్దు బాటు చేయండి. ప్రతి జిల్లాకు న్యాయం జరిగేటట్లు చూడండి. ప్రస్తుత మంత్రివర్గం విధానంలోని వివరాలు నాకు తెలియవు. వారు మునుపటి లెక్కలతో చేసారని నేను చెప్ప లేను. ఇదివరకు అట్లా జరిగిందని మాత్రం చెప్పగలను. విచారణకు పెడితే రుజువు చేయగలను కూడా. ఇష్టంవచ్చిన వారు వచ్చినప్పుడు ఒకచోట ఇచ్చిన అలాట్ మెంట్లు మరొక చోటికి మార్చిన సంఘటనలు ఎన్నో వున్నాయి. పొలిటికల్ పాటరన్ అంటే ఒక కాలు బాగాను మరొక కాలు paralytic కాలు చేయడం అవుతుంది. సమానమైన పద్ధతిలో చేయాలని మనవి చేస్తున్నాను. పరిపాలనను మరమ్మతు చేయ డానికి సంబంధించి ఒకకమిటీని వేసారు. మంచిదే. మరమ్మతు చేయడానికి ప్రయత్నం చేయవచ్చును. ప్రజలు పెట్టుకున్న పిటీషనులు ఏ గాలికి పోతున్నాయో తెలియదు. శాసన సభ్యులు పెట్టుకున్న కాగితాలకే acknowledgements లేకుండా పోతుంటే వాటి సంగతి ఏమి ఉంది? మంత్రి వర్యులు ఏ డిన్నరు పార్టీకి టీ పార్టీకి వెళ్లే గొందరలో వుంటారో, ఏమో. శాసన సభ్యులు వ్రాసిన వాటికే బదులు వుండడం లేదు. డిపార్టుమెంటల్ హెడ్సుకు వ్రాసినా జవాబు ఉండడం లేదు. శాసన సభ్యుడు ఒక విషయమై ప్రశ్నకు ఉత్తరం వ్రాస్తే ఉత్తరం అందింది అని సమాధానం కూడా వ్రాయని యంత్రాంగంతో ఏమి మరమ్మతు జరుగుతుందో నాకు తెలియడం లేదు.

Mr. Speaker : Is it not done?

Sri G. Latchanna : No, Sir.

మిస్టర్ స్పీకర్ : ఉత్తరం అందింది అని వ్రాయడానికేమి వచ్చింది?

శ్రీ కె. లక్ష్మణ్ బాపూజీ: జనరల్‌గా ఇవ్వబడుతుంది. Acknowledgement పంపుతారు.

Mr. Speaker : Legislature must be respected by all the departments.

శ్రీ జి. లచ్చన్న : మంత్రిగారు చెప్పిన దానితో కొద్ది మాత్రమే మాకు భేదం. జనరల్‌గా జవాబు ఇవ్వడం లేదు. ప్రత్యేకంగా కొంత మంది మాత్రం జవాబు వ్రాస్తున్నారు. నేను ఖచ్చితంగా చెప్పగలను. There is no G.O.

...దో ఏమి ఎంతో ఎక్కువగా లేదు అన్నారు. జనరల్‌గా సమాధానం ఇచ్చి ... చేయవలసింది ... ప్రజలతో సన్నిహితమైన సంబంధం ఉండాలంటే స్థానికంగా ... చేయాలి.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య: అవును ... ఖాతరు చేయటం లేదు ... ఎన్నాళ్ళో ఎదురుచూస్తూ ఉన్నాము.

శ్రీ ఓ. పుల్లన్న: నిన్ననే మాస్టారుగారు ఉద్యోగుల సంఘం గురించి చెప్పారు. ఉద్యోగి రిప్రజెంటేషన్ చేసుకుని 15 రోజులలోగా జవాబు చెప్పవలెను ఇది ఉండకూడదు. ఇది జరగదు అని; అన్యాయం జరిగితే, అన్యాయం చెప్పవచ్చు గాని ... ప్రాతినిధ్యాలు చేయకూడదు. అని చెప్పే పద్ధతిని ఎందుకు ప్రవేశపెట్టరు? ... మీద ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయి. ప్రజలతో సన్నిహిత సంబంధం కావాలంటే డివిజనల్ లెవెల్లోనే పనులు జరుగవలసి కావాలి. తాలూకాలు పెట్టుకుని ... పెట్టుకున్నా ... పెట్టుకున్నా ఎవరికి హైదరాబాదు వచ్చి మంత్రిగారి వద్దకు వస్తేనే కాని ఏమీ కావు. ఇక్కడకు వచ్చి డిసిషన్ ఇచ్చుకుంటే తిరిగి ఏదో సమాచారం కోసం stage after stage దాటి ఏ ఆరు నెలలకో ఒకదాని దగ్గరకు చేరడం జరుగుతుంది. ఏదీ దిక్కూ మొక్కూ లేకుండా పోతున్నది.

(Srimathi T. Lakshmi Kanthamma in the Chair)

మంత్రుల వద్దకు ఎక్కువ మంది రాకుండా ఉండాలనే ఉద్దేశం మంత్రివర్గానికి ఉన్నట్లయితే డివిజనల్ హెడ్ క్వార్టర్సులోనే రిప్రజెంటేషన్సు రిసీవ్ చేసుకోవడానికి ఒక తారీఖు fix చేయడం, 15 రోజులలోగా అవునో, కాదో చెప్పడం అవసరం. ఈ విధంగా చేస్తే ప్రజాస్వామిక సిద్ధాంతం మీద ప్రభుత్వం మీద విశ్వాసం కలుగడానికి అవకాశం ఉంటుందని మనవి చేస్తూ విరమిస్తున్నాను.

**Sri R. Dasaratha Rama Reddy (Kavali)*: Sir, I rise to support the motion before the House. It is gratifying to learn that the construction of the Nagarjunasagar dam and the excavation of the two main canals is progressing satisfactorily according to schedule. The work to be completed under the First phases of the scheme is likely to extend to a period of five years and it is only under the second phase that further excavation of channels extending into the territory of Nellore district for the purpose of providing water facilities to the ryots of the said district

is contemplated. But the entire scheme is likely to take from 5 to 10 years. for completion It is therefore that the ryots of Kavali and Kanupur areas for whom provision has been made for digging the Kavali–Kanupur canal have been strongly agitating for a number of years past that the excavation of this channel should be undertaken at a very early date and should not await the execution of the work under the second phase of this scheme. In the river Pennar only about 10 to 15% of the water is being utilized at present for agricultural purposes and the rest of the waters is going waste. And it is therefore urged on behalf of the ryots of Nellore that in these two areas this canal should be taken independently. The Government recently has been pleased to bifurcate this system and has undertaken to execute the Kanupur canal.

I appeal to the Government on behalf of the ryot population of the Kavali area who have to be served by the Kavali canal that the Government should also extend its sympathy and undertake the excavation of this channel at an early date so that the agricultural population of that area may be served at a very early date. In that area, the crops have been failing in recent years and during this year particularly there has been a total failure in a large number of villages and in the rest of the villages also the crop was meagre I, therefore, urge on the Government that they should extend the same sympathy and also undertake to excavate this canal. It is only under these schemes that food production can be considerably improved and the public also can be benefitted. Recently when I have been touring in this area, I found that the public have been expecting that the Government would undertake this scheme and fulfil the promise that they made several years ago.

In regard to the field of co-operation, Sir, I am glad to note that the Government have undertaken to implement the package scheme in the West Godavari District and also the pilot scheme in selected villages in each

District in this State. For the purpose of implementing this scheme, it is necessary that the Government should show the necessary resources. The present resources available to the State Co-operative Bank and the District Banks are not sufficient to meet the demands of the societies which are being registered in large number and wherein large number of members are being enrolled. At present, the District Co-operative Banks are not in a position even to advance loans to the agriculturists on the pledge of produce and they have issued instructions to the Marketing Societies that they should approach directly the State Co-operative Bank of India as the resources at the disposal of cooperatives are meagre. In view of the shortage of funds, it is absolutely necessary before the Government implements this scheme that they should provide ample finance for the state Co-operative Bank and the District Co-operative Banks. No doubt, the Government is now giving large sums by way of share capital to the District Banks to enable them to earn credit from the Reserve Bank of India, but in spite of the same, the funds available are not adequate and, therefore, it is absolutely necessary that the Government should also point out the resources from which these demands have to be met.

I also learn, Sir, that the Government recently issued a G. O. granting remission of cist wherever the crop was between 4 annas and 6 annas as estimated by the village officers, but effect has not been given to the same and collection of cist is being made from the ryots and they are put to great hardship. If this G. O. has been issued, I request that the Government may issue suitable instructions to the officers to give effect to the same, and not to harass the ryots.

I thank you, Sir, for having given me this opportunity to speak in the House.

శ్రీ ఎస్. వి. రామకృష్ణరాజు (వడమాలపేట): అధ్యక్షా, గవర్నరుగారి ఉపన్యాసములో ముఖ్యమైన విషయం ఒక దాన్ని పూర్తిగా చెప్పకుండ ఏదో passing reference గా చెప్పినారు. అది ఈ విధంగా వుంది:

"I regret to say that adverse seasonal conditions prevailed this year in Anantapur, Chittoor, Cuddapah and Kurnool Districts. The Government have given adequate relief measures by way of remission and suspension of the collection of land revenue and loan instalments."

ఈ విషయమై చిత్తూరు వరకు కొంత విపులముగా చెప్పదలచుకున్నాను. ఇది వరకు క్షామం అంటే ఏదో కర్నూలు, అనంతపూర్ జిల్లాలలోనే ఉంటుందని చెప్పుకుంటూ అనుకునే వారము. ఇప్పుడు పది సంవత్సరములుగా ఏమి అవుతోందంటే చిత్తూరు కూడా వాటి కంటె యీ విషయములో తగ్గిపోక అనేక సంవత్సరాలలో కరువు క్షామ గురి అవుతున్నది. 49వ సంవత్సరం వరకు సుమారు 7 ఏండ్లు నిరంతరమైన క్షామం జరిగి త్రాగడానికి నీరు లేకుండా గంజి కేంద్రాలు విరివిగా ఏర్పాటు చేయవలసిన స్థితి ఏర్పడినదని అందరకు తెలిసినదే. 1957వ సంవత్సరం నుండి వానలు చాల తక్కువ అయిపోయినవి. ముఖ్యంగా చిత్తూరు జిల్లాలో చిత్తూరు తాలూకా, వడమాలపేట తాలూకాలలో ఏ విధమైన వానలు లేకుండా మూడు సంవత్సరాలుగా బాధ పడుతున్నారు. ఇటువంటి సందర్భములో యీ సంవత్సరం కూడా వానలు లేకుండా చాల క్షామ పరిస్థితి ఏర్పడింది. దీనికి గాను గవర్నమెంటు ఏదో కొంత ధన సహాయం చేసినది. వాస్తవమే, ముందు 2 లక్షలు ఇచ్చారు. మరల నాలుగు లక్షలు ఇచ్చినట్లు వింటున్నాము. ఈ విషయంగా నేను చెప్పదలచుకున్నది ఏమంటే చిత్తూరు జిల్లా సంవత్సర సంవత్సరం క్షామానికి గురి అయినట్లు ఏర్పడి పోయింది. ఎప్పుడు వస్తుందో రాదో అనేటటువంటి సందేహం లేకుండా ప్రతి సంవత్సరం చిత్తూరు జిల్లా మొత్తం కాకపోయినా ఏ ప్రాంతమో ఒక ప్రాంతము క్షామానికి గురి కావడం, త్రాగటానికి నీరు లేకుండా, వ్యవసాయానికి నీరు లేకుండా ప్రజలు ఎంతో బాధపడటం పరిపాటి అయిపోయింది. రానురాను ఇటువంటి సందర్భంలో దప్పి కలిగినప్పుడే బావి త్రవ్వే విధముగా కాకుండా ఇప్పుడు గవర్నమెంటువారు డబ్బు ఏదో ఇచ్చారు. ఈ డబ్బుతో తక్షణమే క్షామాన్ని ఎట్లా నివారణ చేసుకోడం, ఈ డబ్బుతో బావులు ఎప్పుడు త్రవ్వవలె, వ్యవసాయానికి కావలసిన సౌకర్యాలు ఎప్పుడు చేసుకోవలె. ఇప్పుడు డబ్బు ఇస్తే అది సులభంగా అయ్యేదని కాదు. బహుశా కొన్ని బావులు లోతు చేసుకుంటే కొన్ని చెరువులు మరమ్మత్తు చేసుకుంటే చేసుకోవచ్చునేమో కాని ప్రస్తుత పరిస్థితికి పనికి వచ్చేది కాదు. ఇంకో రెండు, మూడు, నాలుగు, ఆరు నెలలకు ఫలితం అనుభవించే పరిస్థితి ఏర్పడింది. ప్రస్తుతం దానికి

కావలసిన సౌకర్యములు ... చెరువుతో కలుగజేయడానికి సాధ్యం కాకుండా ఉంటుంది. కాబట్టి నేను మనవి చేసేది యేమంటే యీ జిల్లాలో కాదు, యీ ప్రాంతం కరువు జమానికి గురైన జిల్లాలలో గనుక్కొని ... ఏమి చేయాలంటే ... పొగ్రింటాలుగా ఏర్పడ్డ జిల్లాలని నాగా మనమ్ము ... ఆ జమాన్ని శాశ్వతమే నివారణ చేసుకోవడానికి ఏమి ప్రయత్నం చేయవలసి ఉంటుందో ఒక పథకం వేసుకొని......

*శ్రీ టి. వి. రాఘవులు (కొవ్వూరు—రిజర్వుడు): [illegible], [illegible]

శ్రీ ఆర్. బి. రామకృష్ణరాజు: క్షేమంగాను ఉండుం. క్షామాన్ని నివారణ చేయడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందనుకోను. జిల్లాలను పరిపాలించే గౌరవ సభ్యులందరూ రైతులే, వారు గ్రామాలలో ఉంటున్నారు. వారు ఇటువంటి కరువు పరిస్థితులు వచ్చినప్పుడు ఏమి చేయాలంటే త్రాగడానికి స్నానపానాలకి కావలసిన సౌకర్యాలు కావాలంటే త్రాగే నీటికి కావలసిన సౌకర్యములను ప్రతి గ్రామానికి ఒక బావి అయినా ఉందాలేదా అనేటటువంటి ఒక పరీక్ష చేసి ఒక investigation జరిపించి ఏ గ్రామానికికూడా త్రాగడానికి నీరు లేకుండా ఉండే పరిస్థితి లేకుండా వానికి కావలసిన క్రొత్త బావి త్రవ్వడమో, ఆ పాత బావులను లోతు చేయడమో యిప్పటినుండి ప్రయత్నంచేసి ప్రతి జిల్లాలో ప్రతి గ్రామంలో ఎప్పుడైనా నీటి కరువు వచ్చినప్పుడు త్రాగడానికి నీరు ఉండేటట్లుగా గ్రామానికి ఒక బావి ఉండే ధైర్యం కలుగజేయడానికి ఒక పథకం వేసుకుని ప్రయత్నం చేసుకోవలసిన పరిస్థితి ఒకటి. రెండవది జమీందారీ ఇలాకాలో ఉండే చెరువుల సంగతి మనకందరకు బాగా తెలుసు. ప్రతి చెరువులో నీరు అయిపోయినాకూడా కళములు త్రవ్వడం ఆ కళములలో నీరు తీసుకోడం ఆ నీటితో సహాయం కలగడం పరిపాటి. ఇవన్నీ ఇప్పుడు పూడిపోయినవి. జమీందారీ ఇలాకాలో పద్ధతిని అనుసరించి చెరువులను బాగుచేయడంగాని కట్టలు బాగుచేయడంగాని కళములను చక్క-చేయడంగాని పూడిపోయిన వాటిని మరమ్మత్తు చేయడంగాని యిదివరకు ఎక్కడా జరుగలేదు. ప్రభుత్వమువారు స్వాధీనము చేసుకున్న తరువాతనైనా ఎక్కడెక్కడ యిది సాధ్యమో—ప్రతిచోట సాధ్యం అవుతుందని నా అభిప్రాయం చెరువులో ఎప్పుడైతే నీరువచ్చి ఇంకుతూ ఉంటుందో అక్కడ కళం త్రవ్వడానికి అవకాశం ఉండదు—ప్రతి చెరువులో ఎక్కడైతే కళం త్రవ్వవచ్చునో పరిశీలనచేసి, ప్రతి చెరువులో ఒక కళం త్రవ్వడం, యీ ప్రకారం వర్షాభావం అయినప్పుడు ఆ కళంలోనుంచి రైతుకు నీరు తీసుకునేటట్లు ప్రయత్నం చేయవలసినదిగా ఒక పద్ధతి ఉన్నది. ఈ పద్ధతిని ప్రభుత్వము అవలంబించి, దానికిగాను ఒక ప్రణాళికను వేసుకొని, కనీసము ప్రతి చెరువులోను కళములు ఏర్పాటు చేయడము

అవసరం. కరువు సంభవించినప్పుడు రైతులు వాటిని చక్కగా బాగుచేసుకొంటారు. గవర్నమెంటుకూడ బాగుచేయవలసినపనిలేదు. నదులలోకూడ అక్కడక్కడ కసువులు తీసుకొని రైతులు వ్యవసాయము చేస్తూవుంటారు అనేకచోట్ల ముందు వున్న కాలువలు పూడిపోయి తీసుకొనడానికి వీలులేని పరిస్థితులలో వున్నవి. చెరువులలోకూడ చక్కగా నిర్మించిన బావులున్నవి. క్షామము వచ్చినపుడు ఎదుర్కొనడానికి ముందే తగుజాగ్రత్త తీసుకొని ఈ బావులను బాగుచేయటం అవసరమని మనవిచేస్తున్నాను. అక్కడక్కడ వాగులు, నదులు వుంటున్నవి. వాటి గర్భములోగాని, వాటి ప్రక్కనగాని బావులు త్రవ్వితే అందులోనుంచి నీరు తీసుకోడానికి సౌకర్యముగా వుంటుంది. మా చిత్తూరు జిల్లా క్షామానికి గురిఅయిన ప్రాంతము అక్కడి గ్రామాలలోవున్న ప్రజలు త్రాగడానికి నీరులేక బాధపడు తున్నారు.

మైనరు ఇరిగేషన్ గురించి వారుగారు చాల విపులముగా చెప్పారు. పెద్ద ప్రాజక్టులు కట్టండి. దానికి నాకు ఆక్షేపణలేదు మా చిత్తూరు జిల్లాలో 2 గంటల లోపల 6 అంగుళముల వర్షము కురిసినది. చిత్తూరుకు 4, 5 మైళ్ళ దూరములో మాత్రమే కురిసింది. కాని తాలూకా అంతా కురవలేదు. అంతదగ్గర వర్షము కురిసికూడ ప్రయోజనము లేకుండా పోయింది. అక్కడున్న చిన్నచిన్న చెరువులను repair చేసివున్నట్లయితే ఆ నీరును నిలుపుకోడానికి సౌకర్యముగా వుండేది. ఏ ప్రాంతానికి పోయినా ఏదో చిన్నవాగు వుంటుంది. అక్కడ ప్రజలు "అయ్యా, దీనికి చిన్నకట్ట వేసినట్లయితే ఎంతో ఉపయోగముగా వుంటుంది. ఎన్నో ఎకరాలకు సౌకర్యముగా వుంటుంది" అని అంటున్నారు. దీనికిగాను ప్రత్యేక డిపార్టుమెంటును వేసి ఎక్కడెక్కడ చెరువులకు కట్టలు కట్టవలెనో పథకాలను తయారు చేయించి పెట్టుకోవాలి. ఈ గవర్నమెంటు లేకపోయినా మరొక గవర్నమెంటు అయినా డబ్బు వున్నపుడు ఈ స్కీములను చేపట్టడానికి అవకాశము కలుగుతుంది. మైనరు ఇరిగేషన్ స్కీములను తీసుకొనడములో మన ప్రభుత్వము అవలంబించే విధానమును మార్చవలసిన అవసరముందని పదేపదే మనవిచేస్తున్నాను. చిన్న ప్రాజక్టులను కట్టడము విషయములో దీనిలో మనకు వచ్చు వరుంబడి ఎంత అని ప్రభుత్వము చూస్తున్నది. వరుంబడి ఎంత అనేది పెద్ద ప్రాజక్టుల విషయములో పెట్టుకోండి. ఈ చిన్నకట్టలు కట్టడమువలన అక్కడవుండే ప్రజలకు కలిగే సౌకర్యమే మనకు వచ్చే లాభము అనుకోండి. 5% వరుంబడి వస్తుందా 10% వరుంబడి వస్తుందా అని చూడవలసిన అవసరములేదు. కనీసము 50 ఎకరాలు సాగులోకి వచ్చినా అక్కడి రైతులు బాగుపడడంలేదు. అదే అక్కడి రైతులకు జరిగే మేలుఅని మనవిచేస్తున్నాను. కాబట్టి ఈ విషయాన్ని మనస్సులో పెట్టుకోవాలి

పైనటి ఇరిగేషన్ స్కీములను త్వరలో చేపట్టి ప్రజలకు [illegible] చేయాలని ప్రార్థిస్తున్నాను.

ఇక electricity విషయము. చిత్తూరు జిల్లా ప్రాంతాలలో [illegible] తగినప్పుడు బావులలోనుంచి నీరు తోడుకోడానికి అత్యంత ఉపయోగకరమైన ఉపాయం ఈ electricity. ఏ ప్రాంతానికి పోయినా రైతులు ఏతాములు పెట్టుకొని నీరు తోడుకొంటున్నారు. ఇంతవరకు ఎద్దుల సహాయముతో మోటలు తోడుకొనేవారు. కాని ఇప్పుడు అది మాయమైపోయింది. ఈ మోటలు తోలడమువల్లనే ఎద్దులు చెడిపోతున్నవి మన్నిటికంటె ముఖ్యమైన వాటివల్ల సౌఖ్యముగా ఈ ఎద్దులు చెడిపోవు. 4, 5 వందల రూపాయలు పెట్టికొనిన ఎద్దులతో 40, 50 అడుగుల లోతునవున్న బావులలోని నీరు మోటలద్వారా తోలడంవల్ల ఒక సంవత్సరములో ఎందుకు పనికిరాకుండా పోతున్నవి. మరు సంవత్సరమే ఎద్దులను కొనవలసివస్తున్నది. ఈ రకముగా రైతులు అప్పులపాలవుతున్నారు. Oil engines ను పెట్టుకొని రైతులు చాల బాగుపడుతున్నారు. ఎక్కడకు పోయినా electricity, electricity అని ఒకటే ఆందోళన. ఈ electricity ని ప్రసారం చేయుటకు ఒక పథకాన్ని వేసుకొని పనిచేయాలి. మా గ్రామానికి electricity వచ్చింది. ముందు పుత్తూరుకు వచ్చింది. అక్కడినుంచి మావూరు వచ్చింది. అక్కడ చుట్టు పట్ల వున్న గ్రామాలవారంతా ఏమంటారు మీ వూరికి వచ్చింది, మావూరికి రావేదని అంటారు. మావూరికి రావడానికి ఎన్ని సంవత్సరాలు కష్టపడవలసి వచ్చిందో వారికి తెలియదు. 1930 సంవత్సరమునుంచి ప్రయత్నముచేస్తే 1935లో పుత్తూరుకు కార్వేటి నగరానికి వచ్చింది. తరువాత మాకువచ్చింది. బ్రహ్మాండమైన కట్టలు కడుతున్నారు. పవర్ విశేషముగా పెరుగుతున్నది. దానిని ఉపయోగించుకోడానికి అవకాశాలున్నవి. ఈ electricity ని ఇన్నిమైళ్లు తీసుకొనిపోతే 10% ఆదాయం మనకు వస్తుందా, రాదా అని ప్రభుత్వము చూస్తున్నది. నేను మనవి చేసేది ఏమంటే ఈ electricity వల్ల ప్రభుత్వానికి నష్టమనేది వుండదు. మొదటనే అనేకమంది బయటకు రాలేకపోవచ్చు. అయ్యా మేము electricity తీసుకొంటామని చెప్పలేకపోవచ్చును. తీగలు సాగిపోయి కొంతమంది అయినా మోటారులు పెట్టుకొని వ్యవసాయము చేస్తూవుంటే, 1, 2 సంవత్సరాల్లో వ్యవసాయానికి, ఇండ్లకు ఈ electricity ని తీసుకొని సౌకర్యము పొందే అవకాశము వుంది. ప్రతివారు electricity కావాలని అంటారు. ప్రస్తుతము 10% ఆదాయము వస్తుందా, రాదా అనే విషయము కాకుండా ఈ ప్రాంతములో ఎన్ని బావులున్నవి. ఈ ప్రాంతంలో ఎన్ని ఇండ్లు వున్నాయి. ఈ ప్రాంతములో electricity ని ఇస్తే ఇప్పుడు కాకపోయినా పై సంవత్సరములో అయినా ఎంత రాబడి వస్తుందనే పథకాలు వేసి ప్రయత్నము చేయాలని మనవి చేస్తున్నాను.

ఇక పటాస్కర్ అవార్డు వచ్చింది. ఈ విషయము గవర్నరుగారి ప్రసంగములో లేదు. నేను అరణియార్ ప్రాజెక్టుగూర్చి చెప్పదలచుకొన్నాను. దానిని గూర్చి వావిలాల గోపాలకృష్ణయ్యగారు ప్రశ్న అడిగారు. దానికి మంత్రిగారు సమాధాన మిచ్చారు. ఈ పటాస్కర్ అవార్డువలన చిత్తూరు జిల్లా చాల దెబ్బ తిన్నది. చిత్తూరు జిల్లాకు ముఖ్యప్రాంతమైన తిరుత్తని తాలూకా మద్రాసులో చేరింది. మద్రాసు రాష్ట్రమునుండి మనకు 200 గ్రామాల చిల్లర వస్తే మనము వారికి 800 గ్రామాల చిల్లర ఇచ్చాము. మనమును దానివేసి సంపాదించుకొన్నట్లుగా వారు అభిప్రాయపడి, దీనికి ఆందోళన చేసినవారు మంత్రులుకూడ అక్కడ ప్రచారముచేస్తూ "మీ గ్రామాలలో 3 నెలల్లో electricity ఇస్తాము. మీ రోడ్లు చక్కచేస్తాము, మీ బావులు చక్కచేస్తాము" అని అంటున్నారు. ఈ సంవత్సరము 4 High Schools ఇచ్చారు. అదేవిధంగా ఆ ప్రక్కనగల 28 గ్రామాలు మన దేశంలో విడిపోయాయి. వారికి వెళ్ళిన ప్రాంతాలను వారు అభివృద్ధి చేసుకొంటున్నారు. మేము మీలో వున్నాము. మాకేమీ మంచి జరగటం లేదని మన ప్రాంతానికి వచ్చినవారు బాధపడుతున్నారు. మద్రాసు ప్రభుత్వమువారు ఏవిధంగా ఆ గ్రామాలను అభివృద్ధి పరుస్తున్నారో అదేప్రకారం మనకు వచ్చిన గ్రామాలను, చెంగల్పట్టు జిల్లానుండి మనకు వచ్చిన గ్రామాలను, అభివృద్ధిపరచి అక్కడినుంచి వచ్చినవారికి ఉత్సాహం లేకుండా వారి శ్రేయస్సునుకూడా మేము గుర్తిస్తున్నాము, అనేవిధంగా ప్రభుత్వం పూనుకోవాలని మనవిచేస్తున్నాను.

తిరుత్తని దేవస్థానం. ఆ దేవస్థానం పరిపాలనలో వున్న దేవస్థానాలకు కొన్ని గ్రామాలు ఆ నాటి ప్రభువుల చేత దానంగా ఇవ్వబడెను. ఆ గ్రామాలకు కాంపెన్సేషన్ ఇవ్వవలెనా? తస్తీకు ఇవ్వవలెనా అనే విషయం ఆందోళనకరంగా ఏర్పడియుండెను. అప్పుడు కర్నూలులో వున్న ప్రభుత్వం 1956 లో 21 వ నెంబరు యాక్టు పాస్ చేసి తస్తీకు ఇవ్వాలని నిర్ణయించుకొన్నాము. కార్వేటి దేవాలయానికి సంబంధించి 33 గ్రామాలు వున్నాయి. ఆ 33 గ్రామాలలో 18 గ్రామాలు—తిరుత్తని దేవాలయానికి సంబంధించి 10 గ్రామాలు, ఇంకా ఇతరములైన దేవాలయాలకు సంబంధించి 8 గ్రామాలు,— ఆ ప్రాంతానికి వెళ్లాయి. మనం చట్టాన్ని సవరించుకొన్నాము కాని వారు సవరించుకోనలేదు. కాబట్టి అక్కడకు వెళ్లిన గ్రామాలకు సంబంధించిన దేవాలయాలు ఏమి అవుతున్నాయో మనం చూడాలి. మనం చేసిన చట్టం వాటికి అనువర్తించదు. ఒక సంవత్సరం మన చట్టము అమలులో వున్నా, ఆ పైన వారి ఇష్ట ప్రకారం చేసుకోవచ్చునని యాక్టులో వుంది. ఆ గవర్నమెంటుకు నేనొక లేఖ వ్రాశాను. "మేము ఈ ప్రకారంగా, ఒక చట్టం చేశాము. ఆ చట్టం వల్ల దేవాలయాలు బాగుపడే అవకాశం కల్గింది. మా ప్రాంతం నుండి

మన 15 గ్రామాలు వచ్చాయి. వాటి గురించి మీరు ఒక చట్టం చేసి ప్రోత్సహించాలి" అని. వారు దానిని గమనిస్తారనే అనుకొంటున్నాను. కొలాస్ట్ర ఏజెన్సీ ప్రకారం అటానమస్ ప్రాజెక్టు మాదిరిగానే ఉంటా ఎవరి విషయాల్లో వారి మనము చర్చలు జరుపుకొని ఒక ఒప్పందము కుదుర్చుకోవటం ఉంది. ఆ విధ చట్టంలో ఈ విషయాన్ని కూడ గమనంలోకి తీసుకొని మనం ప్రారంభించిన కార్యక్రమం చెడకుండా ఆ దేవాలయాలను బాగు పరచాలని, ఒక చట్టం చేసేటప్పుడు కనుక దానిని వారు కూడ అమలు జరిపేటట్లు మన ప్రభుత్వం ప్రయత్నించాలని మనవి చేస్తున్నాను.

ఎడ్యుకేషన్— విద్యకు సంబంధించి మంత్రిగారు ఈ సంవత్సరంలో అనేక మైన స్కీములు శాంక్షన్ చేశారు. వాటికి కావలసిన కట్టడాలకు గ్రామాలలో మంచి ఉత్సాహం కనిపిస్తున్నది. మా వూరిలో ఒక మిడిల్ స్కూల్ పెట్టండి. మా వూరిలో ఒక హైస్కూల్ పెట్టండి. మేము భూమి ఇస్తాము. మేము డబ్బు ఇస్తాం. అని ప్రజలు ఉత్సాహంగా ముందుకు వస్తున్నారు. అయినా ప్రభుత్వం ప్రజలలో వున్న సత్తాను గమనించవలసివుంది. గవర్నమెంటు రూల్సు ప్రకారం. ఎడ్యుకేషనల్ రూల్సు ప్రకారం కట్టడం ఎంత పొడవు వుండాలి? ఎంత వెడల్పు వుండాలి? ఎంత ఎత్తు వుండాలి? అనేవి గ్రామాలలో వుండే స్కూల్సుకు కాకుండా లక్షలకొద్ది బ్రహ్మాండమైన కట్టడాలే వుండాలనకుండా సులభంగా, సౌలభ్యంగా బిల్డింగ్ ప్లాన్సు తయారు చేయించి బిల్డింగ్సు కడితే చాలునని వారికి తెలియచేసి వారికి కావలసిన సహాయం చేస్తే స్కూల్సును విరివిగా శాంక్షన్ చేసిన ఫలితం త్వరలోనే కలుగుతుంది. దేశం వృద్ధిలోనికి వస్తుంది. కనుక ఆ ప్రకారం చేయాలని మనవి చేస్తున్నాను. నిన్న ఒక ప్రశ్నకు సమాధానం చెబుతూ కళలకు సంబంధించినంతవరకు ఎడ్యుకేషన్ మంత్రి స్థానంకు ఒక ప్రత్యేకమైన ఉపశాఖను ఏర్పాటు చేయటానికి యోచిస్తున్నామని చెప్పారు. కళలను గురించి నాకు కొంచెం భావం గవర్నమెంటు ఇచ్చింది కనుక దానిననుసరించి, నేను చేస్తున్న కృషిలో కల్గిన అనుభవాన్ని బట్టి కేవలం ఒక ఎకాడమిని ఏర్పాటు చేసినందువల్ల కళలకు కావలసిన ఉత్సాహం, సహాయం జరగటం చాలా కష్టంగా వుంది. మంత్రిగారు సెలవిచ్చినట్లు ఒక ఉపశాఖను ఏర్పాటు చేసి, ఒక అధికారిని ఏర్పాటు చేసి, డబ్బు జాస్తిగా ఇచ్చి ఈ కళలను అభివృద్ధి చేయాటానికి గవర్నమెంటువారు విశేషంగా సహాయం చేస్తారని ఆశిస్తూ ఇంతటితో ముగిస్తున్నాను.

*శ్రీ యమ్. నాగిరెడ్డి (మాచెర్ల): అధ్యక్షా, గవర్నరుగారు ఇచ్చిన ఉపన్యాసం సాధారణంగా వచ్చే ఎడ్మినిస్ట్రేటివ్ రిపోర్టు మాదిరిగా వుంది తప్ప మూడవ పంచవర్ష ప్రణాళిక రూపొందించుకొనటంలో మన రాష్ట్రం ఏమి చేయ

పోతున్నది? మనం ఏమేమి తీసుకోబోతున్నాము? అనే విషయాలు ఏమీ లేవు. వారి ఉపన్యాసం అని చెప్పబడే ఆ రిపోర్టులో పోలీసు డిపార్టుమెంటు బాగా నడుస్తోంది అని చెప్పబడింది. ప్రతిరోజు ఆ డిపార్టుమెంటును సంబంధించి అనేకమంది అనేకవిషయాలు చెబుతున్నా నేను కూడా ఒకటి, రెండు విషయాలు చెప్పదలచు కొన్నాను. మా గ్రామానికి ప్రక్కన గల దాచేపల్లి గ్రామంలో పట్టపగలు 9గంటలకు నడిబజారులో పిచ్చయ్య అనే కమ్యూనిస్టు కార్యకర్తను తుపాకితో కాల్చి చంపారు. అది దొంగ తుపాకి. దానికి లైసెన్సు కూడా లేదు. తుపాకితో కాల్చి చంపారనే సంగతి స్పష్టంగా కనబడుతున్నప్పటికీ అక్కడ రిజర్వు క్యాంపు వున్నా, పోలీసు స్టేషన్ వున్నా తుపాకి ఎల్లా వచ్చింది? ఎల్లా కాల్చి చంపారు? అని పోలీసు డిపార్టుమెంటు వారు ఆరా తీయలేకపోయారు. చివరకు ఆ కేసు కోర్టు వరకు వెళ్లి కొట్టివేయబడిందనుకోండి. అదేవిధంగా నర్సరావుపేట తాలూకాలో మానుకొండ వారి పాలెంలో పట్టపగలు కమ్యూనిస్టు కార్య కర్తను చంపేశారు. రేపు పంచాయితీ బోర్డు ప్రెసిడెంట్ ఎన్నిక అనగా అతను ఎన్నిక అవుతాడని పట్టపగలు చంపేస్తే కేసు పెట్టటం కాని, ఎంక్వైరీ చేయటం కాని, ఇన్వెస్టిగేట్ చేయటం కాని జరగలేదు. పోలీసు డిపార్టుమెంటు ఇన్ని జరుగుతున్నా కేసు పెట్టలేక పోయిందంటే ఆ విష యాలు చూడకుండా పోలీసు డిపార్టుమెంటులో ఎడ్మినిస్ట్రేషన్ సాయిలా పాయిలా జరుగుతోంది అని చెబుతుంటే దానిని ఎంతవరకు నమ్మాలో అర్థం కావటం లేదు. ప్రభుత్వం పక్షపాతంతో వ్యవహరించు చున్నట్లు వీటి వల్లనే స్పష్ట పడుతున్నది.

ప్రొఫెషనల్ కోర్సులకు కమిటీలను ఏర్పాటు చేస్తున్నారు. దానికి సంబం ధించి కొన్ని లెక్కలు చెబుతాను. ఆ లెక్కలు మేము చెప్పేవి కావు. అవి శాసనమండలిలో మంత్రిగారు ఇచ్చిన లెక్కలే. అక్కడ మంత్రిగారు ఇచ్చిన లెక్కలను చూస్తే టెక్నికల్ కాలేజీలలో కమిటీలు ఏవిధంగా పక్షపాతం చూపిస్తు న్నదీ తెలుస్తుంది. ఆంధ్రదేశంలో సెకండ్ జోన్‌లో మెడికల్ కోర్సుకు బాక్‌వర్డ్ క్లాస్ వారిలో రిజెక్టు చేసిన వారికి 55 పర్సెంటు మార్కులు వస్తే వైటింగ్ లిస్టులో వున్న వారికి 42 పర్సెంట్ మార్కులు వచ్చినవి. జనరల్ సీట్ల విషయం చూస్తే రిజెక్టు చేసినవారికి 62 పర్సెంటు మార్కులు వస్తే సెలక్టు చేసిన వారికి 56 పర్సెంటు మార్కులు వచ్చాయి. వైటింగ్ లిస్టులో వున్నవారికి 54 పర్సెంటు మార్కులు వచ్చాయి. వైటింగ్ లిస్టులో వున్నవారికంటే రిజెక్టు చేసినవారికి 8 మార్కులు ఎక్కువ వచ్చినా వారికి కనీసం వైటింగ్ లిస్టులో కూడ స్థానం లేదంటే అది పక్ష పాతం అవునంటారా? కాదంటారా? అని మంత్రిగారిని అడుగుతున్నాను. అలాగే థర్డ్ జోన్‌లో చూస్తే బాక్‌వర్డ్ క్లాసులకు మెడికల్ సీట్లలో రిజెక్టు చేసిన వారికి 58 పర్సెంటు మార్కులు వస్తే సెలక్టు చేసిన వారికి 52 పర్సెంటు, వెయిటింగ్ లిస్టులో వున్నవారికి 48 పర్సెంటు మార్కులు వస్తే అంటే వైటింగ్ లిస్టులో వున్న వారికంటె

పక్షపాతము అవునంటారా ? కాదంటారా ? అంటాను. మోగన్నుకుంటేను. మరొక్క ఉదాహరణం చెబుతాను. మన P. W. D. మంత్రిగారి tour programme కాపీ పంపిస్తూంటారు. District Congress Committee కి, Taluk Congress Committee కి కాపీలు పంపిస్తారు. ఏమి ? ఒక్క కాంగ్రెసు పార్టీవారేనా అక్కడ ఉన్నది ? మిగిలిన పార్టీలు లేవంటారా ? ఇక్కడ ఎసెంబ్లీలో main opposition party Communist Party అయినప్పుడు అక్కడ Communist Party ఆఫీసు వుంటూంటే దానికి కూడ మంత్రిగారి tour programme copy పంపించవలసినట్లుగా చేయమని కోరినాను. Local M.L.A. లకు కూడ కాపీ పంపుతామని ప్రభుత్వము వారు చెప్పలేదా ? ఇప్పుడు ఆ వాగ్దానము ఎక్కడకు పోయింది ? మంత్రిగారు local గా tour చేయటానికి వచ్చినప్పుడు ప్రజలు తమయొక్క కష్టనిష్ఠూరములను చెప్పుకోవటానికి అన్ని పార్టీల మనుష్యులకు ఎందువల్ల అవకాశం యివ్వరు ? ఒక్క కాంగ్రెసు పార్టీకి చెందిన మనుష్యుల కష్టములను విచారించటానికే మంత్రిగారు పర్యటనకు వస్తూఉంటారా అని అడుగుతున్నాను. దీనికి మంత్రిగారు ఏమి చెబుతారు ? కమ్యూనిస్టు పార్టీకి పంపించము, కాంగ్రెసు పార్టీవారికే పంపుతాము అని ఏదో తేల్చి చెప్పండి. ప్రభుత్వముయొక్క policy ఏమిటో స్పష్టపరచుకో గలము. ప్రభుత్వము tour programme పంపదలచుకోకపోతే, ఏ పార్టీకి కూడ పంపకోకండి. కనీసము local M.L.A. లకు అయినా పంపించండి. వచ్చినవారు వస్తారు. రానివారు రారు. అందువల్ల ప్రభుత్వమువారి policy ఈ విషయములో ఏమిటో స్పష్టముగ చెప్పాలని కోరుతున్నాను. మరొక ఉదాహరణ పక్షపాత వైఖరిని గురించి వాస్తవముగ జరిగిన విషయమునుగురించి చెప్పదలచు కున్నాను. గుంటూరు జిల్లాలో పెదవడ్లపూడికి చెందిన సమితి ఎన్నికలు జరగవలసి యున్నవి. అక్కడ ఇంతవరకు ఎన్నికలు జరగలేదు. అక్కడ ఓటర్ల లిస్టులో తేడాలు ఉన్నవి. అవి అట్లా ఉండగా అవి సవరింపు చేయకుండా ఎన్నికలు ఎట్లా జరుపుతారని నేను మంత్రి పి. రంగారెడ్డిగారివద్దకు వచ్చి, విషయములు అన్నీ చెప్పినాను. తేడాలు ఎట్లాగు అంటే, ఒక్కొక్క వార్డుకు రెండు సీట్లు ఉంటే అక్కడ 400, 500 ఓట్లు అయితే ఉన్న ఆ వార్డుకు 1500, 2000 ఓట్లు చేశారు. ఆ difference ను మేము చూపించాము. దీనినిగురించి నేను చెబితే మంత్రిగారు, నిజమే, తేడా ఉన్నదని ఒప్పుకున్నారు. తేడా ఎట్లా వచ్చిందో విచారిస్తానని మంత్రిగారే చెప్పారు. ఈ విధముగ నాతో మంత్రిగారు చెప్పినప్పటికిని, అర్జీలు అదేవిధముగ వచ్చినవే ? ఎందువల్ల ? సమితి ఎన్నికలు ఇంతవరకు జరగటానికి అవకాశము లేకుండాపోయింది ! సమితి ఎన్నికలలో పాల్గొనటానికి వీలులేకుండా ఎందువల్ల అవుతోంది ? ఇదేవిధముగ పెన్నికల్లు గ్రామమునకు

సంబంధించిన సమితి ఎన్నికలలో పాల్గొనటానికి వీలులేకపోతే, అవి జరిగి కుండా జరిపించారు. ఇందులో ప్రభుత్వము ఎన్నికల ప్రవర్తనములోగాని, పోలీసు వ్యవహారములోగాని, పక్షపాతము చూపించదని ఋజువు అవుతున్నది. ఉదాహరణముగ పల్నాడు తాలూకాలో మాచవరమనే గ్రామము ఉన్నది. ఆ గ్రామమునకు చెందిన బంజరుభూములు ఇప్పటికి 15, 20 సంవత్సరములనుండి సాగుచేసుకుంటూ ఉంటే, వాళ్ళను తొలగించి వైశ్యులకు ఇచ్చినారు. పైగా పెనాల్టీలు వేశారు. అవే భూములను ఎక్కడో గుంటూరులో ఒక లాయరు. ఆయన రాజకీయ బాధితుడు. ఆ పేరుతో ఆ భూములు ఆయనకు ఇచ్చారు. ఇన్ని ఏండ్ల నుంచి కష్టపడి సాగుచేసుకుంటున్నవారిని తొలగించి లాయరు పనిచేసుకునే ఆయనకు ఇచ్చారంటే, తొలగింపబడినవాళ్ళు, ఎంత బాధపడుతున్నారో చూడండి. అందులో అవి బీడుసాగు భూములు అని స్పష్టంగా కనబడుతాయి. ఈ నాడు పేద వాళ్ళకు భూవసతి కలుగ జేస్తామని, సౌకర్యాలు కలుగజేస్తామని చెబుతూ ప్రభుత్వము ప్రాజెక్టు కట్టుతున్నది. నందికొండ ప్రాజెక్టుయొక్క right bank లో ఉన్న ముంపువల్ల పుల్లారెడ్డిగూడెం, కంప అనే గ్రామాలు రెండు మునిగిపోతున్నవి. ఎక్కడో కడప జిల్లాలో ఉన్న పుష్పగిరి మఠమునకు చెందిన భూములకు సంబంధించినది ఒక లక్ష రూపాయలవరకు ప్రభుత్వము deposit గా పెట్టుకున్నది. ఆ మఠము తాలూకు 400 ఎకరాలకు మాత్రము compensation ఇచ్చారు. విక్రయములు అనేవి లేవుగనుక ఎకరము ఒకటింటికి 70, 80 రూపాయల చొప్పున compensation ఇచ్చారు. మరి ఈ గ్రామాల సంగతి ఏమిటి? నేను వెళ్ళి చెప్పగా, ఆనాడు Forest మంత్రిగా ఉన్న తిమ్మారెడ్డిగారి పుణ్యమా అంటూ, వారు దయతలచి వారి అధ్వర్యములో ఉన్న forest banjar ను వాళ్ళకు ఇచ్చారు. అందులో ఉన్న చెట్లుచేమ కొట్టుకుని బ్రతకమనండి అని వారు చెప్పారు. ఆ విధముగ ఆ పొలము ఇచ్చారనుకోండి. ఇప్పుడు ఆ చెట్లు అన్నీ కొట్టివేశారు. కాని, మొదళ్ళు, మొద్దులు అట్లాగే ఉన్నవి. అవి త్రవ్వితే లాభము లేదు. వాటిని తీసివేయటానికి బుల్‌డోజర్లు ఉపయోగిస్తేనే కాని, అవి లేచిపోయటానికి వీలుండదు. వీళ్ళ భూములు ఆరు సంవత్సరముల క్రిందట తీసుకున్నదానికి compensation ఇంతవరకు ఇవ్వలేదు. Bull dozers ను ఇప్పించండి, ఆ మొద్దులు తీసివేసుకుంటాము అని అడిగితే, ఎకరము ఒకటింటికి 35 రూపాయల చొప్పున ప్రభుత్వానికి అద్దె ఇవ్వమంటున్నారు. ఎకరం ఒకటింటికి 70, 80 ప్రకారము compensation ఇస్తూ, బుల్‌డోజర్లకోసము 35 రూపాయలు కావాలంటే, ఇక ఆ భూములు వాళ్ళు ఊరికినే పోగొట్టుకున్నట్లేకదా. అక్కడ చూద్దాము అంటే రోడ్డు సౌకర్యాలులేవు. స్కూళ్ళ సౌకర్యము లేదు. బావులు మాత్రము త్రవ్వించారు. అక్కడ ఆ నీళ్ళు త్రాగి

ప్రతిరకముగాటారా ? కాని అయినా చేయదని ప్రభుత్వం చెప్పినారు. ఎకాలు.. లేదు కనబడదు. ఆ అడవిలో ఎక్కడా నివసించేది ? పోడు ? Compensation ఇస్తే ఏమిఉద్దు వాళ్ళ పొలము ఇంకా ఎక్కడనైనా ఇస్తాంటే అని అంటే, అయితే ఎవరమూ ఉండటే ఇవ్వడానికి వీలులేదు అంటున్నారు. అయిదు ఎకరములు ఇస్తే ఎక్కడ ప్రభుత్వం ? ఇంకా కొంత భూమి ఇవ్వనంది. వాటికి మార్కులు చేసి ఇస్తామంటున్నారు. అదికూడ కాదు అంటున్నారు. ఇక ఇచ్చిన పొలమునకైనా boundaries fix up చేయాలంటే అదికూడ చేయలేము ఇప్పుడు చిన్న పరిస్థితి ... మిగిలినవారికికూడ వీలులేకుండా ఉన్నది. ఈ నాడు ఈ ప్రభుత్వము దాదాపు 150 కోట్లరూపాయలు ఖర్చుచేసి నందికొండ ప్రాజెక్టును కట్టిస్తున్నప్పుడు దానిక్రింద ఇచ్చిన ఆ అయిదు ఎకరాలుకూడ Bull dozers సహాయమునిచ్చి ఆ మెట్టును రావటములేదు. ఆ పొలము దున్నటానికి వీలులేకుండా పోయింది. Bull dozers ఇవ్వండి అని అడిగితే ఎకరానికి 35 రూపాయలు ఇవ్వమంటున్నారు. ఇలాంటి ఇబ్బందులు పదేనారు దాదాపు రెండు మూడు సంవత్సరాల నుండి ఉన్నాయి. వారికి ప్రభుత్వము ఆ భూమి సాగుకు రావటానికి సహాయము చేయకపోతే, వాళ్ళు తిండిలేక మలమలమాడే పరిస్థితి ఏర్పడుతున్నది. ఇక ఎటూ వారితోపాటు ఇక్కడ మంత్రిగారి ఇంటివద్దనో, Secretariat వద్దనో సత్యాగ్రహముకూడ చేసే పరిస్థితి వచ్చేటట్లుగా ఉన్నదని ప్రభుత్వానికి హెచ్చరిక చేస్తున్నాను. ఇది నేను ఏదో చెబుతున్నానని ప్రభుత్వము త్రోసివేయకుండా అక్కడి నిజపరిస్థితిని నేను మీ దృష్టికి తెస్తున్నాను గనుక, ఈ విషయమును గురించి ప్రభుత్వము గమనిస్తుందని ఆశిస్తున్నాను. అదేవిధముగ two tunnels విషయములో Chief Engineer గారు ఎన్నోసార్లు చెప్పినప్పటికూడ ప్రభుత్వము ఏకాయిస్తున్నది. ఈ నాడు Chief Engineer, Project Engineer అందరుకూడ చెబుతున్నది ఏమిటంటే, ఒక tunnel త్రవ్విన తరువాత Right Canal లో రెండవది త్రవ్వాలంటే, నీరు leak అవుతుంది. అందువల్ల అట్లా త్రవ్వటానికి వీలులేదని చెబుతున్నారు. అందువల్ల second phase అనేది బూటకము అని తెలుస్తున్నది. దీనిని గురించి ఆఫీసర్లను పిలిచి విచారణ పెట్టినట్లైతే వారు open గా చెప్పకపోవచ్చు. దీనినిగురించి ప్రతివారు చెబుతున్నటువంటి విషయమే. Second phase అనేది ప్రభుత్వం ఇస్తుందా, లేదా అంటే, అది దేవునికే ఎరుక. కనీసము tunnels త్రవ్వటానికికూడ వీలులేకుండా ఉన్న పరిస్థితులు ఉంటాయట. అందువల్ల కనీసము ఆ రెండు tunnels అయినా 21 వేల క్యూసెక్కుల నీరు వచ్చేటట్లుగా త్రవ్వటానికి అవకాశము ఉండేటట్లు చేయవలసిందిగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

తరువాత Wage Boards అని. ఉన్నవి. Textile Wage Board అని, Cement Company Wage Board అని ఉన్నవి. Cement Company Wage Board చేసిన నిర్ణయములు managements అమలు జరపకుండా నిరాకరిస్తున్నవి. Andhra Cement Company ని గురించి అప్పీలు ఇచ్చి, దానిని Industrial Tribunal కు పంపించ మని ప్రభుత్వాన్ని కోరియున్నాము. దానిపైన ప్రభుత్వము తీసుకున్న చర్యలు ఏమిటో తెలియని పరిస్థితుల ఉన్నవి అక్కడ strike చేసే పరిస్థితి వచ్చినపుడు, strike జరగకుండా ఆపమంటే, ఆపివేసిన పరిస్థితులుకూడ ప్రభుత్వానికి తెలుసు. ప్రభుత్వము ఎలాంటి నిర్ణయముకూడ తీసుకునేసమస్య ఏమిలేదు. అదేవిధముగ Local Boards లో పనిచేస్తున్న వారికి. మిగిలిన contingencies క్రిందకు వచ్చేవారికి అంటే sweepers కు scavengers కి మాత్రము Second Pay Committee Report అమలు జరుగుతుందని బ్రహ్మానందరెడ్డిగారు అన్నారు. కాని అవే పరిస్థితులలో పనిచేస్తున్న work-charged క్రిందకు వచ్చేవారికి అనగా Municipalities లో పనిచేస్తున్న Road avenue coolies, Gang Coolies, Park Coolies, వీరితోబాటు contingencies staff కు ఇవ్వని పరిస్థితులు ఉన్నవి. ఈ విషయముకూడ ప్రభుత్వము దృష్టిలో పెట్టుకొని ఈ Second Pay Committee Report వర్తింపజేటట్లుగా చేస్తారని ఆశిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

*శ్రీ యం.యస్. రాజలింగం (చల్లపల్లి) : అధ్యక్షా! గవర్నరుగారి సందేశం policy statement గా తీసుకోబడుతుంది. ప్రభుత్వము అవలం బిస్తున్నటువంటి policies ఏవైతే ఉన్నాయో, అవి మంచి ప్రభుత్వానికి. ఒక శౌష్ఠవాన్ని చేకూర్చేదానికి తోడ్పడుతున్నవా లేదా, లేకపోతే ఎక్కడైనా మార్పులు కావాలా కావలసివస్తే ఎటువంటి మార్పులు కావాలి అనేటటువంటి విషయాలు మన చర్చకు limits గా ఏర్పడుతున్నాయి. ఆ దృష్టితో ఆలోచించినపుడు. 1, 2 విషయాలు, ప్రభుత్వము వెంటనే ఆలోచించవలసి యున్నది. అవి మాత్రము ఈ కొద్దిపాటి time లో చెప్పదలచుకొన్నాను. దానిలో మొట్టమొదటిది reverted probationers కు సంబంధించినటువంటిది. ఈ సమస్యకు సంబంధించి సంతవరకు integration of the States జరిగినటువంటి రోజులలోనే భారతప్రభుత్వము కొన్ని circulars issue చేసింది. మన ప్రభుత్వము భారత ప్రభుత్వము ఇచ్చినటువంటి circulars కు భిన్నంగా మరొక order ఇక్కడ వేయడం తటస్థించింది. ఈ order అక్రమమని, అన్యాయమని నేను పంత్ గారితోను దత్తార్ గారితోను దేభర్ గారితోను, ఇందిరాగాంధిగారితోను, తరువాత సంజీవ

రెడ్డిగారితోను చెప్పడం జరిగింది. సంజీవరెడ్డిగారు నన్ను Chief Secretary గారితో ఈ విషయం చర్చించమని అన్నారు. నేను Chief Secretary గారి దగ్గరకు వెళ్ళి 4, 5 గంటలు వారితో ఈ విషయం క్షుణ్ణంగా చర్చించడం జరిగింది. దాని పర్యవసానంగా రామారావుగారు ఇచ్చినటువంటి రిపోర్టులో probationers అంటే long period of service పెట్టినటువంటివారికి ఇంకో [illegible], compromise basis మీద main circular కు deviation ఇవ్వబడింది. కొంత అన్యాయం కలిగించవచ్చునని వారు నిర్ణయం చేయడం జరిగింది. దాన్ని అనుసరించి long period of probation అంటే [illegible] అనే అటువంటి question రావడంవల్ల, కనీసం labour [illegible] ఆరు నెలలైన probationer గా service చేసినటువంటి వారికి protection ఇవ్వవచ్చునని అటువంటి సూచన నేను చేయడం జరిగింది. ఆ విధంగా ఇది న్యాయమని Chief Secretary గారు నాతో అంగీకరించడం జరిగింది. ఈ విషయంగురించే కేంద్రప్రభుత్వం దగ్గరనుంచి దాదాపు 2, 3 సంవత్సరాలనుంచి correspondence నడుస్తున్నదనుకొంటాను. దాని పర్యవసానంగా ఒక letter నాకు వచ్చింది. అది ఈ విధముగా ఉంది.... ....

"I am directed to state that the orders issued by this Government on the above subject were placed before the State Advisory Board, which is a statutory body appointed under Section 115 (5) of the States Reorganisation Act of 1956. The Committee held that the orders issued by the State Government regarding reappointment of Andhra reverted probationers and Telangana personnel in the ratio of 2 : 1 are the best possible compromise under the circumstances and that this would ensure protection to the reverted probationers of the former Andhra State and would be more or less fair to the employees of the erstwhile Hyderabad State.

The above decision of the Committee which has the approval of the Government of India is mandatory. The issue is therefore treated as closed."

ఈ దశలో ఈ విషయంగురించి ఈ సభదాకా నేను రావలసివచ్చింది. కాని effect ఏమి ఉంటుందో నాకు మాత్రం తెలియదు. కాని ఒకటిగా వ్యక్తిగతంగా ఆలోచించినప్పుడు, ఈ probationers విషయంలో తెలంగాణాకు అన్యాయం

జరిగింపని విన్నవిస్తున్న వాళ్లలో నేను ఒకడను. Government of India వారుకూడా compromise జరిగింది, అందుకోసమే దీనిని మేము approve చేస్తున్నామని అనేటటువంటిమాట వారి నద్దనుండి వచ్చింది అంటే ఇక్కడ ఉండేటటువంటి తెలంగాణా మంత్రిగారు, ఆంధ్ర ప్రాంతాలకు ప్రాతినిధ్యం వహిస్తున్నటువంటి మంత్రిగారు ఒక compromise కుదిరింది కాబట్టి main circular కు deviation ఉన్నప్పటికీ కూడా మేము అంగీకరిస్తున్నాము అనే అర్థం దీనిలో కనిపిస్తున్నది. నాకు తెలిసినంతవరకు, ఒక తెలంగాణా మంత్రి కూడా ఈ compromise కు భాగస్వామి కాదని నా information. ఈ compromise ను move తెలంగాణా Minister నుంచి రాలేదు. నాకు తెలిసినంతవరకు ఈ నిర్ణయం చేయడమనుండు, ఈ order ఇవ్వకముందు, మాత్రం ఆంధ్ర Ministers తెలంగాణా Ministers తో ఇది చర్చించబడలేదు. compromise కుదురలేదు అని మనవి చేస్తున్నాను. ఈ order ఇచ్చిన తరువాత దానిని సమర్థించుకోవడం ఎట్లాగు అనేటటువంటి సమస్యలో ఇప్పుడు తెలంగాణా మంత్రులు అంగీకరించారేమో నాకు తెలియదు ఏమైనప్పటికినీ, దీనిలో main circular కు deviation ఉన్నది. ఏ రాష్ట్రంలో ఎక్కడా లేనటువంటి exception ఆంధ్రకు ఎందుకు ఇవ్వవలసి వచ్చిందో నాకు తెలియదు. ఈ probationers issue ఒక ఆంధ్ర state కే కాదు. పంజాబులో ఉన్నది. ఇంకా ఇతరచోట్లకూడా ఉన్నది. Government of India వారి దృక్పథంలో, probationers కు protection ఇవ్వబడదు అని స్పష్టంగా ఉన్నది. అయినప్పటికినీ ఇది జరిగింది. నేను అన్ని పక్షాలలోను, కొంతమంది పైనా executive remedy ఇప్పించేందుకు చేయవలసిన ప్రయత్నాలు అన్నీ చేసిన తరువాత ఈ letter వచ్చిన ఫలితంగా అసెంబ్లీదాకా ఈ విషయాన్ని తీసుకురావడం జరిగింది. ఈ అసెంబ్లీ దీనిపైన నిర్ణయం ఇవ్వగలుగుతుందోలేదో తెలియదుగాని ఒకటిమాత్రం నాకు తెలుసు. ప్రభుత్వము తలచుకొంటె దీన్ని పునరాలోచించగలదు. ఇది అన్ని పార్టీలవారు ఆలోచించవలసినటువంటి విషయము. Government of India వారు ఇచ్చినటువంటి circular ను ఆంధ్ర గవర్నమెంటువారు ఎందుకు వ్యతిరేకించవలసివచ్చింది అనేటటువంటి point ను ప్రభుత్వము పునరాలోచించవలసి యున్నది. దయచేసి తప్పటడుగు వేయవద్దు అని చెప్పుతున్నాను. దీనివల్ల emotional integration సాధించినవారు ఈ ప్రభుత్వము కాదని మనవిచేస్తున్నాను. దీనివల్ల 5, 6 వేల మందికి లాభం జరగవచ్చుగాని emotional integration of Telangana and Andhra అనేది ఏదైతే మనం కోరుకొంటున్నామో అది మాత్రం జరగదని చెప్తూ ఈ మొదటి విషయాన్ని close చేస్తున్నాను.

రెండవది ఆయుర్వేదం విషయంలో [illegible] policy మనం వర్తిస్తున్నది చెప్పవలసి వస్తున్నది. [illegible] ఆయుర్వేదము, యునాని అనేటటువంటి ఒకటి మెడిసిన్ [illegible] [illegible] ఇవి [illegible] ఉన్నది. అది [illegible] ఆదాయంగా నడిచిపోయినది. [illegible] అది మనం అనుకొన్నటువంటి ఒక secular State [illegible] ఈ భావన మాత్రం ఉండిపోయింది. [illegible] తరువాత ఇక్కడ ఉండేటటువంటి ప్రభుత్వము 19[illegible]లో ఈ రెండు institutions ను గుర్తించింది. Indian Medicine అనే ఒక department ను సృష్టించి ఈ రెండింటిని కలిపి తీసుకొన్నట్లయితే మరొక రకంగా [illegible] అనేకంగా ఈ రెండు systems ను పైకి తీసుకొని వచ్చేదానికి [illegible] భావించాము. వాటి సమ్మేళనం, యునాని system లో ఒక course ను, ఆయుర్వేదం system లో ఒక course ను ఈ రెండింటికి [illegible] common గా ఉండేటటువంటి అనేకమైన subjects ను కొన్ని introduce చేస్తూ, దానికి సరిపోయేటటువంటి staff ను కొంత సృష్టించి, ఈ staff అటు ఆయుర్వేదం వాళ్ళకు ఇటు యునానివాళ్ళకు చెప్పేటటువంటి పద్ధతిలో ఉపయోగించుకొంటూ అప్పుడు దీనికి apparatus, కొంత furniture, వగైరా, ఈ colleges కు సంబంధించినంతవరకు ఒక చోటికి తీసుకువచ్చారు. ఈ విధంగా ప్రభుత్వము మాత్రం తన దృష్టిని మార్చుకొని Indian Medicine అనే టటువంటిది ఒకటి evolve చేయాలనే పద్ధతిలో నడిపింది, కాని, ఒక మత ప్రేరితంగా, దానా వ్యాధిగా జీర్ణించినటువంటి ఒక సంస్థలో అనేక కాలాలనుండి ఈ తత్వం మాత్రం అట్లాగే వుండిపోయింది. ప్రభుత్వం మాత్రం మార్చిందిగాని క్రింద institutionsలో officialsలో మాత్రంఇప్పటికీ co-operation రావటంలేదు, వస్తుందనే ఆశ నాకులేదు. ఈమధ్యనే ఈ యునాని, ఆయుర్వేదంయొక్క conflicts చాలా తీవ్రంగారేకెత్తివచ్చినాయి. అవి నానా స్వరూపాలు తీసుకొన్నాయి. అటువంటప్పుడు ఈ Indian Medicine అనేటటువంటి పద్ధతిలో అట్లాగే వీటిని నడిపించడానికి వీలున్నదా ఆ రెంటియొక్క కలయిక, ఏకమత్యం సాధ్యమా అని ఆలోచించినప్పుడు అది ఈవిధంగా, ఈ staff తో, వీళ్ళతో evolve చేయలేరని మనవి చేస్తున్నాను, ఎందుకంటె వాటి conflict, ఆ మతతత్వాలు చాలాదూరం పోయినాయి. అందుకోసం వీటిని bifurcateచేసి అటు ఆయుర్వేదం ఆయుర్వేదంగాను, ఇటు యునాని యునానిగాను వేరుచేసి, అవసరమైతే దీని కొక Director ను, దాని కొక Director ను వేసి ఈ వ్యవహారం నడిపించవలసిన అవసరం ఉన్నది. అంతే

గాకుండా, ఒక చిన్న సమస్యకూడా ఉన్నది. అంతకుముందు కొంత grant basis మీద కొన్ని private schools ప్రభుత్వము నడుపుతూ వచ్చింది. స్వతంత్ర్యం వచ్చిన తరువాత ఈ ఆయుర్వేదం యునాని సెక్షన్ను ప్రభుత్వం తీసుకొన్నదని మనవిచేస్తాను. ప్రభుత్వము తీసుకొన్న తరువాత అక్కడ ఉండేటటువంటి 48 beds ఆయుర్వేదానికి ఇచ్చారు. Budgetary provision, control, sanction ఇవన్నీ కూడా ప్రత్యేక యునానివాళ్ళకు ఉండిపోయాయి. ఇప్పటికినీ ఈ సమస్య పరిష్కారం కాలేదు. ఆ 48 beds provision మాత్రం యునాని సెక్షన్లో ఉండిపోయింది. ఇటు 48 beds మాత్రం ఆయుర్వేదం సెక్షనులో ఉండిపోయినవి ఇప్పుడు ఆయుర్వేదం section లో. Government of India వారి changed policy వల్లనైతేనేమి, ఆంధ్ర ప్రభుత్వము ఆయుర్వేదాన్ని అభివృద్ధి చేయాలనేటటువంటి ప్రయత్నంవల్ల అయితేనేమి, ఇప్పుడు ఆ bed strength 300 దాకా పెరిగింది. ఇంత ఉన్నప్పుడు ఒక సమస్య ఏమంటే—దీనికి కావలసిన ఒక R. M. O. ను, ఒక lay సెక్రెటరీ, ఒక మాట్రన్ (matron) ను ఈ beds కు వేయవలసిన అవసరం ఉన్నది. ఈ 200 beds allopathy side ఉంటే ఆ డాక్టర్లు ప్రభుత్వాన్ని వివరపోవిన్నరు, staff వెంటనే శాంక్షన్ అయ్యేది. కాని ఆరేండ్లయినా ఏమీ జరగలేదు. ప్రభుత్వం శ్రద్ధ వహించాలని మనవి చేస్తున్నాను. డా॥ మేల్కోటే కమిటీ అని ఉంది. ఆయుర్వేదానికి సిలబస్ ఏ విధంగా ఉండాలో నిర్ణయించాలి. మెటీరియా మెడికా, ఫార్మకాలజీ, కొన్ని సబ్జెక్ట్సు ఆయుర్వేదం కోర్సులో యివ్వాలని ఇక్కడ ఉండే విద్యార్థులు వరంగల్‌లోని ఆయుర్వేద కాలేజీ విద్యార్థులు ఆందోళన చేశారు. డాక్టర్ మేల్కోటె కమిటీ రిపోర్టు యింతవరకు రాలేదు. రేపు రాబోయే సిలబస్ను, ప్రభుత్వం చేయదలచుకొన్న మార్పులను దృష్టిలో పెట్టుకొని 25 మంది స్టూడెంట్సును చేర్చుకోమని ప్రభుత్వం ఆజ్ఞాపించింది. సిలబస్‌ను పబ్లిష్ చేయలేదు. మరి స్టూడెంట్సు ఏమి అప్లికేషన్ పెట్టుకోవాలి? గవర్నమెంటు రేపు నిర్ణయించబోయే సిలబస్‌ను అంగీకరించి చదువుకొంటామని అప్లికేషన్ పెట్టుకోవాలా? తను చదువ వలసిన సిలబస్ యిది అని స్టూడెంట్ తెలుసుకొనవలసిన అవసరం ఉన్నది. మేల్కోటే కమిటీ నిర్ణయాలు త్వరపడి అమలు చేయుట మంచిది కాదని నా అభిప్రాయం. ఆ కమిటీ చాలాపని చేసింది. పెద్దల అభిప్రాయాలు సేకరించింది. అందులో భేదాభిప్రాయంలేదు. అయినప్పటికీ ఆ రిపోర్టును అమలు చేయబోయే ముందు శాసన సభలో discuss చేయుట మంచిదని నా అభిప్రాయం. కేవలం technical aspect of the question కాదు, non - technical aspect of the question ఉన్నది. సంస్థలను నడపడంలో అనేక విషయాలున్నవి. అందువల్ల సమగ్రదృష్టితో ఒక నిర్దుష్టమైన ప్రణాళికను రూపొందించి ప్రభుత్వం ముందంజ వేయగలుగుతుందని అనుకొంటున్నాము.

సిర్పూర్ లో కార్మిక పరిస్థితి గురించి ఉన్నది. నాకు గతములో తెలంగాణా ఉన్న సంబంధమును బట్టి చూస్తే ట్రేడ్ యూనియన్లు చాలా సమాంతరంగా ఉండేవి. ఉద్యమ నాయకత్వంను ఉన్నా లేక పోయినా ప్రభుత్వానికి ఉండాలి ప్రభుత్వంతో సెక్షన్సు, గ్రూప్సు, ఆర్గనైజ్ చేసే ప్రస్తుత దానిని అంతరించినా తీసుకువెళ్ళకపోతే లేబర్ ఉద్యమ స్వభావం మరొక విధంగా ఉంటుందని అను కొంటున్నాను ఆ స్థాయికి తేవడానికి మరి లేబరు మినిస్టరుగారు. ఇతరులు. ఎంతో కృషి చేస్తారని ఆశిస్తున్నాను

ఈ గవర్నరుగారి ప్రసంగంలో శ్రీశైలం ప్రాజెక్టు గురించి ఒక్క మాట కూడ లేదు. గత సంవత్సరం వాతావరణం అంతా అదే. సత్యాగ్రహాలు, ధర్నాలు, దర్బారు మొదలైనవి అన్ని ఆ ప్రాజెక్టు మీదుగా జరిగినవి. ఈ సారి గవర్నరుగారి ప్రసంగంలో ఆ ప్రాజెక్టు వ్యవహారం గురించి ఏమి లేదు. శ్రీశైలం పవర్ ప్రాజెక్టు తోపాటు ఇర్రిగేషన్ ప్రాజెక్టు తీసుకోవాలని, మన కృషి ఆ direction లో జరగాలని కోరుకుంటున్నాము. కాని గవర్నరుగారి స్పీచ్ లో దాని గురించి చెబితే బాగుండేదేమో. ఇప్పటికైనా దాని విషయము కొంత స్పష్టపరిస్తే బాగుంటుందని అనుకొంటున్నాను. Voluntary contr bution, స్మాల్ ఇర్రిగేషన్ విషయం గురించి చాలమంది చెబుతున్నారు. దేశం ఎంత ముందుకుపోయింది అనే విషయం physical targets ను reach చేసిన కారణంగా. దానినిబట్టి నిర్ణయం చేయుట తప్పు అన్నాను. Voluntary cotribution మీద కూడ దేశం progress నిశ్చయం చేసే పరిస్థితిలేదు Voluntary contribution లో coercion, persuasiveness యివన్నీ identify అవుతున్నాయి. అందువల్ల ఇబ్బందిగా ఉన్నది. Voluntary labour ను బట్టి మన దేశం యొక్క progress ను, మనస్తత్వములో వచ్చే మార్పును అంచనా వేస్తే వీల్లేదు. కాని ఎక్కడైనా తమంతట తాము ప్రజలు వచ్చి ప్రభుత్వం దమ్మిడి ఖర్చు పెట్టనక్కరలేదని, కొన్ని పైకము కాలవ త్రవ్వుకుంటాము టెక్నికల్ సిబ్బన్ని యివ్వమని వచ్చి అడిగితే, వారికి కళ్ళుమూసికొని తేలికగా sanction యివ్వవచ్చును. ఒక చిన్న కేసు చెప్పుతాను. కొల్లిపర్రు కెనాల్ కు గుంటూరు జిల్లాలో దానికి కావలసిన డబ్బు పెట్టుకొంటాము, టెక్నికల్ అసిస్టెన్సును శాంక్షన్ యివ్వమని కోరాము. అటువంటి కేసులలో త్వరగా sanction యివ్వవలసిన అవసరం ఉన్నదని చెబుతూ విరమిస్తున్నాను.

**Sri D. Gopala Rao (Jaggampet)*: Sir, while supporting the motion of thanks moved by Sri Harischandra Prasad to the Governor for his Address, I give vent to some of the shortcomings in general that I have noticed and in particular to certain things that have been affecting

my constituency. At the time of the discussion of the budget and the motion of thanks to the Governor, Sir, we give some suggestions, but I do not know whether the notes taken of the discussion take us anywhere because I do not think these notes are passed on to the respective Secretaries so that action could be taken on them. If the notes just go to the concerned Secretaries, I am sure they will certainly give weight to the suggestions made by individual speakers.

(Sri P. Satyanarayana in the Chair.)

Sir, we have been celebrating Vanamahotsavam every year for which Government have been spending huge sums of money but the results are very very poor. I make a suggestion that wherever these trees are planted, the people nearby may be allowed to look after them and a sort of compensation may be given to them so that some interest may be taken by the people for looking after these trees. If the trees are just planted and money spent for this purposes and the local people do not take any interest, it would only be a waste of good money. It is surprising that while everywhere this Vanamahotsavam is being celebrated, this August Assembly has not so far contemplated to celebrate it. At least the hon. Speaker or some of the Ministers or some of the interested members could certainly have planted some samplings in this Assembly and taken interest in the growth of those plants. Everywhere we see the celebrations being made but not in the Assembly where we vote for the celebrations of Vanamahotsavam.

Sri Vavilala Gopalakrishnaiah: Is it in the Assembly or in the Assembly compound ?

Sri D. Gopala Rao: I mean the Assembly compound. I stand corrected.

Coming to Education, it has been the ambition of every villager to have a high school in his village. But we have seen with our own eyes to what extent these high

schools are ill equipped—there are no benches and there are no teachers in many of these schools—and to what extent they could impart education. It is an eye-opener for several of us. The hon. Minister takes pride in saying that so many schools are being opened, but has he seen to what extent they are useful? I have got a constructive suggestion to make. We may have a model high school at one particular spot and we can have a bus for collecting the children from the surrounding areas and leave them again at their houses. Thereby, we would be able to start a model high school for a considerable area and impart very good education to children living within a radius of about 25 miles. The local people are prepared to provide mid-day meals and we can constitute a Committee for managing the school. I am sure this arrangement will be most appreciated by the locality and this would be better than having mushroom high schools, ill-equipped or with no equipment at all, in every village.

It is indeed a great disappointment to members under Eleru system of irrigation that not a line about this Eleru river irrigation or when the project is going to be taken up or at what stage it is has been said in this Governor's address. 7 of the members of the Legislature connected with this project have been, every year at the time of the budget as well as at the time of the address of the Governor and otherwise have been pressing for this project and to this day we do not know at what stage it is. We are told that it will be taken up. I do not know why this step-motherly affection is shown to this scheme, particularly when this was envisaged by no other great person than late Prakasam Pantulu Garu. The disappointment is such that I shall not be surprised if the people will demand that the members under this Eleru scheme will have to resign if this project is not given the weightage.

About the Schedule Tribes we say that a lot of amenities are given to them and that a Tribal Corporation has been formed for them for trade and how best their minor

produce collections can be sold. It is indeed sad for me to say and it is really pitiable that these shandies which happen to be a centre of meeting of several of the villages in the agency areas are without any shelter. People come from 10 to 15 miles distance and are subjected to the weather conditions. The suffering of these people is something miserable and can only be visualised. Even the humanity cannot visualise it.

In the upland areas of East Godavari district especially in Chagalnadu of Rajanagaram firka, people are suffering a lot for drinking water. If the Government cannot provide drinking water for villages, what is it they can provide for. For miles together these people have to go in Summer and it is really pitiable to what extent they are put to the inconvenience. We are taking up so many big projects. If we cannot answer and if we cannot give drinking water to villages, I do not know where these big projects are going to lead us. The discontentment is so much. It is said that deep bore wells are going to be supplied. Every year this demand is made but till now the problem is not solved. Unless difficulties are not solved in this Cagalnadu areas, the difficulties will not be minimised.

*శ్రీ టి. హయగ్రీవాచారి (ధర్మసాగర్): అధ్యక్షా, గవర్నర్ గారు తమ ప్రసంగంలో రాష్ట్ర అభివృద్ధి విషయాలు సూచిస్తూ, భవిష్యత్ ఆశాజనకంగా ఉన్నట్లు పేర్కొన్నారు. మనం ఆశాజనకంగా ఉంటేనే భవిష్యత్‌లో అనేక అభివృద్ధిపనులు చేయుటకు మనకు అవకాశం ఉంటుంది. అయితే ప్రస్తుతం ఎడ్మినిస్ట్రేషన్ ఎంతవరకు చక్కగా ఉన్నదని పరిశీలించవలసి ఉన్నది. మనం అనేక టాక్సులు విధించి మన ఆదాయాన్ని పెంచుకొంటున్నాము. సెంట్రల్ గవర్నమెంట్ కూడ కొంత డబ్బు ఇస్తున్నది. మనము ఆ డబ్బు ఖర్చు పెడుతున్నాము. ఈవిధంగా మనం అనుకొంటే—ప్రారంభంలో కొంత బాగానే ఉండవచ్చు. కాని మనం ఆశాజనకంగా ప్రారంభించింది నిరాశగా అంతం కావటం జరగవచ్చును. మనం అసలు జరుపుతున్న ప్రణాళికలు సక్రమంగా అమలు జరుపబడుతున్నవా? దానివల్ల ప్రజలకు లాభం కలుగుతూ ఉన్నదా? అన్నది మనం ఎప్పటికప్పుడు పరిశీలన చేసుకోవలసి ఉన్నది.

పెద్దపెద్ద పరిశ్రమలు మనరాష్ట్రంలో స్థాపించబడిన తర్వాత కూడా చాలామంది మాట్లాడారు. పెద్దపెద్ద పరిశ్రమలను స్థాపించినట్లైతే రాష్ట్రం అభివృద్ధి అవుతుంది; నిరుద్యోగసమస్య దూరం అవుతుంది అని అన్నారు. ఆ విషయాలనుగురించి నేను తిరిగి చెప్పదలచుకోలేదు. చిన్నచిన్న పరిశ్రమలకోసం లక్షల రూపాయలు ఖర్చుపెడుతున్నాము. ఇండస్ట్రియల్ కో-ఆపరేటివ్ సొసైటీల ద్వారా లక్షల రూపాయలు ఖర్చుపెట్టబడుతున్నవి. తద్వారా అనేకమందికి ఉద్యోగాలు కల్పించటం, రాష్ట్ర సంపదను పెంచటం, ఉత్పత్తి అధికంచేసి ధరలను తగ్గించటం, ఆర్థిక పరిస్థితిని బాగుచేయటం మన ముఖ్యోద్దేశము అయినప్పుడు మనం సహకార సంఘాలకు డబ్బు ఇచ్చిన తర్వాత అవి సరిగా పనిచేస్తున్నాయో లేదో వాటికేసి చూడకుండా ఉంటే ఏమి లాభముంటుంది అన్నది ఒక ముఖ్యమైన ప్రశ్న. ఈనాడు అనేక సహకార సంఘాలు స్థాపించబడుతున్నవి. వ్యవసాయం కూడా సహకార సంఘాలద్వారా చేయించాలని మనము అనుకొంటున్నాము. వీవర్స్ సొసైటీలు స్థాపించబడినవి. వారు ఫెడరేషన్ద్వారా డబ్బు కావాలని గవర్నమెంటును కోరుతున్నారు. కొద్ది రోజులలోనే సహకార వ్యవసాయ సంఘాలుకూడ స్థాపించబడబోతున్నవి. మనం ఎక్కువ టాక్సులువేసి డబ్బు రాబట్టి, (ఇంకా సెంట్రల్ గవర్నమెంటునుండి తీసుకువచ్చి,) వీటికి ఇచ్చినప్పుడు, 50 పర్సెంటు అయినా సరైన రిజల్ట్స్ లేకపోతే, ప్రజలను నిరుత్సాహ పరచి, అసంతృప్తి పరచి టాక్సెస్ వసూలు చేసిన లాభంకూడ లేకుండా పోతుంది. మనం ధనవంతుల దగ్గరనుండి, జమీందార్ల దగ్గరనుండి, ఎక్కువ ఉత్పత్తి చేసేవారి దగ్గర నుండి అధికంగా టాక్సులు వేసి సంపాదిస్తున్న డబ్బు సద్వినియోగం చేయటానికి ప్రయత్నించకుండా, కేవలం కొంతమంది వ్యక్తులను దృష్టిలో పెట్టుకొని కొన్ని సహకార సంఘాలకు డబ్బు ఇవ్వటం—ఒక సహకార సంఘాన్ని ఒక వ్యక్తి నడుపుతున్నాడు గనుక, దానికి లక్ష రూపాయలు ఇచ్చి లెక్కలు చూడకుండా ఉంచటం, దానిని సూపర్ సీడ్ చేయకుండా ఉండటం—వలన మన ఉద్దేశం ఏమాత్రం పూర్తి కాదు. దానివలన మన ఉద్దేశమే విఫలం అవుతుంది. వరంగల్‌లో ఒక చేనేత పారిశ్రామిక సహకార సంఘం ఉంది. అందులో లక్ష రూపాయల డిఫాల్కేషన్ ఉంది అంటున్నారు. దానిని సూపర్ సీడ్ చేసి రెండు సంవత్సరాలు అయినది. దాని లెక్కలు తొందరగా తేల్చి, దానిని సరిచేసి, ఆసొసైటీని మళ్లీ పెట్టాలికదా. దాని విషయంలో ఎం. ఎల్. ఏల నుండి మంత్రిగారిపైన కొంత ఒత్తిడి వస్తుంది. ఈ విధంగా ప్రతివారు ఒక సహకార సంఘంతో సంబంధం పెట్టుకొని ఒత్తిడి తీసుకురావటం మొదలు పెడితే మనం యీ సహకార సంఘాలద్వారా ఎంతవరకు ముందుకు పోతాము ?—అన్నది ప్రభుత్వము తీవ్రంగా ఆలోచించాలి. అందులో, వ్యక్తుల ప్రాముఖ్యత లేకుండా, కేవలం పారిశ్రామికులను దృష్టిలో పెట్టుకొని,

ఉత్పత్తిని దృష్టిలో పెట్టుకొని ఆ సహకార సంఘాలను నడిపితే బాగుంటుంది. వ్యక్తులను దృష్టిలో పెట్టుకొనటం క్షేమంగా ఉండదు. దానివల్ల వ్యక్తులు లాభపడటం జరుగుతుంది. తెలంగాణాలో మద్యనిషేధం లేదు. కొంతమంది నిషేధం కావాలంటున్నారు. కొంతమంది వద్దు అంటున్నారు. దానికొక పద్ధతి ఏర్పాటు చేశారు. ఒక వ్యక్తికి కంట్రాక్టులు ఇవ్వటంలేకన్నా, సహకార పద్ధతిపైన టేపర్స్ సొసైటీకి కంట్రాక్టు ఇస్తే బాగుంటుంది; అనేకమంది టేపర్సుకు లాభం అవుతుంది అని చెప్పటం జరిగింది. ఈ టేపర్స్ సొసైటీలు ఏర్పడి రెండు సంవత్సరాలు అయినది. కాని టేపర్సుకు లాభం జరగకుండా పోయింది. అందులో కొంతమంది పెద్దమనుషులు, పెట్టుబడిదారులు చేరి, దానివల్ల లాభపడినప్పుడు, ఆ సొసైటీని ప్రభుత్వం ఎందుకు నిషేధించదు? టేపర్సుకు లాభం కావాలనే దృష్టితో సంవత్సరానికి దాదాపైదు లక్షల రూపాయలు తగ్గించి టేపర్స్ సొసైటీకి ఆ వ్యవస్థ అప్పగించినపుడు, దానివల్ల టేపర్స్ లాభపడటం అన్నది జరగాలి. కాని దానిలో పెట్టుబడి దారులు చేరి లాభపడటం జరుగుతున్నది.

Tappers లాభపడేది కాకుండా కొంతమంది పెట్టుబడిదారులు లాభపడడం జరుగుతోంది. ఉదాహరణకు వరంగల్‌లో ఒక సొసైటీ ఉన్నది. 3 లక్షల రూపాయలు బకాయి ఉన్నది. మాకు remission యివ్వాలి. మాకు చాల నష్టం వచ్చింది అంటారు. దానికి 3 సంవత్సరాలు average పైన 15 వేల రూపాయలు ప్రతి నెలకు తగ్గించి ఆ సొసైటీకి మాఫ్లా యివ్వడం జరిగింది. వాళ్ళు ఆ tappers దగ్గర నుంచి 15% ఎక్కువగా తీసుకున్నారు. 15% ఎక్కువగా వసూలు చేసినప్పుడు ప్రభుత్వం తగ్గించి యిచ్చిన తరువాత కొన్ని లక్షల రూపాయలు లాభం రావలసిఉన్నది. అది కూడ tappers కు పంచవలసిఉన్నది. 2 సంవత్సరాల నుంచి profits పంచి పెట్టడం పోయి, ప్రతి సంవత్సరము 3 లక్షల రూపాయలు, 4 లక్షల రూపాయలు నష్టం వచ్చినది, ప్రభుత్వం remission యివ్వాలి అని చెపుతూ ఉంటారు. ఇవన్నీ వ్యక్తిగతంగా మంత్రులతో మాట్లాడినప్పుడు నిజమే యిదంతా సక్రమంగా చేయాలి. ఈ విధంగా encourage చేయడం బాగుండదు. సొసైటీవల్ల ప్రజలు లాభపడవలె; tappers కు లాభం కావాలి; అని చెపుతూ ఉంటారు. ఆ వ్యక్తులు వచ్చి represent చేసుకొని ఏదో సాకులు చెపితే ఒప్పుకోవడం జరుగుతోంది. దీనివల్ల ప్రతివారికి కూడ mis-manage చేసి ఎందుకు లాభపడకూడదు అని ఉంటుంది. గ్రామాలలో సొసైటీలు ఏర్పాటు చేసినప్పుడు మనం కూడ ప్రభుత్వానికి ఎగవెట్టినట్లయితే మనకు కూడ లాభం ఉంటుంది. పెద్ద సొసైటీవారు 3 లక్షలు ఎగవెడితే చిన్న సొసైటీవారు 5 వేలో, 7వేలో ప్రభుత్వానికి యివ్వకుండా ఎందుకు లాభపడకూడదనే అభిప్రాయం వస్తుంది.

చిన్నపల్లి సహకార వ్యవస్థను పెంపొందింప చేయాలి. గ్రామసంఘాలు [illegible] చేయాలి. వస్తు పరిశీలన ఏ మాత్రం జాప్యం లేకుండా చేయాలి అనే అభిప్రాయం ఎంతవరకు పూర్తి అవుతుందనేది ఈ దేశ ప్రజలందరు ఎప్పుడు [illegible]. October లోపల auctions అయి పోయాయి. అప్పుడే Tappers' Societies కు [illegible] ఇచ్చిన వారి మంత్రులు పటూ. Chief Minister గారి [illegible] మొదలు పెట్టారు. కొత్త సొసైటీలకు యిప్పుడే [illegible] పాత సొసైటీలు "మాకు remission యివ్వాలి డబ్బులు తగ్గించాలి" అంటున్నారు. మరి ఏ నిర్ణయం తీసుకుంటారో తెలియదు. ఒక ప్రక్కన డబ్బులేదని అంటారు. శ్రీ కాకుళంవారు లక్ష్మీనరసింహం దొరగారు, లక్ష్మన్నగారు మాట్లాడుతూ ఒక బాట వేయమంటే, ఆనకట్ట వేయమంటే డబ్బులేదని అంటారు అని అంటున్నారు. నిజమే ఒక ప్రక్క డబ్బులేదని అంటూ మరొక ప్రక్క 4 లక్షల రూపాయలు 10 లక్షల రూపాయలు ఎవరి సొమ్మో అన్నట్లు దానం చేస్తాం అంటే నిజంగానే న్యాయంగా ఉన్నారా లేదా అని అడగవలసి వస్తుంది. School కావాలంటే, లక్ష రూపాయలలో ఒక చిన్న చెరువు కావాలంటే, డబ్బు లేదని అంటూ వేరొక ప్రక్క కొన్ని లక్షల రూపాయలు ఖర్చు పెడతామని అంటే అది ఏ మాత్రం తగిన పని కాదు. ఆ విషయంలో ప్రభుత్వం పునరాలోచించి తమ యొక్క పద్ధతులు సక్రమంగా ఉన్నాయని అనిపించుకోవాలంటే ప్రొహిబిషన్ పాలసీ సక్రమంగా ఉండి ప్రజామోదం పొందాలంటే ఆ విషయాలలో చాల జాగ్రత్త వహించాలని నేను మనవి చేస్తున్నాను.

ఈ మధ్యన ఉచిత విద్య కావాలని విద్యా మంత్రిగారు చాలసార్లు చెప్పారు. Middle School, High School వరకు ఉచిత విద్య మన పిల్లలకు చెప్పించాలని అనుకుంటూ, రెండవ ప్రక్క 6వ క్లాసు నుంచి 8వ క్లాసు వరకు 10½ రూపాయలు పిల్లవాళ్ళ నుంచి అదనంగా fees వసూలు చేస్తున్నారు. ఇది యింత వరకు తెలంగాణాలో లేదు. నేను మంత్రిగారిని అడిగితే ఆంధ్రలో ఉన్నదేమో ఆ ప్రకారం వసూలు చేస్తున్నారు అని అన్నారు. మంత్రిగారికి తెలియకుండా Director గారు చేస్తే చేయవచ్చు మంత్రిగారు నాకేమి తెలియదు Director గారిని కనుక్కోమన్నారు. ఇది కూడ policy matter అనుకుంటాను. Middle School పిల్లలకు ఉచిత భోజనం పెట్టాలి అంటున్నాం. Hostels పెడుతున్నాం, పుస్తకాలు మొదలైన వాటికి డబ్బు యివ్వాలి అనుకుంటున్నాం. ఒక్క పైసా కూడ వాళ్ళ దగ్గర నుంచి తీసుకోకుండా హరిజనులందరికీ విద్యా బోధన చేయాలి అనుకుంటున్నాము. Backward class వారికి కూడ చాల వరకు డబ్బు యివ్వాలి అనుకుంటు యింకో ప్రక్కన 10½ రూపాయలు పెడితే

admission ఉంటుంది లేకపోతే లేదు. అని అంటున్నారు. వరంగలులో అనేకమంది ఉపాధ్యాయులు "ఈ విధంగా ఉన్నది. పిల్లలు యివ్వలేక పోతున్నారు. ఏమి చేయాలి" అని అంటున్నారు. ఒక ప్రక్కన ఉచిత విద్య యిస్తున్నాం, midday meals యివ్వబోతున్నాం, hosties పెట్టబోతున్నాం అని పెద్ద మాటలు చెపుతూ యింకో ప్రక్కన 10½ రూపాయలు చెల్లిస్తేనే admission ఉంటుంది లేక పోతే లేదు అనే పద్ధతి ఏ మాత్రం కూడ తగినది కాదు. ఒకవేళ ఈ విషయం విద్యా మంత్రిగారికి తెలియకపోతే తెలుసుకుని వెంటనే ఆపు చేయమని వారితో మనవి చేస్తున్నాను.

Regional Engineering College గురించి Regional Committee లో కూడ మాట్లాడడం జరిగింది. 125 సీట్లు ఆంధ్ర రాష్ట్రానికి ఉన్నప్పుడు తెలంగాణాకు కొన్ని సీట్లు ఎక్కువ పెంచాలి. వరంగల్‌లో Central Engineering College ఉన్నప్పటికీ Regional Engineering College ఉంటే బాగుంటుందని కొన్ని పరిస్థితులలో కొన్ని కారణాల వల్ల అడగడం, ప్రభుత్వం వారు ఒప్పుకోవడం అది ఏర్పాటు చేయడం జరిగింది. ప్రత్యేకంగా తిరుపతిలో పెట్టే Engineering College వరంగల్‌కు వచ్చినట్లయితే ఈ seats అన్నీ తెలంగాణాకు వచ్చేవే. ఈ పరిస్థితులలో వరంగల్‌లో Engineering College స్థాపించుకు టున్నప్పుడు తెలంగాణాకు కొన్ని సీట్లు ఎక్కువ చేయాలని ఒక resolution Regional Committee లో ఆమోదించడం జరిగింది. More seats అనండి బాగుంటుంది అని చెప్పారు. కాని యింత వరకు ఒక్క సీటు కూడ పెంచలేము. తిరుపతిలో దీనిని compensate చేస్తూ Engineering College పెట్టినప్పుడు కనీసం 30 సీట్లు అయినా పెంచినట్లయితే కొంత తృప్తిగా ఉండేదేమోనని నేను యిదివరకు మనవి చేశాను. మళ్లీ యిప్పుడు కూడ మనవి చేస్తూ ముగిస్తున్నాను.

*శ్రీ ఎస్. వి. కె. ప్రసాద్ (చెన్నూరు): అధ్యక్షా, గవర్నరుగారి ప్రసంగంలో పరిపాలన వికేంద్రీకరణ, పంచాయతీరాజ్యం, వాటి స్థాపనగురించి చాల వివరంగా చెప్పారు. చాల గొప్ప విజయం సాధించామని చెప్పారు. అయితే అది కాగితాలమీద చాల చక్కగా ఉన్నట్లు కన్పించవచ్చుగాని, ఆచరణలో ఏవిధంగా జరుగుతోందో opposition party వారే కాక కాంగ్రెసుపార్టీవారు కూడ కొన్ని విషయాలు చెప్పారు. కాంగ్రెసు సభ్యులు మాట్లాడుతూ, అధికారం వికేంద్రీకరణగాకుండా B. D. Os ద్వారా, జిల్లా పరిషత్ కార్యదర్శి ద్వారా Development Commissioner వారి చేతులలో అధికార కేంద్రీకరణ క్రమముగా ఏ విధంగా తయారైందో ఆ విషయాలన్నీ చెప్పారు. రాజకీయంగా

చూస్తే అధికార పార్టీయొక్క, అధికార గ్రూపుయొక్క సభ్యులతో ఈ అధికారాన్ని కేంద్రీకరింపబడి ప్రజలయొక్క ఆశయాలకు విరుద్ధంగా ప్రభుత్వానికి ఆశయాలకు విరుద్ధంగా జరుగుతోంది అని అనేకమంది సభ్యులు అనేక ఉదాహరణలతో చెప్పారు. నా నియోజకవర్గంలో కొడకండ్ల పంచాయతి సమితిలో అనేక ఘటనలు జరిగినాయి. ఆ కొడకండ్ల పంచాయతీ సమితికి ఇటీవలనే ఎన్నికలు జరిపేయకుండా అధికార వికేంద్రీకరణ లక్ష్యం అన్యాయమని అని చెప్పినప్పటికి అప్పుడు ఎన్నికద్వారా కాంగ్రెసు అభ్యర్థి ఒక్కఓటు majority తో గెలుపొందాడు. Standing Committee ఎన్నికలలో కాంగ్రెసు అభ్యర్థులు గెలుపొందకుండా అపోజిషన్ వర్కులే majority తో గెలుపొందడం జరిగింది. పంచాయతి ప్రెసిడెంట్ కాంగ్రెసు అభ్యర్థి కనుక సమావేశాన్ని వాయిదా వేయడంకోసం ప్రయత్నించేయడం, అది సాగకపోవడం, తమ పార్టీ అధికారంలో ఉన్నదని ఆయన ప్రభుత్వానికి తెలియజేస్తే అప్పటినుంచి Standing Committees ను function కాకుండా నిలిపివుంచి గత 14 వ తారీఖున ప్రభుత్వం ఎన్నికలను రద్దుచేసినది. 4,5 నెలలు సమితిలో ఏమి పనులూ జరుగకుండా నిరుపయోగంగా ఉంచి, లక్షలకొలది డబ్బు అధికారులకు జీతాలు యిస్తూ వాళ్ళచేత పనిచేయించకుండా. Standing committees పని చేయకుండా—Standing Committees పని చేయకపోతే సమితులు పనిచేయవు అనేది అందరికీతెలుసు—నిరుపయోగంగా ఉంచి 14 వ తారీఖున ప్రభుత్వం ఆ ఎన్నికలను ఒక్క కలంపోటుతో రద్దు చేసినది. ఎందుకని? అక్కడ అధ్యక్షుడు వెళ్ళిపోతూంటే ఉపాధ్యక్షుడు వుండి ఎన్నికలు జరిపాడు. రికార్డు వున్నది. నేనువెళ్ళి కొంతమంది సెక్రటరీస్‌తోకూడా మాట్లాడాను. అక్కడ అన్నింటికి విరుద్ధంగా ప్రవర్తించడం జరిగింది. చివరకు లాడిపార్టుమెంటు ఇచ్చిన సలహాకుకూడా విరుద్ధంగాచేస్తున్నట్లు తెలుస్తున్నది. తమయొక్క పంచాయతీసమితి అధ్యక్షునికి అనుకూలంగా స్టాండింగ్ కమిటీలన్నీ రాలేదని వాటిని రద్దుచేశారు. ఆ సమస్యపై హైకోర్టు యిచ్చిన నిర్ణయాలు కూడ వున్నవి.

ఎక్సైజు కుటీర పరిశ్రమల మంత్రి (శ్రీ కె. లక్ష్మణ్ బాపూజీ): ఏ పంచాయతీ?

శ్రీ యస్. వి. కె. ప్రసాద్: వరంగల్లుజిల్లా, జనగాం తాలూకాలోని కొడకళ్ళ పంచాయతీ. ప్రజలచేత ఎన్నుకొనబడిన పంచాయతీసమితిలోనుంచి స్టాండింగ్ కమిటీల ఎన్నికలు రద్దుచేశారు. ఆ ప్రోత్సాహముతో అక్కడ పంచాయతీసమితి అధ్యక్షుడు యింకొక అడుగుముందుకు వేశారు. మొన్న ఒకటవ తారీఖునుండి అక్కడ కొత్త పంచాయతీ బోర్డులయొక్క ఎన్నికలు జరగవలసి వుండెను. అవి వాయిదావేసినట్లుగా తెలుస్తున్నది. అయితే యింకా పత్రికలలో రాలేదు. అక్కడవున్న అధ్యక్షుడు 1952-53 లలో ఎన్నుకొనబడినాడు. అప్పుడు

మరల ఎన్నికలు జరిగితే తాము ఎన్నుకోబడే అవకాశంలేదని తెలిసి, అక్కడ చుట్టుప్రక్కలవుండే భూస్వాములందరూ కలిసి ఎట్లానయినాసరే అక్కడ కమ్యూనిస్టుపార్టీ అభ్యర్థి నిలబడకుండాచేయుటకు సర్వప్రయత్నాలూ చేశారు. అక్కడవుండే కార్యకర్తలను, ప్రజలను లొంగదీయడానికి సర్వ ప్రయత్నాలూ చేశారు. ఈ నెల 11, 12 తేదీలలో అటువంటి ప్రయత్నాలు ఎక్కువగా అక్కడ జరిగినవి. అవన్నీ నిష్ప్రయోజనమని తెలిసిన తరవాత ఆ ప్రాంతంలో భయభ్రాంతులు కలుగజేసే ఉద్దేశంతో అక్కడి సమితి అధ్యక్షుడు తన స్వగ్రామమైన అవుతాపురం ప్రక్కనే వున్న నాంచాపురం గ్రామంలోని ఒక కమ్యూనిస్టు కార్యకర్తను హత్యచేయించినట్లు తెలిసింది. ఆ వార్త పత్రికలలోకూడ వచ్చింది. దానినిగురించి విచారణకూడ జరిగింది. ఆ విచారణ సందర్భంలో జరిగిన విషయాలను తమకు మనవిజేస్తున్నాను. అతను చచ్చిపోయినాడన్న వార్త యివ్వగానే అక్కడవుండే పోలీసు అధికార్లు వెంటనే రాలేదు. అది ముందాపురం పోలీసు స్టేషన్. వార్తతెలిపితే పోలీసు ఇనస్పెక్టర్ వెంటనే ఆ ప్రదేశమునకు రాకుండా, దారిలో, పంచాయితీ సమితి అధ్యక్షుని ఊరిలో ఆ రాత్రి వుండి, తెల్లవారి తెల్లారి 9 గంటలకు అక్కడికి రావడం జరిగింది. ఇటువంటి సంఘటనలు అక్కడ జరుగుతున్నవి. చివరకు, శవాన్ని చాలా ఆలస్యంగా శవపరీక్షకు పంపారు. అతనిని కట్టెలతో కొట్టి చంపితే, శవ పరీక్షలో డాక్టరు సహజంగానే చచ్చిపోయినట్లు రిపోర్టు యిచ్చాడు. జనానికి చాలా ఆశ్చర్యము కలుగజేసింది యీ రిపోర్టు. శవం చెడు పరిస్థితికి రావడంవలన చివరికి దానిని స్వగ్రామమునకు తీసుకుపోయి దహనం చేసే పరిస్థితిలేక, వరంగల్లులోని గాంధీ హాస్పిటల్ ప్రక్కన పాతిపెట్టారు. దానిని తిరిగి పరీక్షచేయవలయునంటే యిక్కడ ఐ. జీ. మంది పోలీసు సూపరింటెండెంట్‌గారు, వాళ్ళు తీసి చూపించారు.

మిస్టర్ స్పీకర్ : ఇప్పుడు ఆ కేసు కోర్టులో దాఖలు అయిందా ?

శ్రీ యస్. వి. కె. ప్రసాద్ : కోర్టులో దాఖలు కాలేదు. అయినా, నేను ఆ కేసుయొక్క మెరిట్స్‌లోనికిపోవడంలేదు ఫాక్ట్సు చెబుతున్నాను. మళ్ళీ ఆ శవాన్ని పరీక్షచేశారు. అప్పటికే శరీరం శిధిలమైపోయింది. బోన్సు పెరగలేదుతప్ప అంతా కుళ్ళిపోయింది. అందువలన ప్రధానభాగాలు పరిశీలించి తెలుసుకొనడానికి అవకాశంలేదు. అందువలన మేము ఏ కారణమువలన చనిపోయిందీ చెప్పలేము అన్నారు. అధ్యక్షా, నేనీ విషయాలు ఎందుకు చెబుతున్నానంటే, ఒక కాంగ్రెసు సభ్యుడు జనగాం తాలూకాలో గందరగోళం జరుగుతున్నది సి. ఐ. డి. ఎంక్వైరీ జరపమన్నారు. అందుకు నాకు అభ్యంతరములేదు. సి. ఐ. డి. ఎంక్వైరీ జరిపించండి. ఇక్కడ హత్య ఏవిధంగా జరిగిందనే సమస్యకాదు. అసలు శవపరీక్ష ఏవిధంగా జరిగింది ? పంచనామా ఏ విధంగా జరిగింది ? యీ విషయాలను

ప్రభుత్వం ఆలోచించాలి. ఒక గ్రామ పంచాయతీ ఎన్నికలలో [illegible] హత్య జరిగిందనే విషయం మరచిపోకూడదు. తెలంగాణాలో ప్రసిద్ధి గాంచిన రామచంద్రారెడ్డిగారిలాంటి పెద్దపెద్ద వారు, [illegible] అరికట్టకపోతే ముందు ముందు ఎటువంటి దుష్పరిణామాలు ఏర్పడతాయో చెప్ప లేము. వీటిని అరికట్టవలసినదిగా ప్రభుత్వమును కోరుచున్నాను.

రాష్ట్రములో శాంతి భద్రతలు చక్కగా కాపాడబడుతున్నవని గవర్నరుగారు తమ ప్రసంగములో చెప్పారు. మా నియోజకవర్గములోని [illegible] పరిస్థితులు ఏవిధంగా వున్నదీ అర్థమవుతుంది. అక్కడ లా అండ్ ఆర్డర్ అనేది ప్రభుత్వ ముచే గాక దేశముఖ్ గారిచే అమలు జరుపబడుతున్నది. అక్కడ ఒక పోలీస్ స్టేషన్ ఉంది. ఆ స్టేషన్‌లోని పోలీసు సబ్-ఇన్‌స్పెక్టర్, ముఖ్యమైనవారంతా ఆ దేశ్‌ముఖ్ గారి కూలీలలాగా వ్యవహరిస్తారు. ఈ వ్యవహారం చాలా కాలము నుండి జరుగుతున్నది. అనేకసార్లు ప్రభుత్వదృష్టికి తెచ్చాము. ఆ ప్రాంతములో ఏమి జరిగినా దేశముఖ్ గారు చెబితేగాని పోలీసులు వెళ్ళరు. లక్ష్మీనారాయణపురం అనే గ్రామంలోనే పంచాయితీ బోర్డులోకి అందరూ ఆ దేశ్‌ముఖ్ గారి మనుష్యులే వచ్చారు. ఒక్క మనిషిమాత్రం ఆయనకు వ్యతిరేకంగా నెగ్గాడు. అందుకుగాను అతన్ని బాధించి, అతని యిల్లు దోపిడీచేసి, నానా యాతనలకు గురిచేశారు. ఆ విషయం హోంశాఖామాత్యులవరకు వచ్చినది. కాని, ప్రభుత్వం తగినచర్య తీసుకోలేదు. చివరకు అతన్ని లొంగదీసి, తనకాళ్ళపై పడితేనేగాని ఆయన ఊరుకో లేదు. ఈ విధముగా అనేక విషయములు జరుగుచున్నవి. ఒకరి యింట్లోని భార్యా భర్తల తగాదాలలో కలుగజేసుకోవడం, రామచంద్రారెడ్డి అనే ఆసామీ ధాన్యాన్ని అమ్ముకోవడానికి వెడుతుంటే పోలీసులను పంపించి పోయే బళ్ళను వెనక్కు లాక్కువచ్చి వశపరచుకోవడం యీ విధంగా చాలా కాలంనుంచి జరుగుతున్నది. పోలీసు స్టేషన్‌ను తీసివేయమని మేము చాలాసార్లు కోరుతూవచ్చాము. ఆయ నకు చాలా చరిత్ర ఉంది. 1943–44 సంవత్సరంలో నైజాము ప్రభుత్వములో వారిని నల్లగొండ జిల్లానుండి బహిష్కరించారు. కాని ఆయనవలన యిటువంటి సంఘటనలు చాలా జరుగుతున్నవి. కనుక ప్రభుత్వం యిప్పటికైనా వాటిని అరికట్టుటకు వెంటనే చర్యలు తీసుకొనవలయునని. వెంటనే అక్కడ పోలీసు స్టేషన్‌ను ఎత్తివేయవలయునని కోరుతున్నాను.

ప్రభుత్వం పక్షపాతవైఖరితో వ్యవహరిస్తున్నది. దీనిని తెలుసుకోవలయు నన్న వరంగల్లు టౌన్ సొసైటీ చాలా చక్కని ఉదాహరణ. ఆ సొసైటీని ఎవరు నడుపుతున్నారు? పారిశ్రామికులు నడుపుతున్నారా? వరంగల్లు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, ఒక యం. ఎల్. ఎ. గారు—వారి పేరు నేను యిక్కడ చెప్పనక్కర

శ్రీ కృష్ణమూర్తి (సంగారెడ్డి-జనరల్) అధ్యక్షా, ఈ సభాసమావేశములో గౌరవనీయ గవర్నరుగారు ప్రసంగించినందుకు వారికి నా కృతజ్ఞతలర్పిస్తున్నాను. ఇప్పుడు, రెండు మూడు ముఖ్యవిషయములను మనవిచేస్తున్నాను. [illegible] యీనాడు ప్రశ్నల సందర్భములో విపులముగా మాట్లాడడం జరిగింది. [illegible] భూముల పంపిణీ విధానంలో ప్రభుత్వం అవలంబిస్తున్న మార్గం [illegible] న్యాయానికి కూడ విరుద్ధమైనదని నేను మనవి చేస్తున్నాను. ([illegible]) ఈ విషయంలో నాకు స్వయంగా చాల అనుభవమున్నది. నేను, [illegible] సోషల్ వెల్‌ఫేర్ ఆఫీసరు, తాలూకాకు సంబంధించిన తహశీల్దారు, డివిజనల్ ఆఫీసరు కూడ వెళ్ళి పందలాడి గ్రామాలలోని భూములను చూచినాము. ప్రతి స్థలంలోను కూడ 4 గజాలు, 6 గజాలు, గుంతలు ఉన్నాయి. చాల స్థలాలలో చెట్లు ఉన్నాయి. అటువంటి, సేద్యానికి ఏ మాత్రముకూడ వీలులేని భూములను అక్కడున్న రైతులు తీసుకొని, తమ చెమటను ధారపోసి సాగులోనికి తెచ్చారు, వారు 10, 15 సంవత్సరములు కష్టపడినారు. ఈనాడు రైతులకు న్యాయం చేస్తామని ప్రభుత్వం చెబుతున్నది. కాని, మొదట ఆ రైతులనుంచి ఆ భూములను తీసుకొని, తరువాత ఇస్తాము అనడం శోచనీయమైనటువంటిది. ఎంత భూమి ఇవ్వదలచుకొన్నారో, అంతవరకు అట్టిపెట్టి, మిగతాభూమి తీసుకొంటామంటే కొంతవరకు ఆలోచించవచ్చు కాని మొత్తంగా, భూమినుంచి వెళ్ళగొట్టడం న్యాయంకాదు. సేద్యం చేసేవారిపై జుల్మానాలు, తావానులు వేయడమనేది న్యాయానికి విరుద్ధమని మనవిచేస్తున్నాను.

10, 15 సంవత్సరాలనుంచి ప్రభుత్వోద్యోగాలలోనున్నవారిని యీనాడు టెంపరరీ అనే పేరుతో తీసేయడం జరుగుతున్నది. టెంపరరీగా చాలమందివున్నారు. రేపటి దినముతో కొందరి ఉద్యోగము సమాప్తమవుతున్నది. దీనిని ఉదాహరణగా తీసుకొని, ప్రభుత్వానికి మనవిచేస్తాను. పటాన్‌చెరువులో రూరల్ డెవలప్‌మెంటు డిపార్టుమెంటు ఉన్నది. ఆ శాఖ, కోళ్లు, వ్యవసాయం మున్నగువాటిని గురించి ప్రచారం చేస్తుంది. ఆ పని ఇప్పుడు కో-ఆపరేటివ్సుకు ఇవ్వబడ్డది. ఆ డిపార్టుమెంటు 2, 3 మాసాల క్రిందటనే ఏనిమల్ హజ్‌బెండరీ డిపార్టుమెంటు స్వాధీనం చేశారు. స్వాధీనం కావడంతోనే, ఆ డిపార్టుమెంటువారు 18 మంది ఉద్యోగులకు 30 జూన్‌తో మీ ఉద్యోగములు సమాప్తమవుతున్నవి, వెళ్ళిపోవలసినది అని టెర్మినేషన్ నోటీసులు ఇచ్చారు. 25, 28 సంవత్సరాలనుంచి వారు సివిల్‌సర్వీసు రూల్సుకు పూర్తిగా అనుగుణంగా, వాటికి లోబడి పనిచేస్తున్నారు. ఈనాడు, వారిని టెంపరరీయే గనుక తీసేస్తామనడం ఏమి న్యాయం? దీనిని బట్టి ప్రభుత్వం ఎంత అనాలోచితంగా ప్రవర్తిస్తున్నదో స్పష్టంగా తెలుస్తోంది. టెంపరరీగా 28 సంవత్సరములున్నారంటే ఇక దీనిని గురించి విచారించాలో, నవ్వాలో అర్థంకాకుండా వున్నది.

మిస్టర్ స్పీకర్ :— తమరు ఆవైపున ఉన్నారు కనుక నవ్వారో. విచారించాలో తరువాత తేల్చుకోవాలి. ప్రాధాన్యం నీతి, న్యాయం లేకుండా ఉన్నది అనగానే ప్రతిపక్షంవారు చప్పట్లు కొట్టినారు. ....

శ్రీ కృష్ణమాచారి :— ఈ నాయుడు చెప్పింది. కాని, యానాదు నిజంగా యానాదుల పరిస్థితి దారుణంగా వ్యక్తమవుతున్నది. యానాదుల భూములు దస్తుగర్దా చేశారు. ఆ మూలంగా వారికి ప్రభుత్వం నుంచి అప్పులుగాని, బ్యాంకులనుంచి ఋణాలుగాని తీసుకోడానికి అవకాశం లేదు వారి భూములు పట్టాలుగావు. యానాదులు మంచిగా లేవు.

గవర్నరుగారి ఉపన్యాసంలో మంజీరా నుంచి హైదరాబాదు, సికిందరాబాదులకు నీటి వసతి కల్పించుటకు ప్రయత్నిస్తున్నామని సెలవిచ్చారు మేము ప్రతీక్షించి చూస్తున్నాము. కాని, ఇంతవరకు ఏమీలేదు సంగారెడ్డి జిల్లా కేంద్రములో నీటి వసతికి చాల కష్టంగా నున్నది. సాధ్యమైనంతవరకు తొందరలో సంగారెడ్డికి నీరు ఇస్తూ హైదరాబాదుకు తెచ్చే ప్రయత్నం చేయాలని ప్రభుత్వమును కోరుతున్నాను.

పరిశ్రమల విషయంలో చాల అవకతవకలు కనబడుతున్నాయి. ఒక ఆశాజ్యోతి మాత్రము ఉన్నది. ఈ మంత్రిగారు పరిశ్రమలనభివృద్ధి చేయుటకు సర్వవిధముల ప్రయత్నం చేస్తున్నారు. ఇది, అందరుకూడ సంతోషించవలసిన విషయం. నేను, యీ సందర్భంలో మంత్రిగారికి ఒక విషయం మనవి చేస్తున్నాను. ఖాదీ మరియు పరిశ్రమల బోర్డులో అన్ని జిల్లాలవారికి తగు ప్రాతినిధ్యము లేదు. ప్రాతినిధ్యం ఉండకపోతే ఆ బోర్డు సక్రమంగా నడవటం కష్టం. మంత్రిగారు పరిశ్రమల నభివృద్ధిచేయాలని దృఢ సంకల్పులై ఉన్నారు. వారు యీ విషయాన్నికూడ ఆలోచించాలని కోరుతున్నాను.

విద్య విషయంలో ఒకటి చెప్పదలచుకున్నాను. స్కాలర్‌షిప్పులు కేవలం షెడ్యూల్డు కులాలకు, బాక్వర్డు క్లాసులకు మాత్రమే ఇవ్వబడుతున్నాయి. వారికి ఇవ్వవలసిందే; కాదు అనను. ఫార్వర్డు క్లాసులలో కూడ పేదవారుగ వుండేవారికి అట్టి సౌకర్యాలు ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. స్త్రీ విద్య విషయంలో మనం చాలా బ్యాక్వర్డుగా ఉన్నాము. షెడ్యూల్డు బ్యాక్వర్డు తరగతులకు ఏ సౌకర్యాలు లభిస్తున్నాయో, అటువంటివే స్త్రీలకుకూడా ఇవ్వాలి. అప్పుడే జనసంఖ్యలో సగంగా ఉంటున్న స్త్రీ జనాభాను ముందుకు తెచ్చిన వారము అవుతాము. ఇంకా ఎన్నో విషయాలున్నా సమయం లేనందున తమ సెలవుతో ముగిస్తున్నాను.

*శ్రీ బసవమానయ్య (ఆందోల్) :— అధ్యక్షా, శ్రీ భీమసేన్ సచారుగారి ప్రసంగంలో ప్రయోగించిన పదజాలం పాత సరుకుకు క్రొత్త పూతగా

ఉంది. ప్రస్తుతపు శాసనసభలు కొనసాగించినట్లు పరిపాలనలో తమ బాధ్యతను చూపించారు. ఆంధ్ర ప్రదేశ్ లోని శాంతి భద్రతలను గురించి వారు చెప్పారు. హత్యలు దగ్గరాలు ఏ విధంగా జరుగుతున్నాయో సంపూర్ణంగా చెప్పారు. ఈ విషయమై ఒక్క ఉదాహరణమాత్రమే చెప్పదలచినాను. కోహిరు లో జరిగిన దుర్ఘటన. సాయంత్రం 8 గంటలకు రైలు ప్రయాణీకుల పై, దే 80 మందిని గాయపరచి రాత్రి 8 గంటల నుండి 9 గంటలవరకు దాడి చేసి...

మిస్టర్ స్పీకర్ :— ఈ విషయం ఇప్పుడు కోర్టులో ఉందా, లేదా?

శ్రీ బసవ మానయ్య : నాకు తెలియదు.

మిస్టర్ స్పీకర్ : తెలియకపోతే మాట్లాడకండి.

శ్రీ బసవ మానయ్య : పరిపాలనా సంస్కరణలను గురించి వివరించారు. అయితే లంచగొండితనం ఆపడానికి ఏమి ప్రయత్నం చేసారో, ఎన్ని కేసులు పెట్టారో, ఇందులో లేదు. లంచగొండి తనం పనికలు పెరిగిపోయింది. మైనరు డిపార్టుమెంటు అసిస్టెంటు డైరెక్టరుగారు కొన్ని లక్షల రూపాయలను కాజేయుట విషయమై రెండు సంవత్సరాల క్రితం ఫొటోలయుక్తంగా ముఖ్యమంత్రిగారికి అందించాను. దానిని ఏమి చేసారో తెలియదు. చెరువు బాగుచేయడానికి కాగితం ఇస్తే ఆరు నెలలకు తహసీల్దారుకు వెడుతుంది. సంవత్సరం పొడుగునా ఆందోల తాలూకాలో నాలుగు చెరువులు బాగు చేసారంటే ఎంత ముందుకు వస్తున్నామో ఆలోచించండి. ఇది వ్యవసాయిక దేశం. గోరక్షణ జరిగినప్పుడే సంపూర్ణ స్వాతంత్ర్యం సిద్ధించినట్లు అని మహాత్మాగాంధీగారు నొక్కి చెప్పారు. రాష్ట్రంలో గోహత్యను నిషేధిస్తూ ఇంతవరకు ఎట్టి చట్టమూ లేదు. ఎంతో మంది ఉపవాస దీక్షలుకూడా జరిపారు. ఎన్ని సంవత్సరాలుగానో సెలక్టు కమిటీలో ఉంటున్నాయి. ఇది అంతా కసాయి విధానంగా దయాదాక్షిణ్యాలు లేకుండా ఉంది. ఎంతోమంది కార్యకర్తలు, ప్రజలు కోరుతున్నారు. తెలంగాణాకు సంబంధించిన శాసనసభ్యులు కోరు తున్నారు. మద్యపాన నిషేధాన్ని ప్రభుత్వం ఇక్కడ అమలు చేయడంలేదు. ఇది చాలా అవసరం. దానిని తొందరగా తీసుకురావలసి ఉంది. భూసంస్కరణలు తీసుకు వచ్చి రైతులకు, కవులుదారులకు లాభం కలుగజేస్తామని చెప్పి ఎన్నో సంవత్సరాలు ఆలస్యం చేసి చివరకు భూకామందులు తమ ఇష్ట ప్రకారం చేసుకొనిన తరువాత ఇప్పుడు ఎనిమిది భాగాలుగా భూములను విడదీసి, మినహాయింపులు పెట్టి, కనకు భూమి దొరుకుతుందో, లేదో అనే పద్ధతిలో బిల్లు తీసుకువచ్చారు. ఆంధ్రప్రదేశ్ లో పెద్ద పరిశ్రమ ఏదైనా ఉన్నదా అంటే—మన్న. ఒక వేళ ఏ చారీ పరిశ్రమ అయినా కేంద్రంనుంచి దక్షిణానికి వచ్చినా అది మద్రాసుకు పోతుంది, కాని ఆంధ్రప్రదేశ్ కు

రాదు. నూతన పత్రికలో ప్రాధాన్యానికి ప్రయోజనం కలుగుతుంది. సంయుక్త మహారాష్ట్ర ఉద్యమం ద్వారా వారు కేంద్ర ప్రభుత్వాన్ని హడలగొట్టి, ఐక్య సాహసాలతో ప్రతిపత్తి తీసుకురావడమే కారణం. కేంద్రం మాటలలోను, అహింసా తత్వం తోను వినే స్థితిలో లేదు కనుక గట్టి ప్రయత్నం జరిగితేనే వింటుంది. తెలంగాణాకు సంబంధించిన దేవనూరు ప్రాజెక్టును కేంద్రం శాంక్షన్ చేసినా రాష్ట్ర ప్రభుత్వం ఇంతవరకు చేయలేదు. ఇది తెలంగాణాకు ఉన్న ఒక్క ప్రాజెక్ట్.

పంచాయతీ సమితులను గురించి చెప్పాలంటే మా సమితికి సంబంధించిన దేవజా రెడ్డిగారు 90 వేల రూపాయిలకు కమిటీని అడుగకుండానే సామాను కొన్నారు. పశువుల డాక్టరు శ్రీ పీటర్సన్ జోగిపేట జాతరలో disturb చేసి బజారులో అగౌరవం చేసి అవినీతిగా ప్రవర్తించాడు వారిని ఏమి చేసారు? టవున్ కమిటీకి సంబంధించిన క్లర్కు 10 వేల రూపాయిలు తీసుకుని వెళ్ళిపోయాడు, రెండు, మూడు సంవత్సరాలైనది. వారిమీద వారంటు లేదు; అడగడంలేదు; పట్టుకోవడం లేదు మా ప్రాంతంలో 10 మంది టీచర్లను అపాయింట్ చేస్తే ఎనిమిదవనాడు డి. ఇ. వో. మంచి టెర్మినేట్ చేస్తూ ఆర్డర్లు వచ్చాయి. ఈవిధంగా ఉంది పంచాయతీ పాలన. ఆర్థిక పరిస్థితి చూస్తే పన్నుల భారంవల్ల రోజురోజుకు పరిస్థితి కష్టంగా అవుతున్నది. ఏమైనా సౌకర్యాలు వస్తున్నాయా అంటే ఖర్చులో 50% ప్రభుత్వోద్యోగులకు కంట్రాక్టర్లకు ఖర్చు అవుతోంది. వాస్తవంగా ఖర్చు అవడంలేదు. నిర్బంధ విద్యవిషయమై ఇంకా ఆలోచిస్తున్నారు. మనదేశంలో స్టూడెంటు ఫీజు ఇతర దేశాలలో కంటె ఎక్కువగా ఉంది. తక్కువగా లేదు. వారికి సౌకర్యాలు ఏమి ఉన్నాయి? పగటి భోజనాల వ్యవస్థవంటిదేమైనా ఉందా? జోగిపేట హాస్టలు ఇంతవరకు తెరువబడలేదు ప్రైమరీ స్కూలుకు ఉపయోగించే బిల్డింగులో హైస్కూలు నడుపుతున్నారు. ఆ తాలూకాలో హైస్కూల్సు open చేయలేదు; ఎన్ని స్కూల్సు ఎక్కువ చేసారో లేదు. బస్సు ప్రయాణాల విషయంలో కార్పొరేషన్ అయిన తరువాత ఎక్కడానికి దిగడానికి అసౌకర్యం, ఇబ్బంది—సర్వ అవలక్షణాలూ వచ్చాయి. 8వ తారీఖున రైల్వే డిపార్టుమెంటులో 'మిర్గం' పూనిననాడు వేలమంది ప్రజలు ప్రయాణానికై థ్రీ కంపార్టుమెంటు డబ్బాలలో దౌర్జన్యంగా ఎక్కినా ఏమి జరగలేదు వైద్య సౌకర్యాల విషయం చూస్తే ప్రైమరీ హెల్తు సెంటర్లలో అసలు డాక్టర్లులేరు. ఆ హెల్తు సెంటరు ఎందుకు? 30 వేల రూపాయిలు గ్రామస్థులనుంచి వసూలుచేసి మెటర్నిటీ వార్డు కట్టిస్తే ఇంతవరకు రెండు సంవత్సరాలైనా స్త్రీ డాక్టరును వేయలేదు. వెనుకబడిన జాతుల ఉద్ధరణ అనేది వర్ణాంతర వివాహాలు జరిగితేనే అవుతుంది. కాకపోతే కాదు.

మిస్టర్ స్పీకర్: మీకు ఒక అమ్మాయి ఉందా?

శ్రీ బసవ మానయ్య: నేను inter-caste, inter-province marriage చేసుకున్నాను.

మిస్టర్ స్పీకర్: కంగ్రాచ్యులేషన్స్.

శ్రీ బసవ మానయ్య: నీటి పారుదల విషయంలో మెదక్ జిల్లాకు సంబంధించి 30 చెరువులను బాగుచేసామని చెప్పడానికి ఎంత సాహసమో తెలియడంలేదు. తాలూకాకు నాలుగా అంటే బాగుచేయడం—[illegible] నెహ్రూగారు ప్రయత్నం చేసి తెస్తూంటే ఎటు పోతున్నామో తెలియదు. ఆహారం విషయంలో మూడు నెలల క్రిందట రు 52 లు బస్తావుంటే ఇప్పుడు రు 64 లు—నెలకు రు 5 లు చొప్పున పెరిగింది.

ఆఖరు అంశం బంజరు భూములు, 1948, 52,54 సం లోపల [illegible] అయితే హరిజనులు సాగుచేసే బంజరు భూములు, సైరాను భూములు పట్టాలు చేయాలని ప్రభుత్వము ఆర్డర్లు యిచ్చినప్పటికీ లంచగొండి అధికారులు ఆ బాధ్యతగా ప్రవర్తించి చేయక కట్టిపెట్టిన వాటిని యీరోజు రంగారెడ్డిగారు, తెలంగాణాకు హామీలు యిచ్చిన మహాపురుషులు అనిపించుకొనేవారు [illegible] తీసివేయడం. ఇప్పుడే కృష్ణమాచారిగారు చెప్పారు—అన్యాయం అనిపిస్తే ప్రభుత్వాంది అనేది. దానినైనా గ్రహించి తక్షణమే పాలసీని మార్చుకోవాలని కోరుతున్నాను.

*శ్రీ యమ్. రంగబాబు (ఇచ్ఛాపురం): అధ్యక్షా, గవర్నరుగారి ప్రసంగంలో తొలుతనే పరిపాలనా సంస్కరణ గురించి చెప్పడం ముదావహం. ఇంతకు ముందు డిబేటులో పెద్దలు చాలమంది చెప్పారు. మనం కాగితాలు పెట్టినప్పుడు మంత్రిగారి దగ్గరనుంచి కూడా సమాధానాలు రాలేదని నాకు తెలిసినంతవరకు నేను కాగితాలు పెట్టడం తక్కువ అనుకోండి—ఇదివరకు ముఖ్యమంత్రి సంజీవరెడ్డిగారు, ప్రస్తుతం ముఖ్యమంత్రి సంజీవయ్యగారు సమాధానాలు యివ్వడం కద్దు. కాని తరువాత లేదు. ఇంక డిపార్టుమెంటు సంగతి చెప్పనక్కరలేదు. సంస్కరణలు రాబోయే ముందు మనం ఏమి చేయాలి? రెండు పద్ధతులు వస్తున్నాయి. టాటెన్‌హాం సిస్టము, గవర్నమెంటు ఆఫ్ ఇండియా డిస్పోజలు. ఈ రెండింటిని ఒకే విధముగా సాధించి జరుగవలసినది ఏమంటే కాగితం పెట్టిన దానికి దర్యాప్తు ఉండాలి. పెట్టిన వాటికి కొంతకాలంలో సమాధానం రావాలి. ఆ పరిమితికి రెడ్ టేపిజం కాలంలో తగ్గించాలి. పూర్వం హైదరాబాదు సంస్థానంలో అద్దిల్లా డిస్పోజలు అని ఉండేది. అద్దిల్లా డిస్పోజలు అంటే కాగితం కనిపించదు. దానికి ఏమాత్రం అవకాశం లేకుండా మన వ్యవహారం సాగించుకుని ప్రభుత్వం సక్రమంగా ఉందని తెలియ చేయాలి. ఆ విధముగా జరిగిన నాడే, ప్రభుత్వము పార్టీల [illegible]

చినవాడే ప్రభుత్వము విజయము పొందగలదు. మొన్న బ్రిటిషు కన్సర్వేటివ్ పార్టీ గెలిచింది. "లేబరు పార్టీ చాల అభివృద్ధికరమైన మార్గాలు చూపిస్తున్నారు మీరు—కన్సర్వేటివు పార్టీవారు—గెలవడానికి కారణం ఏమిటి" అని అడుగగా మాక్మిలన్ చెప్పాడు "నాకు తెలిసినంతవరకు మాపార్టీ చైర్మను హెయిల్షామ్‌ను అడగండి" అని. హెయిల్షామును అడగడంలోని కిటుకు ఏమిటి? హెయిల్షాముకి ఏవోటరైనా ఏ సమస్యమీదనైనా వ్రాసుకోవచ్చును. దానికి వారంరోజుల లోపల సమాధానం యిచ్చేవాడు. అదే కారణముగా కన్సర్వేటివు పార్టీ విజయం పొందినదని మాక్మిలన్ చెప్పాడు. కాంగ్రెసు ప్రభుత్వం ఇది తెలుసుకొనే కాబోలు సంస్కరణల కోసం ఒక కమిటీని పెట్టింది. ఇది చాల సమంజసమైన విషయము. తరువాత Anti-corruption Department ను re-organise చేయడానికి బొంబాయికి ఒక ఆఫీసరును పంపించి ఒక రిపోర్టు తెప్పించుకున్నారు. అది కూడా చాల సందర్భశుద్ధిగా ఉంది. చాల ఉత్తమమైనదని నా నమ్మకము. కారణం ఏమంటే యీమధ్య 8 నెలల క్రితం ఇచ్ఛాపురం, సోంపేటలలో ప్రొహిబిషను సందర్భంగా కరప్షన్ ఉందని పత్రికలలో చార్జీలు వస్తే క్రైంబ్రాంచి నుంచి వచ్చినవారు ఎవరినీ కలిసి సంగతి తెలుసుకోకుండా ఎవరైతే క్రైంకు కారణభూతులైనారో వారిని కలిసి.పోయినారని తెలిసినది. Anti - corruption Department ను re-organize చేయడానికి మన ప్రభుత్వం చర్య తీసుకున్నారు. చాల వాస్తవిక దృష్టిని కనపరచారని నేను విశ్వసిస్తున్నాను. నీటిపారుదల విషయంలో శ్రీకాకుళం జిల్లానుకూడా దృష్టిలో పెట్టుకోవాలి. వంశధార ప్రాజెక్టు ఇంతవరకు రాలేదు. 50 ఏళ్లనుంచి నారాయణపురం ఆనకట్ట క్రివలసదాం మొదలగు చిన్నపనులు జరిగాయి. ఎన్నో జిల్లాలలో అధికతరంగా పనులు జరిగాయి. విశాఖపట్నం జిల్లాలో ఇదివరకు. దానికి మంత్రులు లేరు, ప్రతినిధులు లేరు అంటే తాండవ నదికి కోటి రూపాయలు ఖర్చుపెట్టి పూర్తి చేస్తున్నారు. అయితే శ్రీకాకుళం జిల్లా ఇంతవరకు వెనుకబడి ఉంది. వంశధార take up చేయడం బాగుంది. వంశధార యీ సంవత్సరం take up చేసి spill over scheme క్రింద మూడవ ప్రణాళిక క్రింద తీసుకుని రావడం బాగుంటుంది. అలాచేస్తే ప్రత్యేకంగా గవర్నమెంటు వ్రాయడం అవసరం ఉండదు. ఈ సంవత్సరమే దానికి amounts sanction చేయాలి. వంశధారతో పాటు శ్రీకాకుళంలో బాహుదా ఉంది, upper reaches గురించి ఒరిస్సా ప్రభుత్వంతో సంప్రదింపులు జరుగుతున్నాయి వారు ఒకటి రెండు ఉపనదులకు ఆనకట్టలు కట్టి చూస్తున్నారు. మనం ముందుగా ఆ స్కీములు take up చేస్తే నీటిని పూర్తిగా ఉపయోగించడానికి అవకాశం ఉండేది. వారు upper reaches లో కట్టుకోడానికి వారికి హక్కు ఉంది. కాదనలేదు వారితో సంప్రదించి బాహుదానదికి execution sanction చేయించి spill over schemes క్రింద మూడవ

పత్రికాధికలో తీసుకుని వచ్చి సహాయోగం చేసుకోవాలి, ఒకటికట్లు పెట్టుకోవాలి కాకుండా మీదుగా మొదటి బంగాళాలు వద్ద అన్నారు, ఇప్పుడు [illegible] రిజర్వాయరు వేసి [illegible] pick up [illegible] ఒప్పుడు ఎందర్లో ఏదేమిటి ప్రత్య [illegible] ఒక లిస్టు కట్టుకోడానికి విలంబనము చేయడం [illegible] చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను. గవర్నమెంటు [illegible] famine roads విషయమై 15 లక్షల రూపాయలు శ్రీకాకుళం, విశాఖపట్నం, కడప, చిత్తూరు జిల్లాలకు ఖర్చు పెట్టాము అన్నారు. [illegible] సంతోషము. శ్రీకాకుళం జిల్లాలో అప్పుడు ఒక కోటి రూపాయలు [illegible] famine roads వేశారు. వాటి formation పోయింది [illegible] formation కి అవుతుంది వాటిగతి ఏమిటి? Completed roads కూడా formation పోయింది [illegible] formation లేదు, గవర్నమెంటు ఉత్తరవుల ద్వారా famine roads ను హైవేస్ [illegible] వెలసి ఉన్నది. కాని ఆరోడ్లుకు liabilities ఉన్నాయని తీసుకోము అన్నారు. ఏమిటి ఆ liabilities అని అనుకున్నాము. ఆరోడ్ల formation చేసినప్పుడు కొంతమంది రైతుల భూమిమీద వెళ్ళినవి. Compensation ఇవ్వవలసి ఉంటుంది. దీనికోసం ఎన్నో సంవత్సరాల agitation రాగా acquisition proceedings పూర్తయి అవార్డ్సు డిక్లేరు చేశారు. 1,20,000 రూపాయలు ఇవ్వవలసి ఉంటుంది. కలెక్టరు [illegible] రోడ్డుకు ఇచ్చారు. [illegible] మొదలు పెట్టవలసినవి మరికొన్ని రోడ్లు హైవేస్ తీసుకుని కంపన్సేషన్ ఇవ్వాలి. Acquisition proceedings యిస్తేనేకాని take up చేయడానికి వీలులేదు. హైవేస్ డిపార్టుమెంటు వారు అంతవరకు గ్రాంటుకొరకు apply చేయును కాబట్టి acquisition proceedings పూర్తిచేసి రోడ్లను వేస్తేనేగాని రోడ్లన్ని మరమ్మత్తు చేశామని గర్వించడానికి వీలులేదు. తరువాత విద్య విషయం చెప్పారు. [illegible] అనుభవంలో విద్య. వైద్య రంగాలలో ఎంతో అభివృద్ధి సాధించామని మనకు తెలిసినదే. నాగార్జున యూనివర్శిటీ take up చేయాలని తలపెడుతున్నారు. అది గొప్ప సంగతి. ఇక్కడ కాకతీయ యూనివర్శిటీ సాధించుకోవలసినదే. హైస్కూళ్లను అభివృద్ధి చేసుకుంటున్నాము. 1965 వరకు అన్ని హైస్కూళ్ళు up-grade కావడానికి తగిన ధనం ఉందో లేదో ఆలోచించాలి. మన పాలసీ ప్రకారం up-grade అయిన ప్రతి హైస్కూలులోను Seventh Form ఉండాలి. అప్పటికి అవి up-grade అవాలి. లేక down-grade చేయాలి. ఈసందర్భంలో middle schoolsను అభివృద్ధి చేయడం కష్టం. upgrade చేయడానికి అనువుగా central aid ఎంత ఉంది. provincial గా matching

grant ఎంత ఇవ్వగలరు, దానికి budgetary provision ఎంత ఉంది అనే అంశాలు చూసుకుని ఆ విధముగా ప్రోత్సాహం ఇవ్వాలిగాని క్రొత్త సమస్యలు ఉత్పన్నం కావడానికి యీ నాటినుంచి కారణం కాకూడదు. నేషనల్ రూరల్ వాటర్ సప్లయి క్రింద సవ్యముగా వ్యవహారము జరిగిందని నేను అనుకోను. రెండు సంవత్సరాల క్రితం ఇచ్ఛాపురం యూనిట్ చేశాను అన్నారు. ఏవేల జనాభా కలిగి సమీపమునగల 100 గ్రామాలకు 20 లక్షల రూపాయలతో మంచినీరు సరఫరా చేయడానికి ఒక పథకం ఉంది. శ్రీకాకుళం జిల్లాలో 120 మైళ్ల సముద్ర ప్రాంతం ఒక యూనిటు యిచ్చారు. కేంద్ర ప్రభుత్వ ఆదేశం ప్రకారం 10 వేల రూపాయలకంటె ఒక నుయ్యి మించకూడదు అని పథకంలో ఉంది. నేను మొన్ననే బ్రహ్మానందరెడ్డి గారిని కలుసుకున్నాను. అది ఇంకా push చేయలేదన్నారు. స్కీముకు అమలులో పెట్టిన నాడే టెక్కలిలో ఒక సబ్ డివిజన్ శాంక్షను చేశారు. రెండు సంవత్సరాలైనా నేటికి ఇంజనీరును వేయలేదు. విశాఖపట్నం నుంచి వచ్చి ఇంజనీరు కొన్ని కొన్ని పనులు చేసి పోతున్నారు. నేషనల్ రూరల్ వాటర్ సప్లయి, అర్బను వాటరు సప్లయి ఒక సూపరింటెండింగు ఇంజనీరు చూస్తున్నారు. రూరలు వాటరు సప్లయి స్కీముకు ప్రత్యేకించి ఫిబ్రవరిలో శాంక్షను చేశారు. ఎవరిని వేయాలనే తికమకలు పడి ఎవరిని వేయలేదు. టెక్కలి సబ్ డివిజనుకు ఒక అసిస్టెంటు ఇంజనీరును వేసి స్కీమును తొందరగా అమలు చేయాలి. ఇది కాక ఉద్దానంలో నీటి అభావం ఉన్న సంగతి అందరికి తెలుసును. ఈ సందర్భంలో నేను ప్రభుత్వానికి ఒక స్కీము ఇచ్చాను. బాహుదానదిలో నూతులు త్రవ్వించి ఆ నీటిని over head tanks కు సూది కొండ మీదికి పంపించి అక్కడనుంచి పైపులు పంపించడానికి ఒక స్కీమును పంపించాను. దానిని ముఖ్యమంత్రి గారు పరిశీలన చేస్తామన్నారు. ఆ విధముగా చేస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాను.

**Sri P. Anthony Reddy (Anantapur)*: Mr. Speaker, Sir, I am really thankful to the Governor for giving a key-note of hope and confidence in the Government. The Government, no doubt, has done good many things and His Excellency has also told us that they are proceeding with a great ideal–ideal of brother-hood – without any considerations of caste or creed. This is really a very hopeful measure and I am sure our Government will walk in this path of brotherhood and see ultimately that our State becomes one of the greatest States of the country.

I am really happy, Sir, that the Government has appointed an Administrative Reforms Committee. Fro

the last three years, I have been agitating in this Assembly that the Government must do something in order to eliminate red-tapism in our administrative procedure. This has led to lot of wastage. Now, I hope, Sir, that this Administrative Reforms Committee will do something and see that our procedure is made more simple and that hereafter the dispos. l of our papers will be much quicker. But I have got a little fear, Sir. The members of this Administrative Reforms Committee appear to be those people who have been almost brought up under this red-tapism. Will these people rise above the system under which they have been working for the last 10, 20 or even 30 years and evolve a new system making it more simple? I have got my own doubt, Sir. I hope this Committee members will at least study the Appleby Committee recommendations given to the Government of India and see that the procedure is made simple and the disposals become much quicker and more just. I only trust that the report of this Committee will not suffer the fate of Appleby Committee Report.

Another happy thing, Sir, is that the Government is also doing something in relation to anti-corruption work. The great difficulty experienced in this matter is, the X Department or the CID recommends for the prosecution of some of the culprits, but unfortunately the prosecution cannot be launched normally unless the departmental head gives his consent. Here again, Sir, things are not quite happy. If the departmental head likes the individual or is interested in him, he will always tell the CID not to launch the prosecution. If he, however, does not like the individual, he will ask them to launch the prosecution. Hereafter at least, the anti-corruption reforms should ensure that once the CID is fully confident that the prosecution will be successful, the departmental head should have nothing to do in the matter. If that point is noted, I am sure, corruption will to a great extent be eliminated in our State.

Now, coming to planning, Sir, our Government has no doubt established panchayat raj bringing planning under their contorl. But here again, somewhere or the other, our Government has introduced red-tapism. The panchayats and also the panchayat samithies are to a great extent dependant upon the zilla parishads and the latter cannot do anything unless the Government puts certain funds at their disposal. The panchayat samithies have some powers, but to implement them they don't have funds. So, unless funds are provided and that too very liberally, I am afraid, the samithies cannot do much work. The Government may say, the samithies can tax the people, but to tax the already overtaxed people will not be an easy thing. Therefore, the Government should find ways and means of augmenting the funds of the samithies and see that these developmental activities are done in greater efficiency. Here again, under Planning and Development, I fear, we are giving undue importance to facts and figures, especially figures. At every stage, statistical figures are given undue prominence. This ought to go. Mere figures, Sir, will not develop our country. We can cook up figures very easily and show that our country has advanced tremendously, but that does not improve the lot of the people. Therefore, I request that statistical figures should not be given too much importance. On the other hand, developmental activities should be given more importance. The fixing up of targets also has developed the system of cooking up statistics. Targets should be as far as possible fixed by the samithies themselves and the departmental heads at the district level should not have anything to do with that. It often happens that the samithi prepares certain targets which are sent for the scrutiny of the departmental head. The departmental head might have his own views and without considering the practicability of achieving the targets he suggests certain things which naturally the samithi out of regard for the individual or other considerations accepts and so very often the targets

cannot be achieved. In order to see that they don't get a bad name, the block development officials somehow or the other see that the targets are achieved at least on paper, if not, in actual fact. And in the Samithies, Sir, we have got primary health centres. Of course, the Government is at a great disadvantage in that Doctors are not available, but once the Doctors are posted, even the medicines are not supplied. The Samithi may allot funds for the purchase of medicines, but unfortunately we have no central stores for medicine in our State and we have to depend on some other State for the purchase of medicine and they don't give you unless you get some sort of a certificate from the Government of India. Thus, we are not able to supply enough medicines to our primary health centres. This is a great handicap. Hereafter at least, the Government should issue an order enabling the samithi people to buy medicines on quotation system, accepting the lowest quotation, and buying as much medicine as possible for the primary health centres. If such a G. O. is issued, to a great extent, our primary health centres will be really serving the needs of the sick people in this State.

Coming to education, Sir, we are developing numerically very much. Every year, number of multi-purpose high schools, higher secondary schools, elementary schools and basic-type schools are started, but unfortunately, Sir, in the higher secondary and multi-purpose schools we do not have necessary staff. Most of the multi-purpose schools do not have technical assistants not to speak of qualified assistance. For academic subjects also, the same difficulty is felt in higher secondary schools. Therefore, I fear, we are starting schools without considering whether we have enough staff. Unless we have well-qualified staff, our schools will not be a great success and the necessary knowledge and training cannot be imparted to our pupils who are the future citizens of India. Therefore, Sir, the Government muts

prepare a scheme by which we can increase the number of our teachers. Particularly, the short certificate course started by the Universities is not serving the purpose. That is because the pay given to these short-certificate trained teachers is not adequate. Unless some substantial increase is made in their pay, I am afraid, most of the teachers will not take the trouble of going for the short certificate course. One thing more—

Mr. Speaker : Time is over. Sri J. Anand Rao will now speak.

*శ్రీ జె. ఆనందరావు (మెట్పల్లి):— అధ్యక్షా, గవర్నరు గారి ప్రసంగంపై ప్రస్తుతమైన ప్రసంగాలు జరుగుతున్నాయి. నేను ఒకటి, రెండు విషయాలపై దృష్టిని కేంద్రీకరించి మాట్లాడ దలచుకొన్నాను. గవర్నరుగారు తమ ప్రసంగంలో ఒక ఎడ్మినిస్ట్రేటివ్ రిఫార్మ్స్ కమిటీ పెట్టబోతున్నట్లు, దానివల్ల పరిపాలనలో సౌలభ్యం ఏర్పడుతుందని చెప్పారు. కమిటీని వేయవచ్చు. ఆ కమిటీ అనేక సూచనలు చేయవచ్చు. వాటిని ఆచరణలోనికి తేవటానికి ప్రభుత్వం ప్రయత్నించవచ్చు ఏదైనా ఇప్పుడు దేశంలో రెడ్ టేపిజమ్ ఎక్కువగా వుంది. ఒక అప్లికేషను పెడితే అది తిరిగి వచ్చేటప్పటికి సంవత్సరాల కాలం పడుతోంది. పి. డబ్ల్యు. డి లోనూ పోలీసు డిపార్టుమెంటులోను పనులు ఆవిధంగా జరుగుతున్నాయి. చాల జాప్యం అవటం వల్ల ప్రజలు విసుగు చెందుతున్నారు. కేవలం దానిపైననే దృష్టిని కేంద్రీకరించినందువల్ల ప్రయోజనం లేదు దానితో పాటు ఇంకా అనేక చిక్కులు కూడ వున్నాయి. వారు ఇనెఫిషియంట్‌గా వుండటం ఒకటి. అదీగాక మనం అంటే ఒక పార్టీ వారం కాకపోయినా అందరం. అన్ని పార్టీల నాయకులు ఆఫీసర్ల దగ్గరకు పోయి ఇలా చేయి, అలా చేయి అని చెప్పి చిక్కులు కల్గించటం కూడ జరుగుతున్నది. సంస్కరణ కమిటీ ఆ విషయాలు కూడ ఆలోచిస్తుందా అంటే దానికి ఆ అర్హత లేదు, స్థాయిలేదు. ఒక ఆఫీసులో ఒక ఉద్యోగి తన బాధ్యతను సక్రమంగా నిర్వర్తించకపోతే, నిజాయతీతో ప్రవర్తించకపోతే, లంచగొండి అయితే ఆ బాధ్యత ఆ డిపార్టుమెంటులో వున్న పెద్ద ఆఫీసర్లపై వుంచి అటువంటి ఆ ఉద్యోగిపై చర్య తీసుకొనేటట్లుగా వుండాలి. అప్పుడే జాప్యం లేకుండా, శ్రద్ధగా పని చేయగలుగుతారు. కాని డిపార్టుమెంటులలో పనిచేసే సబార్డినేట్ ఉద్యోగులు తమపై ఆఫీసర్లకే కాకుండా రాజకీయ నాయకులకు కూడ భయపడవలసిన దుర్గతి వారికి ప్రాప్తించింది. వారు 'నువ్వు ఈ పని ఈ విధంగా చేయాలి. అలా చేయకపోతే నీకు ఏ గతి పడుతుందో చూడు,' అని బెదిరించటం జరుగుతున్నది. పనులు చేసేంతవరకే ఆ ఉద్యోగి మంచివాడు. లేకపోతే పై స్థాయికి

పోయి అతనిపై కంప్లయింట్ చేసి ట్రాన్స్‌ఫర్ చేయించటమో, లేక మరొకటి చేసుకొనటమో జరుగుతుంది. ఈ విధంగా రాజకీయ నాయకుల ప్రభావం [illegible] పోవటం వల్ల వారు పని సరిగా చేయలేకుండా వున్నారు. మేము [illegible] ష్టను, కలెక్టర్లను మీరు ఈ పని ఎందుకు చేయలేదు? అని అడిగితే—వారు చెప్పేది చెప్పను తెంతే 'మమ్మల్ని ఏమి చేయమంటారు? కచ్చితంగా చేస్తే మాకు ట్రాన్స్‌ఫర్ లేక ప్రమోషన్ రాకపోగా మా క్రిందకు నీళ్లు వచ్చేటట్లుగా ఏం చేయమని చేయాలి? ఏదో విధంగా పబ్బం గడుపుకొంటేనే మంచిది.' అని సమాధానం చెప్తున్నారు. ఈ విధంగా పనులు జరగకపోవటానికి మనమే బాధ్యులౌతున్నాము. అలా జరుగకుండా వుండటానికి మనమంతా సిద్ధంగా వున్నామా? ఇక్కడ కొందరు మంత్రులు కూర్చొనే వున్నారు. వారు ఇతర మంత్రులతో ఈ విషయం చెప్పి అలా జరగకుండా చూడాలి. ఏ పార్టీవారు వచ్చినా ఏ రాజకీయ పార్టీనాయకులు వచ్చినా వారికి ఆఫీసర్లు వినకుండా వుండగలిగే అధికారం సంపూర్ణంగా వుండాలి. వారు చెప్పింది విని కేసుయొక్క మెరిట్ మీద అవ కాశం ఇచ్చి నీతికి, నిజాయితీకి స్థానం ఇవ్వాలనే నేను చెబుతున్నాను. ఆ విధంగా ఒక సర్క్యులర్ పంపించాలని మనవి చేస్తున్నాను. ఆ రకమైన అండర్ స్టాండింగ్ వున్నది. కాని ప్రయోజనంలేకుండా వుంది. అండర్ స్టాండింగ్ ఒకవైపు వుంది. ఆచరణ మరోవైపు వుంది. అండర్ స్టాండింగ్‌లో రాజకీయాలకు అతీతంగా వుండాలని చెప్పబడింది. కాని ఆచరణలో నిర్దయంగా అంచగొండితనంగా పని చేయాలని వుంది. ఆ విధంగా చేయాలనే వత్తిడి తేబడుతోంది. పరిపాలనా విధానం అవ్యవస్థంగా జరగ టానికి, సక్రమంగా జరిపటానికి బదులుగా అక్రమంగా జరగటానికి ఈ స్థితి దారి తీస్తున్నది. అందుచేత అటువంటి వాటికి అవకాశం లేకుండా ప్రభుత్వం ఒక సర్క్యులర్ జారీ చేయటం అత్యంత అవసరమని మనవి చేస్తున్నాను. మనం రిప్రిజెంట్ చేసుకోవచ్చు, కాని వారు చెప్పినట్లు చేయకపోతే ఏమవుతుందో అనే భయం ఆఫీసర్లకు లేకుండా గ్యారెంటీ ఇవ్వాలి. మేము వారి దగ్గరకు వెళ్లినప్పుడు వారు "మమ్మల్ని ఏమి చేయమంటారు? మీరు బహిరంగ సభలలో దూషిస్తారు. వారు మంత్రులతో చెప్పుకొంటారు!" అని అంటూ వుంటారు. వారు తమ ఉద్యోగ ధర్మాలను నిర్వర్తించటంలో మనమే ఆటంకము కల్గించిన వారం అవుతున్నాము. ఆ లోపాన్ని సవరించు కోకపోతే ఎన్ని సంస్కరణ కమిటీలు వేసినా, వాటిలో మంత్రులు, అపోజిషన్ లీడర్స్ వున్నా ఆచరణలోనికి రావటం చాలా కష్టమని మనవి చేస్తున్నాను.

పి. డబ్లియు. డి గురించి కొన్ని విషయాలు మనవి చేస్తాను. గవర్నరుగారు తమ ప్రసంగంలో కొన్ని ప్రాజెక్టుల గురించి చెప్పారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టు పని పోచంపాడు పని కొద్దిగా జరుగుతున్నాయి. వాటిలో ఏమైనా ఆటంకాలు కల్గితే మనం ఆందోళన చేసైనా మనం వాటిని సాధించుకోవలసిన అవసరం వుంది. పెద్ద

పెద్ద ప్రాజెక్టులే, కాకుండా చిన్న చిన్న మీడియమ్ ప్రాజెక్టులు, నైజాం కాలంలో సూచనలు ఇవ్వబడి ఒప్పుకొన్న ప్రాజెక్టులు, గత హైదరాబాద్ ప్రభుత్వం ఒప్పుకొన్న చిన్న ప్రాజెక్టులు అట్లాగే వున్నాయి. పోచంపాడు ప్రాజెక్టును వదిలితే కరీంనగర్ జిల్లాలో ఒక సిరిసిల్ల తాలూకాలో తప్ప మిగిలిన అన్ని తాలూకాలకు చాల లాభం కలుగుతుంది. సిరిసిల్ల తాలూకాలో సిద్ధిపల్లి ప్రాజెక్టు అని, అనంతారు ప్రాజెక్టు అని రెండు చిన్న ప్రాజెక్టులు, 8,10 గ్రామాలకు ఉపయోగించే చిన్న ప్రాజెక్టులు వున్నాయి. వాటి గురించి లోగడ ప్రభుత్వం అనేక సూచనలు చేసింది. కాని వాటికి సంబంధించిన పనులు చేయటానికి పి.డబ్ల్యు.డి. వారు సిద్ధం కావటం లేదు. వాటిని గురించి ప్రభుత్వం యోచించి వెంటనే తగు చర్యలు తీసుకోవాలని మనవి చేస్తున్నాను. పి.డబ్ల్యు.డి. వారు చేస్తున్న అశ్రద్ధ ఎలా వుందంటే మా గ్రామంలో ఒక కాలువకు గండి పడితే దానిని పూడ్చటానికి కంట్రిబ్యూషన్ కావాలని వారు చెప్పారు. మేము 3 వేల రూపాయలు ఇచ్చాము. మూడు సంవత్సరాలు దాటి నాల్గో సంవత్సరం వడుస్తోంది. ఆ మరమ్మతు పనులు ఇంతవరకు చేయలేదు. నేను అనేకసార్లు ఎస్. ఇ. ఆఫీసుకు వ్రాశాను. ఆ కాగితం అక్కడున్నుంచి ఎగ్జిక్యూటివ్ ఇంజనీరుకు వెళ్లాలి. వారు తాలూకా ఆఫీసుకు వ్రాస్తారు. వారు పైకి వ్రాస్తారు. జె. ఆనందరావు వ్రాసిన దానికి ఏవో అబ్జెక్షన్స్ సృష్టించి దానికి ఇది జవాబు అని వ్రాస్తారు. అయినా ఇంతవరకు ఆ కాలువ మరమ్మతు చేయలేదు. దీనివల్ల ఎంత జాప్యం జరుగుతున్నదో స్పష్ట పడుతుంది. అందువేత ఒక ప్లాన్ ప్రకారం, ఒక పద్ధతి ప్రకారం ఫలానా ఫలానా పనులు ఈ సంవత్సరంలో చేసి తీరాలని ఒక స్పష్టమైన విధానం పెట్టుకోవాలి. ఆ విధంగా పెట్టుకొనకపోతే కార్యక్రమములు సాగవు. ముఖ్యంగా ఇరిగేషన్ సమస్యలు పరిష్కారం కావు. కనుక మంత్రిగారు ఈ విషయంలో శ్రద్ధ తీసుకోవాలని మనవి చేస్తున్నాను.

తావాని తబ్బును గురించి చాల చర్చ జరిగింది. నేను మా constituency లోని మెట్‌పల్లినుంచి మొన్ననే వచ్చాను. అక్కడ ప్రజలు ఆందోళన చేస్తున్నారు. ఇటీవల Revenue Minister గారు ఒక circular పంపించారు. ఆ సర్క్యులర్ ప్రకారము లావుని కమిషన్ వారు సిఫార్సు చేసిన ప్రకారము వాళ్లకు మాఫీ ఇస్తామని అందులో ఉన్నది. అంతేకాకుండా Revenue department లో pending cases విషయములోకూడ మాఫీ ఇస్తామని అందులో చెప్పబడింది. నేను Collector's officeకు వెళ్లినప్పుడు ఆ సర్క్యులర్‌ను చూచివచ్చాను. నేను వెంటనే వెళ్లి తహశీల్ దారును అడిగితే అది నిజమే మాఫీ ఇస్తామని చెప్పారు. కాని వారు కొన్ని విషయములలో ఏదో Technical ఇబ్బందులు కల్పిస్తున్నారు. కేవలం లావుని కమిషను వారి సిఫార్సుల ప్రకారము ఇస్తామని చెప్పడము, మిగిలిన వారి విషయము విచారిస్తామని ఈ మాదిరిగా చెప్పడము వల్ల రైతులు చాల గందర

గోరుచున్నారు. కాదువాయి ఎవరి పేరుతో ఉంటుందో అందులో pending గా వున్న కేసులలోనే విచారించి ఇవ్వాలని ఆ సర్క్యులర్ చెప్పుచున్నది. కాని తహశీల్దారు వారు అవిధముగ ఒప్పుకోవడము లేదు. కాదువాయి ఎవరి పేరుతో ఉన్నదో విచారించవలసిన తహశీల్దారు వారు ఇప్పుడు విచారణకు వచ్చినప్పుడు కాదువాయి ఎవరి పేరుతో ఉన్నదో విచారిస్తున్నారు. ఉదాహరణకు కాదువాయి రాజయ్య పేరున ఉన్నది అని ఒక ఇరవై మంది దాకా పంటూ ఉంటే కేసులు ఉంటున్నాయి. అందులో రాజయ్య చనిపోతేనూ, కాక ఎక్కడికో పోయి కాపురం రాక పోతేనూ, వారి ని బొంబాయికో వెళ్ళేదనో, ఆ కాదువాయి ఆయన పేరట ఉన్నప్పటికి ఆయన రాని పోతే ఆయన లేడు గనుక మొత్తానికి మాఫీ ఇవ్వడము అని విచారిస్తున్నారు. వేరే సంగతా వారు ఉన్నారు గనుక వాళ్లకు మాఫీ ఇవ్వండి అని అంటే, తహశీల్దారు ఒప్పుకోవడము లేదు. ఆధారముతో, ఆ కేసును కొట్టి వేస్తున్నారు. అందువల్ల వాళ్లు పూర్తిగా డబ్బు కట్టుకోవలసి వస్తున్నది. కాదువాయి ఒకరి పేరట నడుస్తున్నది. పట్టా భూములు చేసేవారు ఆయన క్రింద 50 మంది ఉండవచ్చు, 20 మంది ఉండవచ్చు ఒక ఆయన లేక పోయినను మిగతవారు ఆ ఏరియాలోనే ఉన్నారు గనుక వారికి మాఫీ ఇవ్వాలి కాని, మొత్తానికి ఎగర గొట్టే విధానము తహశీల్దారు అవలంభిస్తున్నారు. రాజయ్య పేరట కాదువాయి వున్నది గనుక, ఆయన లేడు గనుక ఆ ఏరియా అంతటికీ మాఫీ ఇవ్వము, అని తహశీల్దారు చెప్పుతున్నారు. ఇది చాలా అన్యాయము. న్యాయము చేకూర్చవలసి ప్రభుత్వాన్ని కోరుతున్నాను. టైము అయినదని అధ్యక్షుల వారు అంటున్నారు గనుక ఇంతటితో ముగిస్తున్నాను.

*శ్రీ కె. సుదర్శనరావు (పాల్వంచ):- అధ్యక్షా, గవర్నరుగారి ఉపన్యాసము మీద ప్రవేశ పెట్టబడిన అభినందన తీర్మానాన్ని నేను సంపూర్ణముగ బలపరుస్తున్నాను. కాని కొన్ని ముఖ్యమైన విషయములు ప్రభుత్వం దృష్టికి తేదలచుకున్నాను. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రము వ్యవసాయకంగా బాగా అభివృద్ధి చెందినది. పండించిన ధాన్యములను తరుగు రాష్ట్రాలకు ఇప్పించటానికి కేంద్ర ప్రభుత్వము ఎక్కువ శ్రద్ధ వహిస్తున్నది. ముఖ్యంగా కేరళ రాష్ట్రములో బియ్యము తరుగుగా ఉన్నదని ఆ రాష్ట్రమునకు పంపటానికి కేంద్ర ప్రభుత్వము ఎంత శ్రద్ధ తీసుకుంటున్నదో, అదే శ్రద్ధ మనకు ఇక్కడ అవసరమైన పరిశ్రమలను నెలకొల్పి అభివృద్ధికి తీసుకుని రావటానికి ప్రయత్నము చేయడము లేదు. ఈ విషయము కేంద్ర ప్రభుత్వము గుర్తిస్తుందని ఆశిస్తున్నాను. మన రాష్ట్రములో పరిశ్రమలను వృద్ధికి తేవటానికి కేంద్ర ప్రభుత్వం కూడ తోడ్పడవలెనని ఇంతకు పూర్వము మనము pass చేసిన తీర్మానము ద్వారా కేంద్ర ప్రభుత్వము మీద ఒత్తిడి తీసుకుని రావలసి ఉంటుందని అభిప్రాయ పడుతున్నాను. మనకు Synthetic rDug factory ని

స్థాపించాలని లేక పోతే Praga Tools factory ద్వారా ఉత్పత్తి చేయటానికి కేంద్ర ప్రభుత్వము ఉద్దేశిస్తున్నదని చెప్పడమే కాని, అది కొంతవరకు జరుగుతున్న ప్రయత్నాలు ఏమీ కనబడవు. మొన్న ఢిల్లీలో Civil Aviation factory ని ఏర్పాటు చేయదలుచుకొన్నారని ఇటీవల పత్రికలు వచ్చినవి ఉన్నాయి. ఇంతవరకు ఆ విషయమును గురించి వినలేదు. బహుశ ఆ విషయమును గురించి abeyance లో పెట్టారో, లేక consideration లో పెట్టారో, ఏ సంగతి కూడ తెలియడము లేదు. ఆ విషయమును గురించి వినగానే మనకు ఇక్కడ aeroplanes తయారు చేసే factory ఒకటి ఏర్పాటు అవుతుందని సంతోషించాము. ఆ సంగతిని గురించి మరల వినక పోవడమువల్ల వస్తుందో రాదో అని అనుమానాలు కలుగుతున్నవి. కనుక ఈ factory కోసం మైసూరు కేంద్ర ప్రభుత్వము మీద ఒత్తిడి తీసుకొని వచ్చి గట్టి ప్రయత్నము చేస్తే, తప్పకుండా వీలుపడుతుందని నా నమ్మకము. మన దేశము వ్యవసాయ రంగములో ఎక్కువగా అభివృద్ధి కావటానికి రెండు మూడు విషయములు గమనించవలసియున్నది. Fertilizer factory ని, Agricultural implements and tools కోసం ఒక factory ని, Co-operative Spinning Mill కావాలని అడిగియున్నాము. Fertilizer factory ని కొత్తగూడెంలోను, Spinning mill ను గుంతకల్లులోను ఏర్పాటు చేశారు. అదేవిధముగ Agricultural implements తయారు చేయటానికి, Cooperative మీద ఒక factory ని నెలకొల్పవచ్చు. ప్రజల వద్దనుంచి shares వసూలు చేసి, ఒకటి నిర్మించుకోవచ్చు. ఈ ఫ్యాక్టరీ తయారైతే, రైతులకు కావలసిన implements తేలికగా దొరకగలవు. వారియొక్క ఇబ్బందులు తీరిపోగలవు. ప్రభుత్వము ఈ విషయములో శ్రద్ధ వహిస్తుందని ఆశిస్తున్నాను. ఏ ఫ్యాక్టరీ అయినా సరే. Cooperative basis మీద తేలికగా ఏర్పాటు చేసుకోవచ్చు. కొత్తగూడెం నా constituency లో ఉన్నది. అక్కడ fertilizer factory కోసము ప్రభుత్వమే initiative తీసుకొని ఏర్పాటు చేస్తున్నది. పనులు జరుగుతున్నవి. అందుకు రైతులు తమకు తేలికగా ఎరువులు దొరుకుతాయని ఆశపడుతున్నారు. నేను కూడ అక్కడ ఈ ఫ్యాక్టరీ నిర్మించవలసిందిగా ఎన్నోసార్లు ప్రభుత్వాన్ని అర్థించాను. చివరకు అక్కడనే ఏర్పాటు చేయడము జరుగుతున్నది. ఈ ఫ్యాక్టరీని నిర్మించటానికి అయ్యే ఖర్చు అంతా కూడ మనరాష్ట్ర ప్రభుత్వమే భరించాలసి ? లేకపోతే మన రాష్ట్రీయులు పండించిన పంటలో మనయొక్క అవసరము పోను మిగతా పంట ఇతర రాష్ట్రములకు పోతున్నది. కాబట్టి ఈ ఖర్చును మరొక విధముగ recoupe చేయటానికి కేంద్ర ప్రభుత్వమే ఈ ఫ్యాక్టరీ నిర్మాణము take up చేస్తే మన ప్రభుత్వానికి ఇంత ఖర్చు తగ్గిపోగలదు. అందువల్ల కేంద్ర ప్రభుత్వమే ఈ ఫ్యాక్టరీని గురించి చూసుకోవాలని అంటున్నాను. ఈ factory ని

కేంద్ర ప్రభుత్వము యొక్క purview లో ఉండేటట్లు చూడ్డం చేయవలసి ఉంది. దాని initial expenditure కొంచెం ఎక్కువైనా మన కృష్ణా డెల్టా [illegible] తక్కువని కేంద్ర ప్రభుత్వము ద్వారా నిర్మించవలసిన రాష్ట్ర ప్రభుత్వము కృషి చేస్తే మంచిది. కేంద్ర ప్రభుత్వమునకు చెప్తే ఒక పెద్దదిగా trial చేసి తరువాత ఫ్యాక్టరీ ద్వారా [illegible] కేంద్ర ప్రభుత్వము దానికి తప్పక [illegible] అధికారులకోర్టు కేంద్ర ప్రభుత్వము సహాయమునుకోవాలంటే, ఆ ఫ్యాక్టరీ నిర్మాణములో కూడ వారి సహాయము మనకు కలగవచ్చు. ఎందుకంటే కూడ [illegible] వస [illegible] గమన. కేంద్ర ప్రభుత్వము తప్పకుండా సహాయము చేస్తుందని నా నమ్మకము. ఇదేకాకుండా Iron and Steel Factory ని గురించి గవర్నరు గారి speech లో చెప్పబడినది. మా ఖమ్మం జిల్లాలో కావలసినంత Iron ore దొరుకుతుంది. ఆదిలాబాదు జిల్లాలో దొరుకుతుంది. కరీంనగర్ జిల్లాలోకూడ దొరుకుతుంది. కాని ఈ ఫ్యాక్టరీ నిర్మాణము కేంద్ర ప్రభుత్వానికి వదలివేయడము మంచిది. దీని నిర్మాణము వారిద్వారా జరగవలసిందే. ఎందుకంటే మన ప్రభుత్వానికి హెచ్చుగా ధనము ఉండకపోవచ్చు. దీనిని కూడ మన రాష్ట్రములోనే నిర్మిస్తే, మన రాష్ట్రము industrial గా ముందుకుపోయే అవకాశములు తప్పక ఉండగలవు. తరువాత పోచంపాడు ప్రాజెక్టును గురించి నేను ఎక్కువగా చెప్పదలచుకోలేదు. అది తెలంగాణా ప్రాంతానికి చాలా ముఖ్యమైన ప్రాజెక్టు. ప్రభుత్వముకూడ ఎక్కువ శ్రద్ధ వహిస్తున్నది. Second Five Year Plan పూర్తి అవ్వలోగా గాని 3rd Five Year Plan కాలములోగాని దీనిని పూర్తి చేయటానికి కేంద్ర ప్రభుత్వము ఆలోచిస్తున్నట్లు తెలుస్తూనే ఉన్నది. దానితోపాటు మనరాష్ట్ర ప్రభుత్వముకూడ ఈ ప్రాజెక్టును గురించి pursue చేయడము మంచిది. ఇదిగాక Small-scale and Cottage Industries కోసము మన ప్రభుత్వము కొన్ని సొమ్మును మాత్రమే కేటాయించింది. కాని అది చాల తక్కువ అని నా అభిప్రాయము. ఈ పరిశ్రమల కోసము ప్రభుత్వము allot చేసిన సొమ్ము సక్రమంగా ఖర్చు చేస్తున్నట్లు కన్పించదు. దానివల్ల ప్రజలకు రాగల ఫలితములు రావడము లేదని చెబుతున్నారు. ప్రజలకు లాభము కలిగించే బదులు నష్టము కలిగించటోతారని ప్రజలు అనుమానము పడుతున్నారు. ఈ డబ్బు మేనేజిమెంటులో ఉన్నవారు తమ స్వంత ప్రయోజనముల కోసము ఉపయోగించుకుంటున్నారని వదంతులు ఉన్నవి. వాళ్లు ఆ విధముగ చేస్తున్నారని నేను చెప్పలేను కాని, వారు చేసే కార్యక్రమమును గురించి ఇంకా ఎక్కువ supervision, strict గా concurrent audit ఏర్పాటులు జరిపించినట్లైతే, కొంతవరకు ప్రయోజనకరముగ ఉంటుందని ఆశించవచ్చు. అందుకోసము రూల్సును మార్చి, ఎక్కువ కట్టుదిట్టములతో ఈ Industries ను నడిపించే ఏర్పాటు చేయమని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఈ

Small scale Industries విషయములో small units ను ఏర్పాటుచేసి వాటి ద్వారా చేయించవలసిన పనులు చాల ఉన్నవి. అవి feeder channels గా ఉపయోగపడగలవు. ఈ Units మన ఆర్థిక సూత్రాలకు ఉపయోగకరముగ ఉంటాయి. కాని ఈ Small Scale Industries క్రింద మరింత ఎక్కువ సొమ్ము కేటాయించడము చాల అవసరము. పనులన్నీ సక్రమంగా audit, strict supervision క్రింద నడిపిస్తే, అందులో చేయబడిన వస్తువులు ప్రజలకు ఉపయోగపడగలవు. Cooperative సంస్థలద్వారా ఏదైనా misappropriation గాని, mal-practices గాని, జరిగితే ఆ తప్పులకు బాధ్యులైన వారిని కఠినముగ శిక్షించినట్లైతే ప్రజలలో మరింత విశ్వాసము పెంపొందింపజేయవచ్చు

తరువాత, గవర్నరుగారి ఉపన్యాసములో Scheduled తరగతులవారి అభివృద్ధిని గురించి చెప్పారు. కాని Backward Classes ను గురించి ఏమీ చెప్పలేదు. బహుశ వారు మరచిపోయినారేమోననుకుంటాను. వారి విషయము కూడ mention చేసి ఉంటే బాగా ఉండేది. అందులో ఆ తరగతివారు మన రాష్ట్రములో అధిక సంఖ్యాకులుగ ఉంటున్నారు. వారి విషయములో ప్రభుత్వము మరింత శ్రద్ధ వహించవలసిందిగా కోరుతూ ఇంతటితో సెలవు తీసుకుంటున్నాను.

*శ్రీ బి. నరసింహారెడ్డి (సూర్యాపేట-జనరల్): అధ్యక్షా, గవర్నరు గారు ఇచ్చిన ఉపన్యాసంపైన మాట్లాడే సందర్భంలో, ఇదివరకు మన ఆంధ్రదేశము ఏస్థితిలో ఉండెనో, మన ఆంధ్ర దేశాన్ని ఎదుర్కొన్న ప్రధాన సమస్యలు ఏమిటి, వాటి పరిష్కారం ఎంతవరకు జరిగిందనేటటువంటి విషయాన్ని మాత్రం గవర్నరు గారి ఉపన్యాసం తెలియజేయడం లేదు. జరిగిన కొన్ని పనులను మాత్రం ఈ ఉపన్యాసం పేర్కొన్నది. గాని మన ఆంధ్ర దేశాన్ని ఆనాడు ఎదుర్కొన్న సమస్యలను ఎంతమాత్రం పరిష్కరించారు అనేదానికి సమాధానం రావడంలేదు. 1956 లో, ఆంధ్రప్రదేశ్ ఏర్పడినప్పుడు. కొన్ని ప్రధాన సమస్యలు మన ముందుకు వచ్చినాయి అందులో అతిముఖ్యమైనది భూసమస్య, బంజరుల సమస్య దాన్ని గురించి ఇప్పుడు ఒక బిల్లు వచ్చింది. ఆ బిల్లుమీద చర్చ జరిగినప్పుడు, ఆ వివరాలు, ఆ స్వభావము తెలుస్తుందనుకొంటి. కాని భూమి పేదలకు పంచే కార్యక్రమం, Planning Commission వారు సూచించిన భూసంస్కరణలు అనేవి ఆంధ్రదేశంలో ఇంతవరకు జరగలేదు. ఈనాడు కూడ, ఈ బంజరు భూముల సమస్య వచ్చినప్పుడు అంతకు పూర్వం పరిష్కారమైనటువంటి [illegible] గస్తీలను తిరగ తోడడం ద్వారా జటిలమైన పరిస్థితులను కల్పించడం జరుగుతున్నదిగాని లక్షలాదిగా ఉంటున్న మధ్యరకపు రైతాంగానికి, వ్యవసాయ కూలీలకు ఈ భూములు ఇచ్చే సమస్య పరిష్కారం పేదరైతాంగానికి పేద రైతాంగానికి కాలేదు. చివరకు ఈనాడు మన రెవిన్యూ మంత్రిగారు ఈ సమస్య

ఇంతవరకే పరిష్కారం చేయటం లేదన్నమని ఒప్పుకొని చెబుతూ ఒక పెద్ద ఉపన్యాసంలో కొన్ని సుభాషితములు వదిలారు. ఇప్పుడు ఈ వర్షాన్ని ప్రాతిపదికంగా ఉన్నారిక. అందులోనుంచి నెర్లగొట్టు తామని అన్నారు. దానితోపాటు పంటభూములు పంటలకోల పెద్ద భూస్వామ్యంను వదలిపెడతామని అన్నట్లయితే సమస్య పరిష్కారంగా ఉండేది. కాని అటువంటి భూస్వామ్యంనుంచదని వరదా చాటుపెట్టి, సామాన్య సాగుచేసుకుంటున్నవారిగా ఉన్న పేద రైతాంగములోనే ఆ విధంగా వెళ్లగొట్టబడేవారిని పెంచడం చాలా విచారకరంగాను, అనుమానాస్పదంగాను ఉన్నది. ఈ పద్ధతి వలన బంజరు భూముల సమస్య పరిష్కారం కాదని చెప్పవలసి యున్నది.

ఇక పరిపాలనా విషయంలో. తెలుగు భాషను ప్రవేశపెట్టుటకు, ముఖ్యంగా ఈ అసెంబ్లీలో ప్రవేశ పెట్టుటకు తాము నిర్వహించిన పాత్ర ముఖ్యమైనది దానిని ఈ సందర్భములో అభినందిస్తున్నాము. కాని ప్రభుత్వంవారు తమ కృషిని సార్థకం చేయడంలో కాని, పరిపాలనను ముందుకు తీసుకు పోవడంలో గాని ఎంతవరకు కృషిచేశారు అనే విషయం వచ్చినప్పుడు, నేను చెప్పకుండానే ఈ మహాసభ వహించినటువంటి కృషిని పొగుడుతూ Times of India పత్రిక ప్రకటించిన అభిప్రాయాన్ని మీకు తెలియజేస్తాను. వారు దీనిని ఎంతవరకు దీనిని పాటిస్తారో దయచేసి తమద్వారా నేను మనవి చేస్తున్నాను.

(Times of India, June 27, 1960)

'USE OF TELUGU'

The Andhra Government appears tobe somewhat timid in introducing the use of Telugu in Government offices. Its plan to introduce Telugu "in practical stages" may become an excuse to slow down the pace of an overdue reform.

At present the Government intends to use Telugu at the taluka level in Audhra area and certain districts of Telangana. This is hardly an advance on the practie followed in the British days. Even at that time the people at the taluka level were free to use Telugu in dealing with the local officials. The first need is to prepare a glossary of easily understood words in Telugu for use in Government offices."

ప్రధానమైన పనిపూర్తి చేయకుండా మేము ప్రారంభిస్తున్నాము, ఎప్పుడో ప్రారంభించాము, తాలూకా level లో ప్రారంభిస్తున్నాము అనిచెప్పడం ఏదైతే

ఉన్నదో అదే మాత్రం చెప్పుకోదగిన అభివృద్ధి కాదని, ఇది ఆత్మవంచన, పర వంచన తప్పితే మరేమికాదు. ఇప్పటికిని పరిపాలనలో తెలుగు భాషను ఒక ప్రధానమైన భాషగా తీసుకు రాకపోవడం అవమానకరమైనటువంటి విషయం తప్ప మరేమికాదని ఇక్కడ నేను మనవి చేస్తున్నాను. తరువాత పరిపాలనా విషయం వచ్చినప్పుడు, అధ్యక్ష మహాశయా, చాల బాధతో కొన్ని విషయాలు చెప్పవలసి వస్తుంది. ఈ పరిపాలన ఈనాడు పార్టీ ప్రాబల్యంలో, పార్టీ జోక్యంతో ధ్వంసం చేయబడి, కలుషితం చేయబడి కంపు కొట్టుతున్నదని చాల బాధపడుతూ చెప్పు తున్నాను. మా నియోజకవర్గంలో ఒక పిల్లవాడు ఒకటవ తరగతిలో చేరాలంటే కాంగ్రెసు ఆఫీసుకు వెళ్లాలి, వాడు ఏదో Sub Committee పేరట. ఆ Sub Committee లో ఎవరున్నారయ్యా అంటే, కాంగ్రెసు అధ్యక్షుడు, కార్యదర్శి, కాంగ్రెసులో పనిచేసేటటువంటి టీచర్లు. ఒక విరహా యంత్రం ఈ మధ్యన ప్రారంభమైంది. ప్రభుత్వ ఉద్యోగులు తమయొక్క బ్రతుకు కోసం కాంగ్రెసు favours పొందుటకు కాంగ్రెస్ పార్టీలో జోక్యం చేసుకొని పనిచేయడం ఒక నిర్బంధ అలవాటుగా తయారు చేసుకొన్నారు. అట్లాగే ఎవరైనా ఒక పిల్లవాడు hostel లో చేరాలి అంటె కాంగ్రెసు ఆఫీసుకు మొదలు వెళ్లాలి, అట్లాగే అప్పులు కావాలంటే కాంగ్రెసు ఆఫీసుకు వెళ్ళాలి. ఇది ప్రస్తుతం జరుగుతున్నటువంటి పద్ధతి. సూర్యాపేట సమితిలో, Standing Committee సమావేశము 10 గంటలకు ప్రారంభం కావలసియుండగా, ఆ సమావేశాన్ని అట్లా ఆపి 12 గంటల దాక వేరే సమావేశము జరుగుతున్నది. ఆ సమావేశం అప్పుల పంపకం చేసుకొంటున్నారు అధ్యక్ష మహాశయా. అంటె అప్పులు రైతులకు ఇవ్వాలని కాదు. తమ మధ్య, తమ అనుయాయుల మధ్య భూస్వాముల మధ్య పంపకం చేసుకొంటున్నారు. కాంగ్రెసు నాయకులు అందరు కూర్చొని అప్పులు పంపకం చేసుకొంటున్నారు. ఇంజన్లు, ఆయిల్ ఇంజన్లు electric materials పంపకం చేసుకొంటున్నారు. 1959 సంవత్సరం నుంచి రైతులవద్ద నుంచి వచ్చిన దరఖాస్తుల కట్ట అక్కడ పడేసి, రైతులు ఏదో బావి త్రవ్వుకోడానికనో, పెంట వేసుకోడానికనో, అప్పుల కొరకు మొరపెట్టు కొంటూ దరఖాస్తులు పెట్టుకొంటె, వాటిని మూలవేసి, వచ్చిన డబ్బును వారిమధ్య సద్వినియోగం చేసు కొనే కార్యక్రమంలో నిమగ్నులైనారు. B.D.O. ఏమి చేస్తున్నాడంటే, ఈగలు తోలుకుంటూ కూర్చొన్నాడు. ఏమి సమావేశం అనివారిని అడిగితే, నాకు తెలియదు, ఏదో జరుగుతున్నదని అంటాడు. అదే విధంగా నల్లగొండ జిల్లా పరిషత్తు గురించి చెప్పుతాను. ఈ నాడు నల్లగొండ జిల్లా పరిషత్తులో కాంగ్రెసువ్యక్తి అధ్యక్షుడుగా ఉన్నాడు అనేది ఒక గారడీ, అధ్యక్షా. ఈనాడు ప్రజాస్వామికంలో ఒక గారడీ ప్రవేశపెట్టబడింది. అది ప్రస్తుత ప్రజాస్వామ్యంలో ఒక నూతన పరిణామం అనేది నేను మనవి చేస్తున్నాను. Original గా కమ్యూనిస్టు పార్టీ majority గా

ఉంటున్నటువంటి నల్లగొండ జిల్లా పరిషత్తు [illegible] కాంగ్రెసు [illegible] ఒక గొప్ప స్వాతికము. జిల్లా [illegible] (Exhibition) [illegible] విషయము, వాటిని చూచుటకు అన్ని ప్రాంతములనుంచి [illegible] పంపించుటకు ఉద్దేశింపబడింది. [illegible] వారిని, తమ అనుయాయులను ఏమి [illegible] తమకు కావలసిన వారిని, ఉపాధ్యాయులను, [illegible] అంటె ప్రతిపక్షం వారిని, కనీసం consult [illegible] తరువాత నల్లగొండ జిల్లాలో పంచాయతీబోర్డు అధ్యక్షులకు training [illegible] చేశారు. ఆ జిల్లాలో 400 లో 250 కి పైగా పంచాయతీ [illegible] పార్టీ వారు ఉండగా, కనీసం వారిని consult అయినా చేయలేదు. Members కు, పంచాయితీబోర్డు అధ్యక్షులకు training కోసం teachers ను నియమించారు. ఆ teachers ఎటువంటి వారు అంటె, ఏదీ పనిలేకుండా కాంగ్రెసు వారిని అనుసరించుకొని ఉన్నట్టి వారికి ఏదో డబ్బు ఇచ్చి teachers గా పెట్టబడినటువంటి వారు ఆ teachers కు ఆ పుస్తకాం లోతుపాతు ఏమి తెలియదు. పంచాయితీ అంటె అనలే తెలియదు. ఆ class లో కూర్చోలేక Congress అధ్యక్షుడు [illegible] మధ్యలోనే లేచిపోయారు. B.D.O. లు విసుగుపడుతున్నారు. ఆ B.D.O. పేరు చెప్పితే, అసలు ఉండడు కాబట్టి చెప్పను. కనుక ఈనాడు పరిపాలన అనేది [illegible] క్రింద నలిగి పోతున్నది తరువాత, గ్రామాలలో శాంతి భద్రతలు సంతృప్తికరంగా ఉన్నాయని చెప్పారు. మా నల్లగొండజిల్లాలో శాంతిభద్రతలు లేవని చెప్పుటకు మరల ఒకసారి చింతిస్తున్నాను. నల్లగొండ తాలూకాలో ఈనాడు 10 గ్రామాలలో 50 మందికి పైగా కార్యకర్తలు అపఖ్యాతిపాలై 107 సెక్షను క్రింద పెట్టబడినారు, దానికి నేరము ఏమి ఉండనవసరం లేదు, అధ్యక్ష, అనుమానం ఉంటె చాలును. ఎవరికి? కాంగ్రెసు అధ్యక్షునికి. ఆ కాంగ్రెసు అధ్యక్షునికి అనుమానం ఉంటె, పోలీసు వాళ్ళకు ఉండి తీరాలి. ఆ విధంగా ఈనాడు అక్కడ పరిస్థితులు ఉన్నాయి. అట్లాగే శిల్పకుంట అనె తాలూకాలో గంగారెడ్డి దేశముఖ్ గారు చెరువు మట్టిని కూడా తోలనివ్వకుండా ఆపుతున్నారు. ఇంత సాహసం వారికి ఎందుకు వచ్చింది అంటె, తాలూకా కాంగ్రెసులో వారు ఉపాధ్యక్షులయ్యారు. దాని పరిణామం చెరువు మట్టిపైన కూడా వారి ఆధిపత్యం వహించింది. దానిని అవకాశంగా తీసుకొని కాంగ్రెస్ కార్యకర్తలు ఒకరాత్రి మా కార్యకర్తల ఇళ్ళ మీదపడి ఇళ్ళలోని స్త్రీలను బయటికిలాగి వాళ్ళ తలలు పగలగొట్టారు. అదీ ఈనాడు జరుగుతున్న దౌర్జన్యము. అనేక గ్రామాలలో ఈ విధంగా జరుగుతున్నది. మరి దీనిని శాంతి భద్రతలని అనుకోవాలో, మరేమి అనుకోవాలో తెలియదు.

చివరకు కొన్ని ప్రధాన సమస్యలు ఎత్తుకుంటాను. మన ఆంధ్ర దేశము అభివృద్ధి పొందాలనే విషయం గురించి మనవి చేస్తాను. మన ఆంధ్ర దేశంలో

రాయలసీమ. తెలంగాణా ప్రజలు ఒక రోజే 70 లక్షలకు పైగా ఉంటారు. ఏటు ప్రజాసాయంతో అభివృద్ధి సాధించా. అభివృద్ధి సాధనం అనేదానికి అర్థం లేదు. తెలంగాణాలో 105 లక్షల ఎకరాలకు నీరు సౌకర్యము లేదు.

ఇక్కడి కష్టాలు అధికంగా తీసుకొనబడుతున్నాయి. తరి కొత్త ఆంధ్ర కంటె ఎక్కువ. కాని నీటి వనరుల సమస్య వచ్చినప్పుడు పోచంపాడు ప్రాజెక్టు విషయం యింకా ఆలోచనలో ఉన్నది. ఈ పోచంపాడు ప్రాజెక్టు తెలంగాణాకు అత్యవసరమైనదని 1956లో ఆంధ్ర ప్రదేశ్ ప్రారంభమైనప్పుడే తెలుసు. అప్పటినుంచి యిప్పటి వరకు ఆలోచనలోనే ఉన్నది. శంకుస్థాపనకు కూడ నిర్ణయించలేదు. నదీ జలాల వినియోగం సమస్య వచ్చినప్పుడు కేంద్ర ప్రభుత్వము వారు, చిన్న నీటి వనరులకు ప్రాధాన్యత యివ్వాలని ఏనాడో ప్రకటించి వున్నారు. కాని మన **P.W.D.** మంత్రిగారు చిన్న నదీజలాల పథకం యిప్పుడు తయారుచేయ బోతున్నామన్నారు. వివరాలు చెప్పమని అడిగితే వేరే ప్రశ్న వేయమని అంటున్నారు. నాలుగు ఏండ్ల తరువాత కూడ యింకా ప్రాథమిక ఆలోచనలోనే ఉన్నారంటే నదీ జలాల వినియోగం ఎన్నటికి అమలు రూపం దాల్చుతుందో ఊహించడానికి వీలు లేకుండా వున్నది. ఈ ప్రధాన సమస్యలు చూస్తే పూర్వ సమస్య పరిష్కారం అయిందా? బంజరు భూముల పంపకం జరిగిందా? నదీ జలాల వినియోగం జరిగిందా? పోచంపాడు ప్రాజెక్టు వచ్చిందా? సిద్ధేశ్వరం ప్రాజెక్టు వచ్చిందా? వీటికి ఏమి సమాధానం లేని, సంబంధం లేని గవర్నరు గారి ఉపన్యాసాన్ని గొప్ప ఉపన్యాసంగా, అభివృద్ధి సూచకంగా భావించడ మంటే నాకు మింగుడు పడటం లేదు అని చెబుతూ విరమిస్తున్నాను.

మిస్టర్ స్పీకర్: తిరిగి మధ్యాహ్నం 3½ గంటలకు సమావేశం అవుదాము.

(The House then Ayjourned)

(The House renssembled at half past three of the clock)

(Mr. Speaker in the Chair.)

*శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు (నందిగామ): అధ్యక్షా, గవర్నరుగారు తమ ఎడ్రెస్‌లో అనేక విషయాలు తడిమినారు. వారి ఎడ్రస్ ఏమీ పసలేని విషయంగా తయారైనది. వారు తమ ఎడ్రెస్‌లో చాలా విషయాలు పురస్కరించక పోవటం జరిగింది. సూపర్‌ఫిషియల్‌గా, పై పైన దానిని టచ్ చేయటం జరిగింది. తోకుగాపోయి, ప్రభుత్వ పాలసీలను వివరించటం జరుగలేదు. రాష్ట్రంలో ఉన్నటువంటి యదార్థ పరిస్థితులను వారు తెలియజేయలేదు. గవర్నర్ గారు లా అండ్ ఆర్డర్ గురించి చెప్పారు. ఎడ్మినిస్ట్రేటివ్ రిఫారమ్స్ గురించి చెప్పారు. అఫిషియల్ కరస్పాండెన్సు తెలుగు భాషలో జరిపే కార్యక్రమాన్ని కొన్ని ప్రాం

మిస్టర్ స్పీకర్ : ఏమైనా—కేబినెట్ మినిస్టర్ గురించి ఎత్తుకోకండి.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు : కేబినెట్ గురించి ఎత్తుకోవచ్చునా?

మిస్టర్ స్పీకర్ : కేబినెట్ గురించి ఎత్తుకోండి. అంతేగాని అందులో ఉన్న మంత్రిగురించి మాట్లాడటానికి వీల్లేదని రూలింగ్ ఇచ్చాను.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు : కేబినెట్ అన్నప్పుడు ప్రభుత్వ పాలసీ లన్నీ దానికిందనే చర్చించవలసి వస్తుంది. ప్రభుత్వ పాలసీలను చర్చించకూడదని తమరు రూలింగ్ ఇవ్వలేదు. గవర్నర్‌గారు కేబినెట్ క్రియేషన్ గురించి చెప్పలేదు అని అన్నాను. అది డేమ్‌ఫాక్ట్.

మిస్టర్ స్పీకర్ : మీరు కేబినెట్‌నుంచి పోయిన మంత్రినిగురించి మాట్లాడవద్దు మిగతా విషయాలు మాట్లాడండి.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు : సరేలెండి. మీరు చెప్పినది అంగీకరిస్తాను. ఇందులో ఏవేవి చెప్పలేదో వాటిని ఉదహరిస్తున్నాను అంతే.

మిస్టర్ స్పీకర్ : అసలు దానిని ఎత్తుకోవద్దని చెప్పాను.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు : Summary గా ఏవేవి చెప్పలేదో చెపుతున్నాను.

మిస్టర్ స్పీకర్ : నాకేమి తెలుసు మీరు ఏమి చెపుతారో.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు : Boat tragedy గురించి లేదని చెప్పాను. ప్రభుత్వ ఉద్యోగస్థుల కోరికల గురించి యిందులో ఏమీ ఉదహరించలేదు. ప్రక్కనున్న మద్రాసు గవర్నమెంటు Pay Commission Report publish చేసినది. దానిమీద ప్రభుత్వోద్యోగస్థులు కొన్ని అభిప్రాయాలు వ్యక్తం చేస్తూ వచ్చారు. దాని విషయం దీనిలో ఏమి mention చేయక పోవడం జరిగింది.

*శ్రీ పి. సుందరయ్య : అధ్యక్షా, Cabinet Ministers ఎందుకు వచ్చారు, ఎందుకు పోయారు అనే ప్రశ్న మాకు అవసరం లేదు. ఈ శాసన సభ ముందు ఒక మాజీమంత్రి ముఖ్యమంత్రి ఒకరి files ఒకరు చూశారని చెప్పారు. దానిమీద మేము ఏమైన మాట్లాడవచ్చా?

మిస్టర్ స్పీకర్ : మాట్లాడ కూడదు.

శ్రీ పి. సుందరయ్య : ఎందుకు మాట్లాడ కూడదు ?

మిస్టర్ స్పీకర్ : మాట్లాడకూడదు కనుక.

శ్రీ పి. సుందరయ్య : ఎందుకని మాట్లాడ కూడదు ?

మిస్టర్ స్పీకర్ : నా ruling కనుక. Because that has nothing o do with the Assembly.

శ్రీ పి. సుందరయ్య : ఏది Assembly ?

మిస్టర్ స్పీకర్ : ఇదే. Cabinet కు సంబంధించినవి మంత్రులు రావడం, పోవడం గురించి మాట్లాడ కూడదు.

శ్రీ పి. సుందరయ్య : మంత్రులు రావడం, పోవడం గురించి కాదు. వాళ్ళయిష్టం వచ్చిన వాళ్లు రావచ్చు; యిష్టం వచ్చిన వాళ్ళు పోవచ్చు. మాకు దానితో సరిసక్తిలేదు. మాజీ మంత్రి యితర మంత్రుల files లో అనవసరంగా ప్రజలకు వ్యతిరేకంగా జోక్యం చేసుకున్నారని ముఖ్యమంత్రిగారు చెప్పారు.

మిస్టర్ స్పీకర్ : Resignation యిచ్చిన మంత్రి ఆయనకు తోచినది చెప్పుకుంటాడు. దానికి reply అందుకు సంబంధించిన మంత్రి చెప్పుకుంటాడు. దానిని గురించి debate లేదు దీనితో దానికేమి సంబంధంలేదు అని rule ఉన్నది. ఆ ప్రకారంగా నేను ruling యిచ్చాను. ఇప్పుడూ అదే నా ruling. Discussion కు వీలే లేదని అందులో ఉన్నది. Minister లను తీసివేయడం, ఉంచడం అది అంతా Chief Minister గారి యిష్టం. ఆ contents అంతా మా ఎదుట చెప్పారు గనుక మేము discuss చేస్తాం అని అనడానికి వీలులేదని చెప్పాను.

శ్రీ పి. సుందరయ్య : అధ్యక్షా, మీరు యిదివరకు యిచ్చిన ruling, ఇప్పుడు యిస్తున్న ruling ... ...

మిస్టర్ స్పీకర్ : అప్పుడు అంతే, యిప్పుడు అంతే. దానిని గురించి ఏమీ మాట్లాడకూడదు.

శ్రీ పి. సుందరయ్య : దానిని గురించి ఏమి మాట్లాడడం లేదు. వాళ్ళు ఎందుకు వెళ్ళారు, ఎందుకు వచ్చారు అనేదానితో మాకు సంబంధంలేదు. కాంగ్రెసు మంత్రులు ఎప్పుడువస్తారు. ఎప్పుడుపోతారు ....

మిస్టర్ స్పీకర్ : కాంగ్రెసు మంత్రులు ఏమిటి, కమ్యూనిస్టు మంత్రులు ఏమిటి? మంత్రులు ఎవరైనా సరే.

శ్రీ పి. సుందరయ్య : అట్లాగే లెండి. కాంగ్రెసు మంత్రులు అయినా సరే కమ్యూనిస్టు మంత్రులు అయినాసరే. పాయింటు ఏమిటంటే — వాళ్ళను ఎందుకు తీసివేశారు. ఎందుకని పోయారు అనేది వస్తున్నాది. Formal గా business rules ప్రకారం ఒక file తెప్పించుకుని తన opinion ను record చేయడమే కాకుండా వారి statement ప్రకారం చాల అనవసరంగా పోయి పట్టుదలగా పోయి చేశారని చెప్పారు.

మిస్టర్ స్పీకర్ : దానికి ఆయన reply చెప్పారు.

శ్రీ పి. సుందరయ్య : ఎవరు reply చెప్పారు ?

మిస్టర్ స్పీకర్ : Chief Minister చెప్పారు.

శ్రీ పి. సుందరయ్య : వారు ఈ రకంగా files లో ప్రజలకు వ్యతిరేకంగా జోక్యం చేసుకున్నారని Chief Minister గారు మా ముందు చెప్పారు. వారిద్దరు కూడ ఒకరు మీద ఒకరు చెప్పుకున్నారు.

మిస్టర్ స్పీకర్ : చెప్పనివ్వండి. వారు ఇద్దరు contradict చేసుకున్నారు. దానిని ఎత్తుకోడానికి గాని discuss చేయడానికి గాని, అడగడానికిగాని, మాట్లాడడానికిగాని వీలులేదు.

శ్రీ పి. సుందరయ్య : ఏది అడగడానికి, మాట్లాడడానికి వీలులేదు ?

మిస్టర్ స్పీకర్ : ఈ విషయమై మాట్లాడడానికి ఏ విధంగాను వీలులేదు.

శ్రీ డి. సంజీవయ్య : మాజీమంత్రి చెప్పినటువంటిది గాని, ముఖ్యమంత్రి చెప్పినటువంటిదిగాని చర్చించరాదు. It is not open for debate at all

Sri G. Yellamanda Reddy: Why not?

Sri D. Sanjeevayya: No.

Sri G. Yellamanda Reddy: On a point of order, Sir, మాజీమంత్రి, ముఖ్యమంత్రి వారిద్దరి statements లో తీసుకువచ్చిన ముఖ్యమైన అంశం ఏమిటంటే.... ... ...

మిస్టర్ స్పీకర్ : దానితో మీకేమి సంబంధం :

Sri D. Sanjivayya: It is not open for debate, Sir.

Sri G. Yellamanda Reddy. As Cabinet they are responsible to the House because although they are forced to make a statement and the Chief Minister was forced to reply, not because he is a Congressman but because there is something that the House has to take into consideration. They have openly admitted that the ex-Minister has gone out of his way and has taken his file. In the same manner the Ex-Minister charged the Chief Minister. The whole matter is the concern of the House and we have every right to bring all these things.

Sri D. Sanjivayya:- That means he is questioning your ruling.

Mr. Speaker: After I give a ruling why do you discuss. I have nothing to do with the Congress Party or any party. I am concerned with the Assembly. As Speaker of this House I have given a final ruling. It is only a formal matter.

శ్రీ పి. సుందరయ్య:— అధ్యక్షా ....

Mr. Speaker: No, I am not going to listen. When a Minister resigns, he has a right to make a statement and the other gentleman i.e., the concerned i.e., the Chief Minister has to reply. There is an end of the matter. There can be no debate. We cannot take cognizance of the details.

శ్రీ పి. సుందరయ్య: నేను లేచినప్పుడు ముఖ్య మంత్రిగారు లేచి interfere కాకపోతే నేను కూర్చున్నాను.

Mr. Speaker: How can you go on. I have given my ruling. I am not going to listen. I am not going to reply. There is an end of the matter. I am not going to resile. Even the Leader of the Opposition or the Chief Minister must obey my rulings. So you have to obey my rulings.

శ్రీ పి. సుందరయ్య :- మీ rulings మేము ఒప్పుకున్నాము.

మిస్టర్ స్పీకర్ :— ఒప్పుకున్న తరువాత యింకేమి ఉన్నది.

శ్రీ పి. సుందరయ్య :- అధ్యక్షా, మీరు వినండి.

మిస్టర్ స్పీకర్ :- Ruling యిచ్చిన తరువాత యింక వినటంలేదు.

శ్రీ పి. సుందరయ్య :— మీ ruling ను question చేయడం కాదు, మేము అసలు మాట్లాడ కూడదనా మీ రూలింగు? అయితే శాసన సభలో వుండ కూడదనేనా మీ రూలింగు? చెప్పండి.

మిస్టర్ స్పీకర్ :— ఉండకూడదు అన్నానా?

శ్రీ పి. సుందరయ్య:— ఒక విషయం మీ దృష్టికి తీసుకు వస్తూ ఉంటే Chief Minister గారు explanation కొరకు లేస్తే కూర్చున్నాను. ఇప్పుడు నేను చెప్పేది వినకుండా ఏదో చెబితే ఎట్లా? మీ ruling ను ఎవరు question చేశారు?

మిస్టర్ స్పీకర్ :— అప్పుడు అదే ruling యిచ్చాను. ఇప్పుడు అదే ruling యిచ్చాను. మళ్ళీ నేను explain చేయవలసినది ఏమీ లేదు.

శ్రీ పి. సుందరయ్య:— ముఖ్య మంత్రి గారికి "అయ్యా, ఇంకొక మంత్రి బంజరు భూముల విషయంలో ఈ రకంగా అన్యాయం చేస్తున్నాడు. అది మీ portfolio కాకపోయినా మీరు interfere అయి న్యాయం చేయండి" అని చెప్పేదానికి వారు హక్కు ఉన్నదా? లేదా?

మిస్టర్ స్పీకర్ :— బంజరుభూముల పరిశీలకు సంబంధించినవి. ఇందులో అదేమి లేదు. వాళ్ళల్లో వాళ్ళ గోల.

శ్రీ పి. సుందరయ్య:— అందుకే నేను చెప్పేది కొంత వరకు విని తరువాత ruling యిస్తే మాకేమి అభ్యంతరంలేదు.

మిస్టర్ స్పీకర్ :— ఇచ్చాను గదా!

శ్రీ పి. సుందరయ్య:— ఏమి యిచ్చారు?

మిస్టర్ స్పీకర్:— మూడు రోజులనుంచి జరుగుతూనే ఉన్నది. కనుక దాని పైన ruling యిచ్చాను.

శ్రీ పి. సుందరయ్య:— ఏమిటి 3 రోజులనుండి జరుగుతున్నది?

మిస్టర్ స్పీకర్ :— దాని విషయం ఎత్తుకోకూడదని ruling యిచ్చాను.

శ్రీ పి. సుందరయ్య:— మాజీ మంత్రి అనవసరంగా యితర మంత్రుల జోక్యానికి వెళ్ళి అన్నిటికి వ్యతిరేకంగా చేశారు. అది చాల తప్పు అని చెప్పారు. ఊరికనే వచ్చి record చేయడమే కాకుండా యితర మంత్రులు యిచ్చిన పొరపాటు నిర్ణయాలను మార్చే దానికి ముఖ్య మంత్రికి కూడ అధికారం ఉన్నది అటువంటిది ఎప్పుడు చేయాలి? నిన్న వారు యిచ్చిన Statement లో మాజీ మంత్రి ఈ రకంగా ప్రజలకు వ్యతిరేకంగా, బలవంతంగా జోక్యం చేసుకుంటున్నారు. అది సరైన పద్ధతి కాదు అని చెప్పిన తరువాత "మీరు చాల మంచి పని చేశారు. ప్రజలకు వ్యతిరేకంగా ఆయన చేస్తూ ఉంటే జోక్యం కల్పించుకుని మంచి పని చేశారు. ఇంకా కొంత మంది మంత్రులు అట్లా చేస్తున్నారు. మీరు యింకా జోక్యం చేసుకుని ప్రజలకు వ్యతిరేకమైన నిర్ణయాలనన్నిటినీ త్రోసి వేయమ"ని debateలో చెప్పవచ్చునా, చెప్పకూడదా?

మిస్టర్ స్పీకర్ :— ఆ విషయం ఎత్తుకోకుండా మీరు ఏదైన చెప్పవచ్చు.

శ్రీ ఎ. సత్యనారాయణరాజు:— అధ్యక్షా, debate లో ఏమి చెప్పకూడదు అని ప్రతి పక్ష నాయకులు చెపుతున్నారు. అసలు డిబేట్ దాని పైన లేదు అని ruling యిచ్చిన తరువాత, debate లో ఏమి చెప్పవచ్చును, ఏమి చెప్పకూడదనే సమస్య ఎట్లా వస్తుంది?

శ్రీ పి. సుందరయ్య:— అధ్యక్షా, Rules లో clear గా ఉన్నది. మాజీ మంత్రి అయినా ఆయనకు యిష్టం వస్తే Statement చేయవచ్చు. Statement చేసిన తరువాత concerned Minister or any Minister pertaining to it can make a statement. On that date there will be no debate. అక్కడకు అది అయిపోతుంది. వాటిని గురించి debate లేక పోయినంత మాత్రం చేత మాజీ మంత్రి చెప్పిన దానిని గురించి గాని ముఖ్యమంత్రి చెప్పిన దానిని గురించి శాసన సభలో ఎప్పుడూ ప్రస్తావించ కూడదని rule ఎక్కడ ఉన్నది. ముఖ్యమంత్రి కొన్ని మంచి పనులు చేశారు. అటువంటి పనులు యింకా ఎక్కువ చేయమని ఎందుకు చెప్పకూడదు?

శ్రీ ఎ. సత్యనారాయణరాజు :— ప్రతిపక్ష నాయకులు వినదలచుకుంటే ఒక విషయం తెలుపుతాను. ఇలాంటి సంఘటనలు యితర రాష్ట్రాలలో జరిగినవి, లోక్‌సభలో కూడ జరిగినవి. అనేకమంది మంత్రులు వెళ్ళి పోవటం కూడ జరిగింది.

వెళ్లిపోయిన మంత్రులు ప్రజాస్వామ్యంగనుక రూల్సు ప్రకారంగా స్టేట్‌మెంట్ చేయడానికి అవకాశం యివ్వబడింది. ప్రజాస్వామ్య రాజ్యాలలో యిలాంటివారికి అవకాశం యివ్వబడింది. స్వేచ్ఛగా వారు తమ అభిప్రాయములు చెప్పడం, యీ సందర్భంలో నేను వెళ్లిపోతున్నాను అని వారు చెప్పడం, అందుకు ప్రధానమంత్రి గాని, ముఖ్యమంత్రిగాని సమాధానం యివ్వడం జరుగుతున్నది అంతే తప్ప, గతంలో దానిపై డిబేట్ జరిగినట్లు ఎక్కడా వినలేదు. ప్రతిపక్ష నాయకులు చాలా కాలం రాజ్య సభలో వున్నారు. పార్లమెంటులో వున్నారు. ఇలాంటి సంఘటనలు జరిగినవి. నేనుకూడ వున్నాను. ఎప్పుడుకూడా డిబేట్ అలవ్ చేయలేదు. వారు యిచ్చిన రూలింగ్ కూడ గతంలోవున్న సాంప్రదాయాన్ని అనుసరించే వున్నదేకాని యింకొక విధముగా జరుగలేదు, ఎందుకు యీ విషయమును యింతవరకు లాగు తున్నారో అర్థం కావడంలేదు. ముఖ్యమంత్రి చేసింది తప్పుగాని, మంత్రివర్గం చేసింది తప్పు అనిగాని చెప్పవలయునంటే అందుకు అనేక అవకాశాలున్నాయి తాము చెప్పినట్లుగా వారు విశ్వాస రాహిత్య తీర్మానం ప్రతిపాదించవచ్చు. ఇలాంటి రాజమార్గముండగా, తాము రూలింగ్ యిచ్చిన తర్వాతకూడ దీనిని పట్టుకొని సాగించ టం సబబుగాదని, ప్రతిపక్ష నాయకులను పునర్విమర్శ చేసుకోవలసిందిగా నేను వారిని కోరుతున్నాను.

శ్రీ పి. సుందరయ్య :- అధ్యక్షా, మంత్రిగారు ప్రిసిడెంటు చెప్పారు. నేనుకూడ చెబుతాను. బెంగాల్ శాసనసభలో సిద్ధార్థరాయ్... ... ...

శ్రీ ఎ. సత్యనారాయణరాజు :- బెంగాల్ సంప్రదాయాలను ఆంధ్ర శాసన సభలో ప్రవేశ పెట్టవద్దని నేను ప్రతిపక్ష నాయకులను కోరుతున్నాను.

శ్రీ పి. సుందరయ్య :- బెంగాల్ శాసనసభలో జరిగిన ప్రతిదీ యిక్కడ వర్తింపజెయ్యాలని నేను చెప్పడంలేదు. వారు శాసనసభలు గురించి చెప్పారు గనుక నేను ఇది చెబుతున్నాను. స్టేట్‌మెంటు చేసినప్పుడు దానిపై డిబేట్ ఉండదుగాని, ఆ స్టేట్‌మెంటులోని అంశాలను తీసుకొని తరువాత ప్రభుత్వ చర్యలను విమర్శించడం గాని, బలపర్చడానికిగాని ప్రతి సభ్యునికి హక్కు వుంది. అది లేదు అంటున్నారు మీరు. అందుకే నేను అడుగుతున్నాను. అది ఏ రూల్ ప్రకారంగా లేదు అంటారు?

మిస్టర్ స్పీకర్ :- మీరింకేమైనా చెబుతారా? అంతా చెప్పిన తరువాత నేను ఫైనల్‌గా నా రూలింగ్ యిస్తాను. మధ్యలో నేను యింటరప్ట్ చేయదలచు కోలేదు.

శ్రీ పి. సుందరయ్య :- ఈ విషయాన్ని జాగ్రత్తగా ఆలోచించమని నేను మిమ్మల్ని కోరుతున్నాను. అధ్యక్షా, మాజీ మంత్రిగారు తాము ఎందుకు వెళ్లిపో

మిస్టర్ స్పీకర్ :— ఉండేవారు ఏమి చేస్తారో నాకు తెలియదు.

శ్రీ పి. సుందరయ్య - నేను మీకు చెప్పేదేమంటే. ప్రజల అభిప్రాయాన్ని ప్రతిబింబించేటంత కాలము యీ రూల్సును రివైజ్ చేయడానికి, యితర రెసిడ్యువల్ పవర్స్ కలిగి వుండడానికి అధికారముంది. మీకు ఆ అధికారం లేదని నేను ఎప్పుడూ చెప్పలేదు. అయితే ఆ అధికారాన్ని వినియోగించి రూలింగ్ యిచ్చేటప్పుడు, తాము యీ విషయాలనుకూడా ఆలోచించండి. మనది ప్రజాస్వామిక రాజ్యం, సోవియట్ రష్యావలె, చైనావలె నియంతృత్వ రాజ్యం కాకపోతే కాకపోవచ్చు మనది ప్రజాస్వామిక దేశం—అయితే ధనికుల ప్రజాస్వామికమా, పేదల ప్రజాస్వామికమా అనేది ..., ...

మిస్టర్ స్పీకర్ :- ఆ యా దేశాలలో నయినా, వారు రహస్యంగా మాట్లాడుకోరా .... ?

శ్రీ పి సుందరయ్య :- ఇక్కడ బహిరంగంగా మాట్లాడుటంటేనే చర్చించడానికి వీలులేదని మీరు రూలింగు యివ్వబోతుంటే అక్కడ రహస్యంగా మాట్లాడితే దానికి ఎటువంటి రూలింగ్స్ యివ్వాలో నాకు తెలియదు.

నేను తెలియ జేసేదేమంటే— ఆ రోజున చర్చకు అవకాశంలేదు. కాని, ప్రజలకు సంబంధించిన, పరిపాలనకు సంబంధించిన విషయాలు శాసనసభ ముందుకు వచ్చినప్పుడు వాటిలోని మంచి చెడ్డలను చెప్పడానికి ప్రతి శాసన సభ్యునికి హక్కు వుంది; ఆ హక్కు లేదు, వాటిని గురించి మాట్లాడడానికి వీలులేదు అని చెబితే యిదెక్కడి పార్లమెంటరీ ప్రజాస్వామ్యమో నాకు అర్థం కావడంలేదు. సోవియట్ రష్యాలోను, చైనాలోను ఆ స్పీకర్ ఎలా చెబుతారో నాకు తెలియదనుకోండి. వారు తెలియజేసిన స్టేట్మెంట్సులోని అంశాలను తీసుకొని మాట్లాడడానికి, విమర్శించడానికి, యికముందు చేయకూడదని చెప్పేదానికి శాసన సభకు హక్కువుంది. ఆ హక్కును తీసివేస్తే యిక యీ శాసనసభ ఏమి పనిచేస్తుందో నాకు అర్థం కావడం లేదు. అందువలన ఆ విధంగా చెప్పే హక్కును తీసివేయడం న్యాయం కాదని నేను చెబుతున్నాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య: అధ్యక్షా, రూల్సు ప్రకారంగా డిబేట్ను నిషేధించేందుకు రెండు సందర్భాలున్నాయి. ఇప్పుడు మనం చర్చిస్తున్నది అందులో ఒక సందర్భం. అది— "There shall be no debate on such statement, but after it has been made, a Minister may make a statement pertinent thereto." అనేది. తరువాత, కాలింగ్ అటెన్షన్

వారు కారణాలను ఈ స్టేట్‌మెంట్‌లో చెప్పారు. అందుకు మంత్రివర్గము నుండి రాజీనామా చేసినవారు ఇచ్చినది. అసెంబ్లీ రూల్సు ప్రకారం ఆ స్టేట్‌మెంటుపై ఆ రోజున ప్రత్యేక డిబేట్ వుండదు. Rule 76 says:

"(3) Such statement shall be made after questions and before the list of business for the day is entered upon:

(4) There shall be no debate on such statement, but after it has been made, a Minister may make a statement pertinent thereto."

అయితే ఆరోజున డిబేట్‌కు అవకాశం వుండదు. ఆ తరువాత మాజీ మంత్రి చేసిన స్టేట్‌మెంట్‌లోని అంశాలను తీసుకొని వానిపై డిబేట్ చేయవచ్చును. ప్రజలకు అనుకూలంగా వుందో, వ్యతిరేకంగా వుందో ఆ విషయాలను చెప్ప వచ్చును. అంతేగాని దానిని, ఆ తరువాత చర్చించ కూడదని రూల్సు ఆఫ్ ప్రొసీజర్‌లో ఏమీ లేదు. అయితే, అదే రూల్‌లో మీకు సర్వాధికారాలు యిచ్చి వున్నారు. దానిప్రకారంగా మీరు రూలింగ్ యివ్వవచ్చు. శాసనసభా రూల్సులో లేకపోయినప్పటికీ, మీకు ఆల్ రెసిడ్యువల్ పవర్స్ వున్నవి. అధ్యక్ష స్థానంలో వున్నారుగనుక మీకు యీ రూల్సును రిలైజ్ చేసే అధికారం కూడ వుంది. దాని ప్రకారం మీరు రూలింగ్ యివ్వవచ్చును. కాని, నేను మీ ముందు పెట్టే విషయ మేమంటే, ఒక మాజీమంత్రి, ముఖ్యమంత్రి ప్రజలకు సంబంధించిన కొన్ని విషయాలు శాసన సభ ముందు పెట్టినప్పుడు అది ఆ రోజున చర్చకు అవకాశముండదు. అందులోని అంశాలను తీసుకుని, అవి ప్రజలకు మంచివనో చెడ్డవనో చెప్పడానికి, మంచివైతే అటువంటి పనులు చేయమని, చెడ్డవైతే యివి ప్రజల అభివృద్ధికి ఏ మాత్రము తోడ్పడవు గనుక వాటిని చేయవద్దని చెప్పడానికి శాసనసభకు అవకాశముంది. ఒక మంత్రిని ఫలానా కారణాలవలన తొలగించామన్నారు, నిజానికి, చాలా మంచికారణమువలన తొలగించారు. ఇంకా యిటువంటి మంత్రులు, మాకు తెలిసినంతవరకు ఉన్నారు. వారిని కూడా తొలగించమని చెప్పడానికి, శాసన సభకు అవకాశముంది, అయితే, ఆ అంశాలనే చర్చలలోకి తీసుకరాకూడదనే మీ రూలింగ్ ప్రజాస్వామ్య దేశాలకు అనుకూలించదనుకుంటాను. ఇంకొక దేశాలలో సోవియట్ రష్యా మొదలగు దేశాలలో ... ...

మిస్టర్ స్పీకర్ :— అక్కడ స్పీకరు లేడు, రూలింగ్స్ లేవనుకుంటాను. ఇది ప్రజాస్వామ్యం గనుక యిక్కడ స్పీకర్ రావలసివచ్చింది.

శ్రీ పి. సుందరయ్య :— అక్కడా స్పీకర్ ఉన్నారు.

విషయములో కూడ వస్తుంది. తమరు దానిని అలౌ చేయవచ్చు. "A member may, with the previous permission of the Speaker, call the attention of a Minister to any matter of urgent public importance and the Minister may make a brief statement or ask for time to make a statement at a later hour or date.

(2) There shall be no debate on such statement at the time it is made."

కాలింగ్ అటెన్షన్కు ఇచ్చిన సబ్జక్టుమీద తరువాత ఎప్పుడైనా చర్చ సందర్భంలోగాని, మరే సందర్భంలోగాని మెన్షన్ చేయకూడదని ఎక్కడాకూడ లేదు. ఇప్పుడు, యీ సబ్జక్టుమీద కావాలని ప్రత్యేకంగా డిబేట్ చేయడమా, లేదా అనేది వేరు సంగతి కాని రెస్పాన్సిబులైనటువంటి మంత్రిగారు స్టేట్మెంటు చేస్తారు, జవాబు చెప్పవలసిన మంత్రిగారు జవాబు ఇస్తారు. ఈ రెంటింటికీ ప్రొవిజను ఉన్నది ఇప్పుడు. ఇది అసెంబ్లీ ప్రాపర్టీ అయిపోయింది కాని, సీక్రెట్ కాదు. సీక్రెసీ లేకుండా కాన్స్టిట్యూషనల్గా, లెజిస్లేటివ్గా పబ్లిక్ ఇంపార్టెన్స్తో ఇష్యూస్ వచ్చినప్పుడు వెంటనే డిస్కస్ చేయవద్దన్నారేగాని ఆ తరువాత ఎప్పుడైనా చేయవచ్చు. ఉదాహరణకు, మంత్రిగారు కాలింగ్ అటెన్షన్కు జవాబు చెప్పినప్పుడు ఆ సబ్జక్టుమీద అప్పుడు చర్చ చేయడానికి వీలులేదు. అప్పుడప్పుడు మేము తొందరపడి చేస్తూంటాము; తమరు జాగ్రతగా కంట్రోలుచేసి, మాట్లాడడానికి వీలులేదని చెబుతూంటారు. రూలు ప్రకారం మేము అంగీకరిస్తున్నాము; మీమాట వింటున్నాము. కాలింగ్ అటెన్షన్కు వారిచ్చిన సమాధానంమీద ఆధారపడి మరొక సందర్భంలో యీ విషయాలు ఇట్లావున్నాయని మేము ఉదహరించినపుడు మీరు కాదు అనడంలేదు. ఇప్పుడు రెంటింటిమీద చర్చచేయడానికి వీలులేదు అది రూల్సులో క్లియర్గా ఉన్నది. "There shall be no debate on such statement." దీనికి దానికి ప్రసంగములోకూడ ఏమీ తేడాలేదు. కాలింగ్ అటెన్షన్మీద జవాబిచ్చినప్పుడు ఇక చర్చచేయడానికి వీలులేదు.

"There shall be no debate on such statement at the time it is made" ఇక్కడ. రెస్పాన్సిబులైన మంత్రిగారు స్టేట్మెంటు ఇవ్వడంతోటే ఆగిపోదు. సబ్జెక్టులో వున్న దానికి సంబంధించిన మంత్రిగారు స్టేట్మెంటు ఇవ్వాలి. అంతటితో అది ఆగిపోతుంది. When the statement was made, no debate shall be allowed. But here there is another provision i.e. there shall be no debate on such statement., but after it has been made a Minister may make a statement pertinent thereto." రెస్పాన్సిబులైన మంత్రిగారు స్టేట్మెంటు

ఇవ్వడంతో ఆగిపోకుండా ఇంకొక మంత్రికి జవాబు చెప్పే అవకాశం ఇవ్వారు. ఈ రెండింటిలోవున్న కంటెంట్ ఒకటే. ఆ స్టేటుమెంటుమీద డిస్కషన్ చేయకూడదని మీతో మేము ఒప్పుకుంటున్నాము. రూల్సుకూడ క్లియరుగా ఉన్నాయి. అంతే గాని, యీ పాయింట్సుమీద తరువాత ఎప్పుడూకూడ మాట్లాడకూడదు, దీనిని రెయిజ్ చేయకూడదు అని ప్రొహిబిటరీగా ఎక్కడాలేదు. కాలింగ్ ఎటెన్షన్‌కు చెప్పిన సమాచారం మీద తరువాత ఎప్పుడైనా మాట్లాడితే తప్పు చెప్పడానికి ఆవడంలేదు. కాన్‌స్టిట్యూయన్సీకి, ఇతర ప్రజలకు సమాచారం వస్తుంది కనుక ఎక్కువ సమాచారం ఇవ్వడం దాగానే ఉంటుంది. మీరు కూడ అవకాశం ఇచ్చి, సహాయపడుతున్నారు. రిటైరయిన మంత్రి, జవాబు ఇచ్చేటోపలసిన మంత్రికూడ క్లియర్‌గా స్టేట్‌మెంట్స్ ఇచ్చుకొనేటంతవరకు చర్చలో దిగడానికి వీలులేదు; చర్చ చేయకూడదు. చర్చకు అవకాశం ఇస్తే కాంట్రోవర్సీ వస్తుందని అట్లా చేశారని అనుకుంటాను. ఇప్పుడు ఇద్దరూకూడ స్టేట్‌మెంట్స్ ఇవ్వడం జరిగిపోయింది. So, they have become the Assembly's property. అసెంబ్లీలో ఇక దానిని గురించి మాట్లాడకూడదని ప్రొహిబిటరీగా ఎక్కడాకూడలేదు. పబ్లిక్ స్టేట్‌మెంటు వచ్చినది. కాలింగ్ అటెన్షనులోకూడ అంతే ఉన్నది. మంత్రుల స్టేట్‌మెంట్స్ అయిపోయినతరువాత, ఎప్పుడైనా ఫాక్ట్సుమీద ఆధారపడి మాట్లాడవచ్చును. రిటైరయిపోయే మంత్రిగారు తమకువున్న డెమోక్రాటిక్ పొజిషన్, ప్రొసీజరు, కాబినెట్‌లోని బాధ్యత మున్నగువాటిని గురించి చెప్పారు. వీరు, నేను ఓత్ ఆఫ్ ఎలిజియన్స్—తీసుకున్నాము. నాకు బాధ్యత వున్నది. నేను ఆ సీక్రెట్ పేపర్స్ బైటపెట్టడానికి వీలులేదు, బయటపెట్టను అన్నారు. ఇక్కడ. ఆ కాగితాలను బయట పెట్టండి అని అడగడానికి మనకు అవకాశంలేదు. అసెంబ్లీ పబ్లిక్‌బాడీ. అసెంబ్లీ ద్వారా ఎన్నుకోబడిన మినిస్ట్రీ అసెంబ్లీకి బాధ్యతగలది అందువల్ల, స్టేటుమెంటు ఇస్తున్నానని, వారు స్టేటుమెంటు ఇచ్చారు. రిటైరయిన మంత్రిగారిచ్చిన స్టేటుమెంటులో వారుచెప్పినది కరక్టుకాదు, వారు చెప్పినదానికి నేను తీసుకున్న స్టాండ్ యిది అని ముఖ్యమంత్రిగారు చెప్పారు. (ఇక్కడ ముఖ్యమంత్రిగారు, మరొకచోట మరొక మంత్రి అవవచ్చు) అందులోవున్న పొరబాటు ఫలానా అదికూడ చెప్పారు. మనముందు, యీరెండు ఫాక్ట్సు ఉన్నాయి. కాంట్రవర్సీలోకి దిగితే చిక్కువస్తుంది కాని, పబ్లిక్ కన్‌సెర్న్ అయి, కాన్‌స్టిట్యూషనల్ పొజిషన్ ఉండి నప్పుడు మెన్షన్ చేయడానికి అవకాశం ఉన్నది. కాలింగ్ అటెన్షన్ క్రిందనో, హాఫ్ అవర్ డిబేట్ క్రిందనో. రెండుగంటల చర్చ క్రిందనో తేవడానికి వీలు లేదేమో — అదికూడ ఉన్నదనే నా నమ్మకం. ఏమైనా, ఇప్పుడు దానికెవరూ తయారుగా లేరు, అందువల్ల. ప్రత్యేకంగా చర్చించడానికి వీలులేదు కాని, ఇతర

సందర్భాలలో మెన్షన్ చేయడానికి రూల్సు ప్రొహిబిటు చేయడం లేదని నేను సబ్మిటు చేస్తున్నాను.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు: అధ్యక్షా, ఇప్పుడు డిబేటు అంటే ఏమిటి అనే crux of the problem. మంత్రులయొక్క స్టేట్‌మెంటుపై చర్చ చేయకూడదని రూల్సులో ఉన్నది. దానిపై ఎవరికీ, ఏవిధమైన అభ్యంతరమూ లేదు. స్టేటుమెంటు చేసిన రోజునగాని, మరొకప్పుడుగాని, ముఖ్యమంత్రిగారి స్టేట్‌మెంటుపైగాని, మరే మంత్రిగారి స్టేటుమెంటుపైగాని చర్చచేయకూడదని రూల్సు కేటగారికల్‌గా చెబుతున్నాయి. కాని, స్టేటుమెంటులలో ఇచ్చిన సమాచారమును పబ్లిక్‌గాని శాసనసభ్యులుగాని ఏ సందర్భములోకూడ మెన్షన్ చేయకూడదు, జరిగినట్టు మాట్లాడి అంటే అది ఎట్లా సాధ్యమో నాకు అర్థం కావడంలేదు. ముఖ్య మంత్రిగారి స్టేటుమెంటును ఒక రిజల్యూషను ఫారములోనో, మరొక రూపములోనో తెచ్చి చర్చచేసినాము అంటే అది అవుట్ ఆఫ్ ఆర్డర్ అవుతుంది. కాని, ఫలానా విషయం ముఖ్యమంత్రిగారు చెప్పారు. అది చాల బాగుంది, వారు ఎప్పుడూకూడ ఇట్లాంటి విషయాలలో యిట్లాగే చేస్తూ ఉండాలి అని చెప్పవలసుకొన్నాము అను కోండి. అది వారిచ్చిన స్పిరిట్‌కు ఏవిధంగా విరుద్ధంగా ఉంటుందో నాకు అర్థం కావడంలేదు. డిబేటు అంటే మనం బిల్లులను, రిజల్యూషనులను చర్చ చేస్తూంటాము. దీనిని ఆ రూపంలో చర్చకు తేకూడదని వాని ఉద్దేశము తప్ప అంతకంటె ఏమీలేదు. ప్రిసిడెంట్సు కూడ ఉన్నాయి. ఇదివరకు, కీ. శే. శ్రీ ప్రకాశంగారు రాజీనామా చేసినప్పుడు బ్రహ్మాండమైన స్టేట్‌మెంటు చేశారు వారు అందులో చెప్పిన విషయాలను కొన్ని సంవత్సరాలవరకు అన్ని పార్టీలవారుకూడ ఉపయోగించడం జరిగింది. శాసనసభలోను, బయటకూడ ఉపయోగించినాము. ఆ తరువాత, శ్రీ లచ్చన్నగారు కర్నూలులో ఘాటుగా ఒక స్టేట్‌మెంటు చేశారు.

శ్రీ ఎ. సత్యనారాయణ రాజు: వెలుపల వారు చేయవచ్చు. మేము చేయవచ్చు — అంతా చేయవచ్చు.

Sri Pillalamarri Venkateswarlu:- The Hon. Minister for Public works cam to my rescue, Sir.

వెలుపల మనం ఏదైనా చెప్పవచ్చు: దానికి ఎవరికీ అభ్యంతరంలేదు.

We are not making it the subject-matter for discussion but at the same time we are just mentioning that such and such a thing has happened. శ్రీ లచ్చన్నగారు స్టేట్‌మెంటు ఇచ్చినప్పుడు శ్రీ నల్లపాటి వెంకటరామయ్యగారు స్పీకరుగా ఉన్నారు వారు ప్రొసీడింగ్స్

ఆఫ్ ఇన్ఫర్మేషన్ అంగీకరించారు: [illegible] నేను సిద్ధంగా ఉన్నాను. అప్పుడు అంటటి పద్ధతి [illegible] తీర్చుకోవడం జరిగింది అపతలివారు [illegible] మేము చెప్పేదానికి ప్రిసిడెంట్స్ అనుకూలంగా [illegible] నేను అనను. స్వీకరుగా తమకు [illegible] అనవచ్చు. But, it affects the rights of every member of the House, Mr Speaker. మేము దానిని [illegible] చేయదలచుకోలేదు. కాని, [illegible] అందరికీవున్న అవకాశం ఇక్కడ లేదని చెప్పడానికి [illegible]

శ్రీ ప్రకాశంగారు ఇచ్చిన స్టేటుమెంటు మీకు [illegible] 10, 15, నిముషాలు చేసిన స్టేటుమెంటు కాదు అది. [illegible] వచ్చిన స్టేటుమెంట్లు కాదు. అనేక ఎలిగేషన్సుతో [illegible] స్టేటుమెంటును [illegible] చేసారు దానిని బడ్జెటు సెషన్‌లో అందరూ ఉపయోగించు కున్నారు—on the floor of the House. స్వీకరుగా వున్న [illegible] పెట్టేవారు కాదు-పార్లమెంటరీ అనుభవం బాగా వున్నవారు. ఈ [illegible] రూలింగు ఇవ్వకుండా మాకు టైము ఇస్తే ఇతర దేశాలలో ఏవిధంగా పార్లమెంటరీ ప్రాక్టీసు ఉన్నదో పరిశీలించి తమ ముందు పెట్టి నేను చెప్పేది [illegible] సిద్ధంగా వున్నాను. దీనిని ఎట్లా bar చేయగలరో అర్థం కావడంలేదు. ఈ విషయాన్ని అంతను closed bookగా ఎట్లా పెట్టగలరు? How impractical will that decision be if you come to that conclusion? మేము చెప్పేదానికి adverse గా మీరు తీర్పును ఇవ్వదలచుకుంటే I request you to give me time so that I may produce more information on this to you, Sir

*శ్రీ పి. సత్యనారాయణ:— అధ్యక్షా, తాము ఇదివరకు ఇచ్చిన రూలింగు లో ministerial crisis గురించి సుబ్బారెడ్డిగారు చేసిన స్టేటుమెంటు, దానిపై ముఖ్యమంత్రిగారు ఇచ్చిన సమాధానం, రెండూ debatable points గాను అవి మాత్రమే చెప్పారు. ఈ రెండింటిని డిబేటు చేయాలనే ఉద్దేశం శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు గారికి కూడా లేదు. అయితే డిబేటు చేయవద్దు అన్నంత మాత్రాన act of resignation, act of acceptance of resignation, ఈ రెండింటిని quote చేయవద్దు అని తమ యొక్క రూలింగులో ఒక భాగంగా లేదు. అందుచేత కాబినెట్ క్రైసిసును గురించి quote చేయడాన్ని తమ రూలింగు ఇది వరకు ఏమీ ban చేయలేదు. అది నా మొదటి సబ్మిషన్. ముఖ్యమంత్రిగారు

చెప్పిన జవాబులో ఏ ఏ కారణాలను పురస్కరించుకుని ఆయన రిజైన్ చేసే అవసరం వచ్చిందో, దానిని accept చేయవలసిన అవసరం వచ్చిందో చెప్పారు. దానిని మేము dispute చేయడం లేదు. కాని ఏ కారణాలను పురస్కరించుకొని ఆయన ఈ situation కల్పించారో ఆ కారణాలను quote చేసే హక్కు ఉంది. రిజిగ్నేషన్ ఇచ్చినదానిని quote చేయడమే కాకుండా రిజిగ్నేషన్ accept చేయడానికి ముఖ్యమంత్రి గారు చెప్పిన కారణాలలో కొన్నింటిని మాకు అవసరమైనప్పుడు మేము quote చేసుకునే హక్కు మాకు ఉందని దానిని మీ రూలింగు ban చేయలేదని నా అభిప్రాయం.

*శ్రీ ఆర్. లక్ష్మీనరసింహందొర: అధ్యక్షా, ప్రతిపక్ష నాయకులైన శ్రీ సుందరయ్యగారు raise చేసిన పాయింట్లు రెండు, నేను గ్రహించినంతవరకు. పోనుపోను డిస్కషన్ పెరిగి ఇతర అంశాలు వచ్చాయి. వారు raise చేసిన పాయింట్లు నేను అర్థం చేసుకున్నది ఇది. ముఖ్యమంత్రిగారు బైటకు వెళ్ళిపోయిన మంత్రిగారు చేసిన స్టేటుమెంట్లు డిబేటు చేయకూడదనే ప్రొహిబిషన్ ఆ ఒక్క నాటిదా, ఎల్లకాలం ఉండేదా అనేది ఒకటి. తమరు ఆవేళ ఇచ్చిన రూలింగు ఆగంటకే దాని ఫోర్సు ఉంటుందా, లేక, చేర్‌నుంచి వచ్చిన రూలింగ్సు సర్వకాల సర్వావస్థల యందు అధికారంలో ఉంటాయా—[illegible]. పార్లమెంటరీ సాంప్రదాయం ఏమిటంటే కాబినెట్‌లో రిలేషన్సు. వారి రహస్యాలు బైటకు పోకూడదని వారు అన్యోన్యంగా ఉంటున్నారని ప్రతీతి. పార్లమెంటు భావించవలసిందని వారిలో ఎప్పుడైనా ఏదైనా భేదాభిప్రాయం వచ్చి ఒకరు బైటకు వెళ్ళిపోతే limited scope తో స్టేటుమెంటు చేయాలని మన రూల్సులో ఉంది, పార్లమెంటరీ సాంప్రదాయాన్ని quote చేస్తూ రూల్సు చేసుకున్నాము. వెళ్ళిపోయే మంత్రిగారు స్టేటుమెంటు ఇవ్వడం, అవసరమైన సమాధానం ముఖ్యమంత్రిగారో మరొక మంత్రిగారో చెప్పడం—అది జరిగిపోయింది. దానిమీద డిబేటుకూడదు అని ఉన్నది. గోపాలకృష్ణయ్యగారు మరొక రూలు తెచ్చారు—Calling attention సందర్భంలో డిబేటు చేయకూడదని ఉందనే విషయం. Calling attention raise చేసినపుడు మంత్రిగారు జవాబు చెప్పినపుడు at the time it is made డిబేటు చేయకూడదని ఉంది. Calling attention సందర్భంలోనే at the time it is made డిబేటు చేయకూడదని ఉండడం. మంత్రిగారెవరైనా కాబినెటు నుంచి బైటకు వెళ్ళిపోయే సందర్భంలో చేసే స్టేటుమెంటు విషయమై డిబేటు ఉండకూడదని అన్నపుడు అటువంటి condition, limitation ఏమీ లేకపోవడం గమనిస్తే బాగా తెలుస్తుంది. అంటే calling attention సందర్భంలో ఇది limited, మంత్రి బైటకు పోయిన సందర్భంలో absolute. Calling attention సందర్భంలో తక్షణమే డిబేటు చేయకూడదని ఉంది. ఎవరైనా మంత్రి బైటకు పోయినపుడు చేసిన స్టేటు

మెంటుపై కూడా ఏ రోజున ఆ స్టేటుమెంటు చేసారో ఆ రోజున మాత్రమే డిబేటు చేయకూడదని ఉద్దేశం అయినట్లయితే ఆ సందర్భంలో కూడా at the time when it is made అనే పదాలను పెట్టి ఉండేవారు.

శ్రీ పి. సుందరయ్య: For ever అని ఏమైనా అన్నారా? No debate on these things shall take place for ever అని అంటే మాకు హక్కు లేదు అని అనుకోవచ్చును. లేనపుడు ఎందుకు డిబేటు చేయకూడదు?

శ్రీ ఆర్. లక్ష్మీనరసింహందొర: This is an interpretation of the rules and terminology used in Rules—ఒకచోట prohibition అనేది express గా ఉంది. ఒకచోట prohibition లేదు: at the time when it is made ఒక లిమిటేషన్ పెట్టారు. Calling attention సందర్భంలో ఏ రోజున అయితే మంత్రిగారు స్టేటుమెంటు చేస్తారో ఆనాడే డిబేటు చేయకూడదని అన్నారు. మంత్రి ఎవరైనా బైటకు వెళ్ళిపోయినప్పుడు ఏనాడైతే స్టేటుమెంటు చేస్తారో ఆనాడు మాత్రమే డిబేటు చేయకూడదని అభిప్రాయం అయితే ఆరకంగా రూలులో పెట్టి ఉండేవారు, ఇది అంతా ఆలోచించే తమరు రూలింగు ఇచ్చారు.

శ్రీ పి. సుందరయ్య: అలా అయితే for ever అని పెట్టుకునే వారము.

Sri R. Lakshminarasimham Dora:— It is an absolute prohibition, whereas in the other case it is a qualified prohibition. Let us now understand the rules. Where the rules are absent, we have to take it as 'absolute prohibition' that it should not be debated. You have given a ruling that it should not be debated. It does not mean that we can circumvent the rules at another moment or hour and bring it for debate. Where the rules say that it should not be debated, we should not debate it whether it is the same day or some other day. I say that it is an absolute prohibition on the strength of this rule. Sri Vavilala Gopalakrishnayya quoted the latter clause 'at the time it is made'. Let us see what the intention of the rule maker was. The intention of the rule-maker was that it should be an absolute prohibition. Otherwise, the rule would have said: 'No, it cannot be debated that day only or at that moment. So, it is clear. తమరు పాకల్యంగా ఆలోచించే ఆ రూలింగు ఇచ్చారు, ఆనాడు కాక మరొకనాడు డిబేటు చేయవచ్చును అంటే

what is the purpose in making it secret. మంత్రుల రహస్యాలు బయటపెట్టి డిబేటు చేయకూడదనే ఉద్దేశంతో ప్రొవిజన్స్ పెట్టారు. ఎవరు బయట మరొకరు డిబేటు చేయకూడదు అంటే ఏమి ప్రయోజనం. కొందరి మధ్య గానివారి లో మంత్రికి మంత్రికి గల అన్యోన్య సంబంధాలు బహిర్గతం చెయ్యకూడదని. ఆ కారణం చెప్పినప్పటికీ గల మంత్రి వర్గంలోని మంత్రుల అన్యోన్య సంబంధాలు బైటకు రాకూడదనే ఆలా కూడా పెట్టడంలో గల ఉద్దేశం. The only exception is when a Minister goes out, he will make a statement and another Minister or Chief Minister will give a reply, and that should not be made a subject-matter of discussion. తమరే గ్రహిస్తారు; నేను చెప్పనక్కరలేదు. దాని ఉద్దేశమే అది. ఇదివరకే తమరు ఒక రూలింగు ఇచ్చారు. ఆ ఒక్కనాటికే ఇచ్చారా? తమరు ఇచ్చిన రూలింగ్సు ఒక గంటకా? ఒక రోజుకా? for all time until you change the ruling for other reasons. తమరు రూలింగ్ ఏమని ఇచ్చారు, అక్టోబరు మొదటి పైన డిబేటు చేయకూడదని. ఈ నాడు డిబేటు చేయకూడదు అని అన్నారా? అనలేదే డిబేటు చేయకూడదు అన్నారు-finished.-in any form! రిజల్యూషన్ తెచ్చినా మోషన్ తెచ్చినా, calling attention తెచ్చినా, డిబేటు raise చేసినా అంటున్నారు. డిబేటు అంటే డిస్కషన్. There is a debate now before us, and in this debate this matter cannot be thrashed. What cannot be thrashed as a separate subject cannot be thrashed out in any other debate as well. The provision equally applies. అందుచేత తమరు ఇచ్చిన రూలింగు absolute; మంత్రుల రహస్యాలు ఎప్పుడూ బైటకు రాకూడదు.

*శ్రీ ఆర్. వి. రామకృష్ణరాజు: అధ్యక్షా, డిబేటు కాకూడదు అని రూలు లో చెప్పారు. డిబేటు అంటే ఏమిటి? సుబ్బారెడ్డిగారు ఏవో కారణాలు చెప్పారు. వారు చేసినవి సరియైన కారణాలు కావు, బైటకు చెప్పడానికి వీలైనవి కారణాలు అని ముఖ్యమంత్రిగారు చెప్పారు. దానిపై డిబేటు అంటే ఏమి అవుతుంది? ముఖ్యమంత్రిగారు చెప్పింది అబద్ధం; ఈ ప్రకారం నేను చేయలేదు అని ఆయన చెప్పవచ్చు. దానిపై డిబేటు చేయవచ్చును. ఆయన అసత్యము డిబేటు చేయవచ్చును-సత్యం. ఈ ప్రకారం చేసారు. అది కాదు అని చెప్పవచ్చును. అదే కదా అభిప్రాయం. What else is meant by the debate? డిబేటు అంటే ఇక్కడ కొంతమంది అక్కడ కొంతమంది చేరుకొని నువ్వు చెప్పేది తప్పు, నువ్వు చెప్పేది తప్పు అని ఒకరినొకరు దూషించుకుంటూ అది సత్యం, ఇది అసత్యం అని చెప్పుకుంటే అదే డిబేటు. డిబేటు అంటే వేరే అర్థం ఏమీలేదు, నాకు తెలిసినంతవరకు.

అటువంటి సమ్మతిగాని [illegible] నాకు ఇష్టం కావటంలేదు. ఎక్కువ పైనే "చేసిన [illegible] ఉన్నారో [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] కలిగిస్తే ఏమి. చర్చను చేస్తే ఏమి? ఎప్పుడూ డిబేటు జరుగుతూ ఉండాలనే అభిప్రాయంతోనే కాని నేను చెప్పేది స్పష్టంగా అర్థం అవుతుంది. అందుచేత నిన్న మా మిత్రులు ఏమి చెప్పారు? "చీఫ్ మినిస్టరుగారు ఉండి పని చేయరు ఈ ప్రకారం ఇంకా అనేకులు చేస్తున్నారు—మరి మంచిపని చేస్తున్నారు కాబట్టి అదే ప్రకారం సాగించవలసి ఉంటుంది అని వారికి తెలుసును" అన్నారు. నేను చెప్తాను. "చీఫ్ మినిస్టరుగారు చేసినది తప్పు" అనుకున్నప్పుడు సుందరయ్యగారు మాట ఏ సందర్భంలో అధికారం వారికి ఉన్నప్పుడు చీఫ్ మినిస్టరుగారు తప్పు చేశారు అని చెప్పే హక్కు కూడదా? ఇంకా అది డిబేటుగా ఏమవుతుంది? ఎప్పుడైనా చీఫ్ మినిస్టరు చేసినది సరా, యీ మంత్రి చేసినది సరా అనేటువంటి విషయం ఎప్పుడూ కూడా డిబేటుకి రాకూడదు ఎప్పుడు రావచ్చునంటే [illegible] యీనే ప్రకారం చీఫ్ మినిస్టరుగారు అన్ని విషయాలలో జోక్యం కలిగించుకుని ఉండరి మంత్రులను యీ ప్రకారం తీసేస్తూంటే ఎవరైనా no confidence Motion తీసుకురావచ్చును. అప్పుడు డిబేటు కావచ్చును. అదిలేకుండా ఒక స్టేటుమెంటు ఆయన చేయవచ్చును. జవాబు చెప్పవచ్చును అని రూల్సులో ఉంటే ఇది సరా ఇది మంచిదా అనేటువంటి డిబేటు అవసరం రాకూడదు. ఎప్పుడూ రాకూడదని రూల్సుయొక్క అభిప్రాయము. అదే సాంప్రదాయము. అదే మంచి పద్ధతి కాబట్టి దీనిని ఇంతదూరం discuss చేయడం మంచిదికాదని నా అభిప్రాయము. తమ అభిప్రాయము తెలవివ్వాలి.

*శ్రీ ఎ. సత్యనారాయణరాజు :— శ్రీ రొక్కం లక్ష్మీనరసింహం దొరగారు. శ్రీ రామకృష్ణరాజుగారులాంటి ఎమినెంట్ లాయర్సు అభిప్రాయం చెప్పారు. తాముకూడా ప్రఖ్యాతిపైన లాయర్లలో ఒకరు. దీనిపైన రూల్సు, రెగ్యులేషన్సు వాటిని క్షుణ్ణంగా చదువుకున్నవారు. ఆచరించుకొన్నవారు. చాలకాలంగా అనుభవము గలవారు. దీనిపైన సుందరయ్యగారు మాటలాడుతూ "for ever" అనేమాట పెడితే పడిపోయేదికదా అని చెప్పారు. "for ever" కాదు అరక్షణానికే రూలింగు అక్కడ." అని ఉండే పడిపోయేదికదా" అని దొరగారు చక్కగా సమాధానం ఇచ్చారు. ఇలాంటి సందర్భాల రూల్సు, పొజిషను స్టేటుమెంటుగా ఉండే దానికి ఇంటర్‌ప్రిటేషను ఇవ్వడమే స్పీకరుయొక్క అధికారము. ఒక్కొక్కసారి

స్పీకరు ఇచ్చిన రూలింగు, ఇక్కడ తమరుగాని. అక్కడ పార్లమెంటు స్పీకరుగాని, ఇతర శాసనసభలలో ఉన్న సభాపతులు ఇచ్చే రూలింగ్సుగాని ఒక్కొక్కప్పుడు అసలు రూల్సు ఎంత ప్రాశస్త్యాన్ని చెందుతాయో రూలింగ్సుకూడా అంత ప్రాశస్త్యాన్ని చెందుతాయి. వాటిని అనేక సందర్భాలలో ఉటంకి చేస్తుంటారు. మదర్ పార్లమెంటులో జరిగిన వ్యవహారాలను సాంప్రదాయసిద్ధంగా మన శాసన సభలలో quote చేస్తుంటాము. పుస్తకాలనుండి quote చేస్తుంటాము అని పిల్లల మర్రి వెంకటేశ్వర్లుగారు చెప్పినారు. అందుచేత రూల్సు అండ్ రెగ్యులేషన్సు సైలెంటుగా ఉన్న సందర్భములో కాన్స్టిట్యూషనల్ పండితులైన తమరు ఇచ్చిన రూలింగ్సు రూల్సు అయిపోతూ ఉంటాయి. అందుచేత ఇది తాము క్షుణ్ణంగా ఆలోచించి ఒక రూలింగు ఇచ్చినారు. అసలు ఉపోద్ఘాతా కాకుండా పార్లమెంటరీ డెమోక్రసీలో ప్రాథమికమైన విషయం ఏమంటే, అందరూ చెప్పుకునేటటువంటిది పార్టీలు existence లో ఉంటాయి. ఆ పార్టీలు ఎన్నికలకి పోతాయి. ఎన్నికలకు పోయినప్పుడు ప్రజానీకం తమయొక్క ప్రతినిధులను పార్టీలద్వారా వారి ప్రణాళికలనుబట్టి ఎన్నుకుంటారు. ఏపార్టీ మెజారిటీలోకి వస్తుందో ఆపార్టీ నాయకుడిని ఎన్నుకుంటారు. ఆ నాయకుడు, మొత్తం శాసనసభలో ఉన్నటువంటి ప్రధానమైన ముఖ్యపార్టీగా అత్యధిక సంఖ్యాకులయొక్క విశ్వాసాన్ని చూరగొన్నటువంటి పార్టీవారికి నాయకుడుగా ఉన్నవాడు మంత్రివర్గాన్ని ఎన్నుకొంటారు. వారి సలహాపైన గవర్నరు ఏర్పాటు చేస్తారు. ఆ గవర్నరు ఏర్పాటుచేసిన మంత్రివర్గానికి బాధ్యత వహించేవారు ముఖ్యమంత్రి. ఆ ముఖ్యమంత్రి పార్టీకి నాయకుడు, ఆయనకు విశ్వాసం ఉన్నంతవరకు మంత్రులు ఉంటారు. విశ్వాసంలేని మంత్రులు ఉండరు. వారు ప్రజానీకానికి, పార్టీకి బాధ్యులు యీ శాసనసభకు బాధ్యత కాదని చెప్పడంలేదు. ఈ శాసనసభలో వాస్తవానికి నా అభిప్రాయము చెప్పాలంటే ఏ విషయమైతే జరిగిందో శ్రీ సుబ్బారెడ్డిగారి ఉదంతం, ఆ ఉదంతం విషయంలో యీ శాసనసభకు వచ్చి, ఉండక్కరలేదు, వాస్తవానికి అయినప్పటికీ ఉన్నరూల్సు ప్రకారం, వారు రూల్సును పురస్కరించుకుని స్టేటుమెంటు చేస్తానని చెప్పిన తరువాత ప్రజాస్వామ్యవాదిగా తమరు ఏమిచేశారంటే రూలు అధికారం ఇచ్చింది కనుక సభాపతిగా allow చేశారు. వారు చెప్పిన తరువాత ముఖ్యమంత్రిగారు సమాధానం యివ్వవలసి వచ్చింది. దీనిపైన చర్చలేదనే విషయం వచ్చింది. సుస్పష్టమైన నిర్ణయం తమరు ప్రకటించినారు. అయినతరువాత ఇక డిబేటుకు అవకాశం వాస్తవానికి లేదు. పార్లమెంటరీ డెమాక్రసీగురించి వారు చెప్పారు. సుందరయ్యగారు ధనిక ప్రజాస్వామ్యం అనేమాటను, ఈ సందర్భం పురస్కరించుకుని మొత్తం పార్లమెంటరీ డెమోక్రసీపై ఒకమాటను అన్నారనుకోండి. అక్కడ నిరంకుశమైన, నియంతృత్వ రాజ్య ప్రజాసామ్యం వేరే ఉందనుకోండి.

దానిని పొగిడేవాళ్ళు దీనిపైన రాళ్ళు వేయడంలో నాకు ఏమీ ఆశ్చర్యంలేదు. దీనిలో వారు భాగస్వాములు ఇక్కడ. నిరంకుశ నియంతృత్వ ప్రజాస్వామ్యంలో మనం భాగస్వాములముకాము గాని ఇక్కడ ధనిక ప్రజాస్వామ్యములో పాల్గొంటున్నటువంటివారు వారు. తమరు ఇచ్చిన రూలింగు సుస్పష్టమైన రూలింగు, సత్సాంప్రదాయాలతో, అనుభవముతోకూడిన రూలింగు. దానిని యీ సభవారు obey చేయడం సర్వవిధాలా న్యాయం. దానిని మార్చుకోవలసిన అవసరం లేదని సవినయముగా మనవిచేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ :— శ్రీ వెంకటేశ్వర్లుగారు పుస్తకం చూపిస్తానన్నారు. ఇదివరకు నేను ఇచ్చిన రూలింగును మార్చనవసరంలేదు. వారు తరువాత నా చాంబర్సులో చూపించవచ్చు. If I am convinced—అప్పుడు మారుస్తాను. తరువాత గోపాలకృష్ణయ్యగారు సరిగ్గా రెండూ చదవకుండా చెప్పారు. ఎంతో భేదం ఉందనేమాట వారు చూడలేదు. ఆయన ఏమిచేశారంటే రూలు 74, రూలు 76 రెండు చెప్పారు. రూలు 74 మేము చేసినదే. మనం కూర్చుని, నేను అధ్యక్షత వహించి యిదివరకు ఉన్నవి చూసి వ్యవహారం చేశాము మొదటినుంచీ వస్తున్నదే. గోపాల కృష్ణయ్యగారు చెప్పింది రైటే. ఒక్కవిషయం ఉంది. అది ప్రజలకు సంబంధించిన మామూలు పరిపాలన విషయము. దానిని discuss చేయడానికి అనేక విధాలుగా వీలుంది. Question గా ఉంటుంది. Half an hour discussion గా వస్తుంది. Adjournment motion గా వస్తుంది. రూలు 74 క్రింద వస్తుంది. గంట చర్చక్రింద వస్తుంది. అనేక forms లో వచ్చే వీలు ఉన్నది. కాని దానికి దీనికి ముడిపెట్ట ప్రయత్నించడం గోపాలకృష్ణయ్యగారు సరిగా చేయలేదు. దాని మొహాన వ్రాశాము. "At the time it should not be raised" అన్నాం. లేకపోతే అర్థంలేదు. నాలుగు విధాలుగా అడుగవచ్చు. ముందు question యిస్తారు. తరువాత short notice question యిస్తారు. Half an hour discussion యిస్తారు. ఇంకా తృప్తిలేకపోతే రూలు 74 క్రింద యిస్తారు. There is no debate అన్నారంటే నాకే ఆశ్చర్యం వేసినది. I thank Dora garu having pointed out. There shall be no debate at the time. అదీ అక్కడ ఉన్నది. రూలు 74 క్రింద వచ్చినటువంటిది. There shall be no debate at the time it is made. Afterwards, యిష్టంవచ్చినది మాట్లాడవచ్చు మామూలు పరిపాలన గురించిన విషయాలలో, ఇక్కడ ఉన్నదేమంటే Hon'ble P. W. D. Minister చెప్పినట్లు మంత్రివర్గం ఏర్పాటు అనేటటువంటిది మన Constitution ప్రకారం absolute right of the Chief Minister. "ఎందుకు వేశారు ఎందుకు తీసివేశారు" అనేటటువంటిది యేమీలేదు. చీఫ్ మినిస్టరు

గారు క్రొత్తగా నియామకం అయినారు. మొదట శ్రీ సంజీవరెడ్డిగారు వారి ఇష్టం వచ్చినవారిని వారు వేసుకున్నారు. వీరి యిష్టం వచ్చినవారిని వీరు వేసుకున్నారు. "శ్రీ రెడ్డి నాయుడుగారిని ఎందుకు తీసివేశారు, శ్రీ తిమ్మారెడ్డిగారిని ఎందుకు తీసివేశారు, వారిని ఎందుకు వేసుకోలేదు" అని అటువంటివి ఏమీలేవు. అది ఎట్లాంటిదో ఇదీ అట్లాంటిదే. "శ్రీ ...గారిని మూడు నెలల తరువాత ఎందుకు తీసివేశారు" దానికి దీనికి భేదం ఏమంటే చేసినప్పుడే కొందరిని తీసివేశారు. వారిని ఎందుకు తీసివేశారు. వారు మంత్రులైతే, క్రొత్తవారైతే. అది అట్లాంటిది మూడు నెలలు అయినతరువాత మళ్ళా తీసివేయడానికి హక్కు ఉంది. From time to time he can advise the Governor "నాకు ఈయన అక్కరలేదు. క్రొత్త ఆయన కావాలి" అని చెప్పటానికి హక్కు. మొదటి మంత్రివర్గాన్ని form చేసినప్పుడు వారి ఇష్టం వచ్చినవారిని వేయాలి "a, b, c, d, e, f, g, h" అని చెప్పే హక్కు ఎట్లా ఉందో తరువాతకూడా ఎప్పుడుపడితే అప్పుడు "f అక్కరలేదు నాకు" అనవచ్చును. "నాకు A to Z కావాలి" అని వారు తీసుకోవచ్చు. మొదట తీసివేయడము మధ్యలో add చేయడానికి లేక మధ్యలో తీసివేయడము, మొదటలో add చేయడానికి ఏమీ భేదములేదు. అది Chief Minister గారి ఇష్టము. గవర్నరు ఏమీ చేయడానికి లేదు. Governor is a Constitutional Governor, ఇంకా నాకు వున్న హక్కులుకూడ గవర్నరుకు లేవు. (నవ్వులు) మీరు ఇంత మాట్లాడుతున్నారు. దానికి నేను ruling ఇవ్వగలను. ఆయన సర్వ స్వతంత్రుడు కాడు. He is a representative of the President of the Republic. ముఖ్యమంత్రిగారు తీసివేయమన్నారు కనుక తీసివేశాను అంటారు. ముఖ్యమంత్రిని అడగడానికి లేదు. "నాకు ఆమంత్రి అక్కరలేదు. ఆయన యందు నాకు విశ్వాసము లేదు. నా ఇష్టము" అని ముఖ్యమంత్రి అంటారు. అందువల్ల మనము ఏమి అడగడానికి వీలులేదు. ఇంగ్లాండులో చెప్పుకొన్నట్లుగా మనముకూడ చెప్పుకోవాలి. కాని ఒక rule మాత్రము మనము చేశాము.

(శ్రీ జి. లచ్చన్న నిలబడి వుండగా.)

మిస్టర్ స్పీకర్: కూర్చోండి. I cannot allow you.

Sri G. Latchanna: on a point of clarification, Sir.

Mr. Speaker: No clarification. I don't allow anybody to talk hereafter. I am not going to reply.

Sri G. Lacthanna: Here is a point of order, Sir.

Mr. Speaker: If it is not a point of order I shall take action.

Sri G. Latchanna: You can take action as many times as you like.

మిస్టర్ స్పీకర్ : Point of order కు సంబంధించిన rule ఏది చెప్పండి. Constitution కు గాని rules కు గాని ఏమి వ్యతిరేకముగా వున్నదో చెప్పాలి.

శ్రీ జి. లచ్చన్న : Rules book ను తమరు చదవండి.

మిస్టరు స్పీకర్ : ఇదిగో తీసుకోండి. నేను చదివించవలెను. Point of order అంటే దీనికి సంబంధము వుండాలి.

శ్రీ జి. లచ్చన్న : మాకు వున్న సందేహమును అడుగుతామనుకుంటూంటే తమరు 'No, No' అంటే ఎట్లా? Has not a Member got a right to ask for clarification from the Speaker?

Mr. Speaker: No, no. It is too much. అంతా అయిపోయింది. తరువాత point of order అని అంటే ఎట్లా?

శ్రీ జి. లచ్చన్న: సభా నాయకులకు ప్రభుత్వములో ఎవరిని చేర్చినా, ఎవరిని తీసివేసినా సర్వాధికారములున్నవి. అందులో ఎవరైన మంత్రి స్టేటుమెంటు చేసినప్పుడు, దానికి సభా నాయకులు సమాధాన మిచ్చినప్పుడు ఆ సందర్భములో ఏమి చర్చించకూడదు కాని తరువాత చర్చించవచ్చును.

మిస్టర్ స్పీకర్ : ఆ విషయమును గురించే మాట్లాడుతున్నాము.

శ్రీ జి. లచ్చన్న : సభలో చేసిన స్టేట్‌మెంటు మీద మేము చర్చించే అవకాశాలున్నవా? లేదా?

Mr. Speaker: Thank you very much. ఇందాకటి నుంచి అదే మాట్లాడుతున్నాము. తమరు ఆలస్యముగా వచ్చారు. శ్రీ సుందరయ్యగారు, శ్రీ వెంకటేశ్వర్లుగారు, శ్రీ గోపాలకృష్ణయ్యగారు ఇందాకటి నుంచి మాట్లాడుతున్నది అదే. ఇది స్పెషల్ కేసు. Limited గా సమాధానము చెప్పుకోడానికి అంగీకరించాను. మనము దానిమీద మాట్లాడడానికి వీలులేదు. మంత్రిగారు ఎందుకు రాజీనామా చేసినది కారణాలు చెప్తారు. దానికి ముఖ్యమంత్రి సమాధానము ఇస్తారు. దీనిలో

లోపికి మనము పోవడానికి వీలులేదు. There shall be no debate, no discussion no consideration. There is no talk about it. Absolute Prohibition. గవర్నరు discussion లో రానివ్వలేదు. ఎందుకంటే raise చేస్తారని. ఇప్పుడు raise చేశారు. So, I have given my ruling correctly and I confirm it, namely that nothing can be said about the contents of the statement.

శ్రీ పి. సుందరయ్య: అధ్యక్షా, మాజీమంత్రి, ముఖ్యమంత్రి ఇచ్చిన statements యొక్క contents గురించి refer చేయకూడదు అన్నారు. మేము ఆ సందర్భములో మాట్లాడడముగాని, ఇక్కడ వుండడముగాని అనవసరము. అందుచేత మేము walk out చేస్తున్నాము.

(Sri P. Sundarayya followed by the Members of the Communist Party staged a walk out.)

శ్రీ జి. లచ్చన్న: Opposition నాయకుడు చెప్పినది చాల సత్యము. మంత్రిగారు statement చేసినపుడు ఆ సందర్భములోనే చర్చ చేయకూడదుగాని తరువాత చేయవచ్చును కనుక తమ అధ్యక్ష స్థానానికి obedient గానే మా అసమ్మతిని తెలియచేయడానికి మేముకూడ walk out చేస్తున్నాము.

(Sri G. Latchanna followed by the Members of the Swatantra Party walked out)

Mr. Speaker: I am sorry.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య: తమ మీద గౌరవముతోటి ఆ interpretation తప్పు అని అది ఎన్నటికయినా ధృవపరచుకొంటామని మనవి చేస్తూ walk out చేస్తున్నాము.

(Sri Vavilala Gopalakrishnayya walked out)

Mr. Speaker: All right.

శ్రీ డి. సంజీవయ్య: గవర్నరుగారిచ్చిన ప్రసంగము మీద వారికి అభినందనలు తెలుపుతూ ఒక తీర్మానము ప్రవేశపెట్టబడింది. దానిని శ్రీ హరిశ్చంద్ర ప్రసాద్ గారు ప్రవేశ పెట్టినారు. ప్రవేశపెడుతూ చాల చక్కగా అన్ని విషయాలు ముచ్చటించారు. ముఖ్యముగా ప్రభుత్వము చేసిన మంచి పనులగూర్చి అభినందనలు తెలిపారు. ప్రణాళికకు సంబంధించినవన్నీ సక్రమముగాను సంతృప్తికరముగాను జరుగుతున్నవని హర్షాన్ని వెలిబుచ్చారు. పరిశ్రమలలో ఎక్కువ అనుభవం కలిగిన

దాని కొఱకు నిర్మాణాత్మకమైన సలహాలు, సూచనలు ప్రతిపక్షాల [illegible] ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ పరిశ్రమల విషయములో వెనుకబడిన సంగతి అందరికీ తెలుసును. [illegible] ప్రణాళికా సంఘమువారు ప్లానింగు కమిషను వారు [illegible] ప్రణాళికకు సంబంధించిన ఒక publication లో [illegible] ప్లానింగు కమిషన్‌వారు ఇచ్చినటువంటి ఒక విషయము వ్రాశారు. "[illegible] development కు సంబంధించిన regional imbalance వుంది. దానిని తొలగించడానికి సక్రమంగా ప్రయత్నము చేస్తాము' అని వ్రాశారు. [illegible] మతో National Development Council [illegible] కముగా ఆ publication లో వున్న paragraph ను [illegible] అగ్రనాయకులు ప్లానింగు కమిషన్ సభ్యులు చెప్పినారు. "[illegible] పరిశ్రమల విషయములో regional imbalance వుండటం [illegible] దానిని తొలగించడానికి ప్రయత్నము చేస్తున్నారు. ఏమి ప్రయత్నము చేశారు. ద్వితీయ ప్రణాళికా కాలములో ఆంధ్ర రాష్ట్రములోగాని, ఇతర రాష్ట్రాలలోగాని, ఎక్కడైయితే పారిశ్రామికముగా వెనుకబడిన రాష్ట్రాలున్నవో ఆ రాష్ట్రాలలో పరిశ్రమలను నెలకొల్పే దానికి ఏమి ప్రయత్నాలు చేశారు ఆ లెక్కలన్నీ మాకు కావాలి" అని అడగడము తటస్థించింది. మద్రాసు పక్షాన శ్రీ సి. సుబ్రహ్మణ్యంగారు, కేరళ పక్షాన శ్రీ థానుపిళ్లెగారు కూడ అడగడం తటస్థించింది. దానికి ప్రధాన మంత్రిగారు సమాధానమిస్తూ తప్పకుండా దీనికి సంబంధించిన లెక్కలు తయారు చేయించి [illegible] వచ్చే తృతీయ పంచవర్ష ప్రణాళికలో ఈ regional imbalance ను తొలగించడానికి ప్రయత్నిస్తామని హామీ ఇచ్చారు. కాబట్టి పెద్దపెద్ద పరిశ్రమలు రావడానికి అవకాశాలున్నవి. ఇప్పటికప్పుడే 8 కోట్ల రూపాయల ఖర్చుతో కూడిన Synthetic Drug factory ని నెలకొల్పుతున్నారు. ఇంకా అనేక విషయాలున్నవి. వాటి విషయము ప్రస్తావించకపోయితే ఇతర రాష్ట్రాలవారు మనతో పోటీకి వారు తీసుకొని పోవడానికి ప్రయత్నించే ప్రమాదమున్నది కాబట్టి వాటినిగూర్చి విశేషముగా చెప్పను.

ఇక ఆరోగ్య విషయాలు చెప్పారు. ఆరోగ్యాన్ని కాపాడడానికి తీసుకొనే చర్యలను హర్షిస్తూ ఇంకా ఎన్నో విధాల ప్రయత్నము చేయాలని సలహా ఇచ్చారు. మన ఆరోగ్య శాఖామంత్రిగా వున్న విజయనగరం మహారాజావారు Small-pox కు సంబంధించి vaccination campaign చేశారు. ఇటీవలనే [illegible] హాలులో పెద్ద సమావేశం ఏర్పాటు చేసి అందులో కుష్ఠరోగాన్ని, క్షయ వ్యాధిని నిర్మూలించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని చెప్పారు. ఆరోగ్యకరమైన ఉత్సాహవంతులైన, బలవంతులైన ప్రజానీకము కలిగిన దేశమే నిజముగా పురోగమించగలదు. అన్ని విధాల ముందుకు పోవడానికి వీలుగా వుంటుంది.

ఈ విధానాన్ని ఇట్టి శ్రీ రామ్మూర్తిగారు బలపరిచారు. తెలుగు భాషలో అధికార వ్యవహారాన్ని నడపటానికి ప్రభుత్వం నిర్ణయం చేసినందుకు వారు సంతోషం ప్రకటించారు. అంతేకాకుండా anti-corruption సిబ్బందిని ఏర్పాటు చేసే విషయంలోను, ఎడ్మినిస్ట్రేటివ్ రిఫార్మ్స్ చేయటానికి కమిటీ వేసిన దానికి కూడ వారు తమ సంతోషాన్ని వెలిబుచ్చారు. విశాఖపట్టణం జిల్లాకు చెందినవారు కనుక ఆ జిల్లాలో నీటి పారుదల సౌకర్యాలు లేవనీ, అక్కడ పెద్ద ప్రాజెక్టులు, మీడియమ్ సైజ్ ప్రాజెక్టులు హెచ్చుగా లేవని వారు చెప్పారు. అక్కడ గంటవారి కొత్తగూడెం ప్రాజెక్టు, కోటి పది లక్షల రూపాయలతో కూడుకొన్నది — ప్రారంభం చేయటం జరిగింది. ఇంక మూడు ముఖ్యమైన ప్రాజెక్టులు ప్రభుత్వ దృష్టికి తీసుకు రాబడ్డాయి. రైవాడ ప్రాజెక్టు, కదకొండ ప్రాజెక్టు, ఆంధ్రా ప్రాజెక్టు. ఈ మూడు ప్రాజెక్టులకు సంబంధించిన స్థలాలను నేను వెళ్ళి చూడటం జరిగింది. కొన్నిటికి డిటెయిల్డ్ ఇన్వెస్టిగేషన్ జరిగింది. కొన్నిటికి కాలేదు. జరగని వాటికికూడ జరపమని ఉత్తరువు ఇవ్వటం జరిగింది. అందుచేత ఆ జిల్లాకు సంబంధించి ఇరిగేషన్ ప్రాజెక్టులను తప్పకుండా తీసికొనటానికి ప్రయత్నం చేస్తున్నాము. ఆ జిల్లా చాలా వెనుకబడివున్నదని శ్రీ గంట్లాన సూర్యనారాయణగారు, శ్రీ సన్యాసి నాయుడుగారు, శ్రీ సాగి సూర్యనారాయణరాజుగారు కూడ చెప్పారు. అందువల్ల ఆ ప్రాజెక్టులను గురించి తప్పకుండా ప్రభుత్వం శ్రద్ధ తీసికొంటుంది.

తరువాత మాట్లాడిన వారిలో ముఖ్యంగా రాజగోపాలనాయుడుగారు రాయలసీమలో క్షామ పరిస్థితిని గురించి మాట్లాడారు. చిత్తూరు, కడప, కర్నూలు యింకా నెల్లూరులో కొన్ని ప్రాంతాలలో క్షామ పరిస్థితులున్నాయని తెలుసుకొనే ఆ జిల్లా కలెక్టర్లకు ఉత్తర్వులు ఇవ్వటమేగాక "ఇదిగో ఈ రెండు లక్షల రూపాయలు మీకు ఇస్తున్నాము. ఈ రెండు లక్షలతో వెంటనే పనులు ప్రారంభించండి. ఇంకా ఎన్ని పనులు ప్రారంభించటానికి అవకాశం వున్నదో, అవసరం వున్నదో ఆ పనులు మాకు వ్రాస్తూ, కొన్నిటిని ప్రారంభించండి," అని చెప్పాము. చిత్తూరులో త్రాగటానికి మంచినీటి సౌకర్యాలు లేవని తెలుసు. నూతులను లోతు చేయటానికి, కొత్త బావులను త్రవ్వటానికి ప్రభుత్వం ఉత్తరువులు ఇచ్చింది. అక్కడి పరిస్థితులను ప్రభుత్వం గమనించి ఎక్కడెక్కడ నుండి ప్రభుత్వానికి అభ్యర్థనలు వస్తున్నాయో వాటిని పరిశీలించి రెమిషన్ ఇవ్వాలో, పోస్టుపోన్ చేయాలో విచారించి ఆవిధంగా చేస్తోంది. బ్లాక్ డెవలప్‌మెంట్ శాఖలో సిబ్బంది సైన్యంగా తయారైనది, సగం డబ్బు వారిపైననే ఖర్చు అవుతున్నదని చెప్పారు. అది పొరబాటని మనవి చేస్తున్నాను.—వారి పదజాలం—డెమొక్రసీని ఖూనీ చేశారు అని ఏవేవో మాట్లాడారు. ఎక్కడ ఖూనీ అయినదో నాకు తెలియటం లేదు. Land Reforms గురించి స్వతంత్ర పార్టీకి వుండే అభిప్రాయాలను వారు తెల్పారు. దానిని ప్రత్యేకంగా

ఇప్పుడు ఇక్కడ చర్చించుకోవలసిన అవసరంలేదు. ఆపార్టీ దానికి వ్యతిరేకమైన ప్రచారం జరుపుతున్నది. అదే ఇక్కడ వల్లించారు.

తరువాత జవ్వాది లక్ష్మయ్యనాయుడుగారు మాట్లాడారు. గోదావరి జిల్లాలో అనాధరైజ్డ్ కల్టివేషన్‌కు సంబంధించి, పాడికల్టివేషన్‌కు సంబంధించి పెనాల్టీలు 12 రెట్లు వేస్తే దానిని తీసేశారు. దానికి సంతోషం. యింకా కొన్ని తీసివేయలేదు. దానిని కూడా తీసేయాలని వారు చెప్పారు. ఇటీవలనే ఉపముఖ్యమంత్రిగారు P. W. D మంత్రిగారు పశ్చిమ గోదావరి జిల్లాకు వెళ్ళటం, అప్పుడు అక్కడి రైతాంగం represent చేయటం, వారు చెప్పిన విషయాలను నేను, వారు, రెవెన్యూ బోర్డు మెంబర్లు, దానికి సంబంధించిన అధికారులు విని వెంటనే కలెక్టరుకు ఉత్తర్వులు పంపమని చెప్పాము. వారు పంపారు. అక్కడ ఎటువంటి ఇబ్బంది లేకుండా వుంది. మనది సేద్యం ప్రధాన వృత్తిగల దేశం. ఇక్కడ రైతుల శ్రేయస్సును ప్రభుత్వం తప్పకుండా దృష్టిలో వుంచుకోవాలి. ఎరువులు సరఫరా చేసే విషయంలోనూ, ఋణ సౌకర్యాలు, ఇతర సౌకర్యాలు కల్పించే విషయంలోను ప్రభుత్వం తగు జాగ్రత్త వహిస్తుంది. వారు క్షామ పరిస్థితులకు గురి అయినప్పటికీ, వరదలకు గురిఅయినప్పటికీ, మరే కష్టంలో వున్నప్పటికీ వారికి సరైన సహాయం సకాలంలో అందచేయటానికి ప్రభుత్వం సిద్ధంగా వుందని మనవిచేస్తున్నాను. అయితే వారు మద్యపాన నిషేధం సక్రమంగా అమలు జరగటం లేదని చెప్పారు. మద్యనిషేధం అనే దానిని నిషేధించాలి తీసేయాలని కొందరు, సక్రమంగా అమలు జరగటంలేదు కనుక సక్రమంగా అమలు జరపటానికి కట్టుదిట్టమైన చర్యలు తీసికోవాలని కొందరు చెప్పారు. నేను ఒక విషయం మనవిచేస్తాను. ఇది అఖిలభారత స్థాయిలో చేసిన నిర్ణయం కాబట్టి, ఈ నిర్ణయానికి మేము బద్ధులుగా వున్నాము కాబట్టి మద్యపాన నిషేధాన్ని అమలు పర్చటానికి సర్వవిధాలా ప్రయత్నం చేస్తున్నాము. ఈనాడు అది పోలీసువారి చేతులలోవున్న సంగతి అందరకు తెలుసు. ఆశాఖనుండి తీసేసి యింకో శాఖకు అప్పగించాలని నిర్ణయించటం జరిగింది. ప్రొహిబిషన్‌ను ఎన్‌ఫోర్స్ చేయటానికి ప్రత్యేకమైన డిపార్టుమెంటును ఏర్పాటు చేసే విషయంలో ఏవిధంగా చర్య తీసికోవలసి వుంటుందో వాటిని పరిశీలించటానికి ప్రత్యేకమైన సిబ్బందిని వేయటం వారు దానికి సంబంధించిన లెక్కలు తయారు చేయటం జరుగుతున్నది. ఆగష్టు 15వ —మనం స్వరాజ్యం సంపాదించుకొన్న రోజున—ఈ శాఖను ప్రత్యేకంగా ఏర్పాటు చేసి తద్వారా ప్రొహిబిషన్‌ను సక్సెస్‌ఫుల్‌గా ఫంక్షన్ చేయించాలని ప్రయత్నిస్తున్నాము.

శ్రీ ప్రగడ కోటయ్యగారు వెనుకబడిన జిల్లాలవాటిని అభివృద్ధి పర్చాలని కోరారు. వారు అలా కోరటం సహజం. కోరేవారిలో నేనుకూడ ఒకర్ని. దీనికి అన్నివిధాలా

ప్రయత్నిస్తున్నాము. సోషల్ వెల్‌ఫేర్‌కు సంబంధించి సాంఘిక సంక్షేమానికి సంబంధించిన స్కీములను జిల్లా పరిషత్తులకు అప్పగించటం మంచిదికాదని వారు చెప్పారు. అదే శ్రీ కామరాజుగారు శ్రీ వెంగళరావు. ఇంకా చాలామంది మిత్రులు చెప్పారు. ఇప్పుడో, ముందునో ప్రత్యేకత్రాల సముదాయంతో ప్రోత్సాహం కల్పించుకొని జిల్లా పరిషత్తులోని అడ్. స్టాండింగ్ కమిటీలో హరిజన, గిరిజన, వెనుకబడిన జాతులవారితో కూడుకొన్న సంఘాన్ని నియమిస్తామని. వారు ఆ విషయాలను పరిశీలన చేసి స్కీములను sanction చేసే విషయంలో శ్రద్ధ వహిస్తారు కనుక ఏమీ అన్యాయం జరగదని, అంతేగాకుండా జిల్లా పరిషత్తులకు అప్పగించే మొత్తాన్ని ప్రత్యేకంగా వుంచాలని, ఆ మొత్తాన్ని ఇతర విషయాలకు ఖర్చు చేయకూడదని, కేవలం హరిజన, గిరిజన, వెనుకబడిన జాతులవారి సంక్షేమం కోసమే ఉపయోగించటానికి కట్టుదిట్టాలు చేశామని చెప్పాను. ఆ విషయంలో అనుమానాలు వుండటానికి వీలులేదని మనవి చేస్తున్నాను. శ్రీ ప్రగడ కోటయ్యగారు చేనేత పరిశ్రమకు సంబంధించిన విషయాలను చెప్పారు. చేనేత గురించి వారికివున్న శ్రద్ధవల్ల వారికి 'చేనేత సేనాని' అనే బిరుదు ఇవ్వబడింది కూడా. వారు చేనేత సహకార సంఘాలకు సంబంధించి ఒక ఫైనాన్సింగ్ ఇన్‌స్టిట్యూషన్—ఒక బ్యాంకు మాదిరిగా—పెట్టాలని కృషి చేస్తున్నారు. కర్నూలులో వున్నప్పుడే ఇటువంటి bank ను ఏర్పాటు చేయటానికి ఏవి చర్యలు తీసికోవాలో చూడటానికి ఒక ఉద్యోగిని నియమించటం. వారు ఒక నివేదిక సమర్పించటం, ఆ నివేదికను ప్రభుత్వం పరిశీలించటం, రిజర్వు బ్యాంకుతో, కేంద్ర ప్రభుత్వంతో, మన State Bank తో, రిజిస్ట్రారుతో సంప్రదింపులు జరపటం జరిగింది. కాని ఇంతవరకు bank రిజిష్టరు కాలేదు దానిని సాధ్యమైనంత త్వరలో రిజిష్టరు చేయటానికి ప్రభుత్వం ప్రయత్నంచేస్తున్నదని కోటయ్యగారికి వినయపూర్వకంగా విజ్ఞప్తి చేసుకొంటున్నాను. చ. వ. నారాయణప్పగారు కూడా చేనేత పారిశ్రామికుల గురించి మాట్లాడారు. నిరుద్యోగ సమస్య గురించి వారు విశదంగా మాట్లాడారు. నిరుద్యోగ సమస్యను పూర్తిగా నిర్మూలించటం సాధ్యంకాదు కాని సాధ్యమైనంతవరకు తగ్గించి, ఉద్యోగ అవకాశాలను కల్పించటానికి ప్రయత్నం చేస్తున్నాము. పరిశ్రమలను నెలకొల్పినప్పుడు వేలకువేల కార్మికులకు టెక్నీషియన్స్‌కు ఉద్యోగాలు ఇవ్వటానికి అవకాశం వుంటుంది. అటువంటి ప్రయత్నాలు జరుగుతున్నాయి. చేనేత పరిశ్రమకు చెందినవారు కాబట్టి గుంతకల్లులో స్పిన్నింగ్ మిల్ గురించి మాట్లాడారు. ఆ మిల్‌లో ఇదివరకు 12 వేల కదుళ్లు వుంటే ఇప్పుడు 18 వేల కదుళ్లు చేయటానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. దానిని యింకా పెద్ద కర్మాగారంగా తయారుచేసి, చేనేత కార్మికులకు సరసమైన ధరలకు, సకాలంలో నూలును సరఫరా చేయటానికి ప్రయత్నిస్తామని, అలా జరుగుతుందని నేను ఆశిస్తున్నాను.

శ్రీ షేక్ మౌలాసాహెబ్‌గారు మాట్లాడుతూ మంత్రులెవరూ ఉదయగిరి రావటంలేదని చెప్పారు. వారు నన్ను, 5, 6 సార్లు ఆహ్వానించినా వెళ్ళటానికి వీలు లేకపోయింది. ముఖ్యంగా చూడవలసింది అటువంటి ప్రాంతాలే ఇక్కడ వుండే మంత్రులందరికీ నేను విజ్ఞప్తి చేస్తున్నాను. బాగా అభివృద్ధి చెందిన ప్రాంతాలకు వెళ్ళకూడదని నేను చెప్పను కాని వెనుకబడిన ప్రాంతాలకు, ఏ మంత్రికూడా రావటంలేదు అని చెప్పబడే ప్రాంతాలకు. వెళ్ళి అక్కడవున్న పరిస్థితులను చూచి వారి కష్టాలను తెలుసుకొని వారికి సహాయం చేయాలని చెబుతున్నాను. అన్ని ప్రాంతాలను సమానంగా అభివృద్ధి చేయాలి. నేను తప్పకుండా ఆ ప్రాంతానికి వెళ్ళటానికి ప్రయత్నం చేస్తాను. మంచినీటి సప్లై లేనిచోట్ల సరిగా చేయించటానికి ప్రయత్నం చేస్తాను. అక్కడ ఖనిజ సంపద వున్నది. దానిని ఉపయోగించుకోవాలని చెప్పారు. ఆ పరిశ్రమను సంబంధించి జియలాజికల్ సర్వేవారి రిపోర్టులు వున్నాయి. దానిని దృష్టిలో వుంచుకొని అక్కడ చిన్న చిన్న పరిశ్రమలను నెలకొల్పటానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని నేను మనవి చేస్తున్నాను.

తరువాత శ్రీ బి. శెట్టి అప్పారావుగారు కేవలం ప్రభుత్వాన్ని విమర్శించడమే కార్యక్రమముగ పెట్టుకుని ఏవేవో విషయాలను గురించి మాట్లాడారు. తుమ్మపాల షుగర్ ఫ్యాక్టరీని నిరాకరణ చేశారని అన్నారు. ఏవిధముగ నిరాదరణ చేశారో నాకు తెలియదు. అక్కడ ఆ ఫ్యాక్టరీ పెట్టబడినట్లు ఆ ఫ్యాక్టరీని సహకార పద్ధతుల మీద నడిపిస్తున్నారు. వారు 'దానిని మూసివేసినప్పుడు దానిని మూసివేయకూడదని, అక్కడ ఉన్నవారికి ఇవ్వాలని, మరల దానినిగురించి పరిశీలించాలని ప్రభుత్వం అన్ని విధములుగ ప్రయత్నము చేసింది. అన్ని విధములుగ ప్రయత్నించినను, దానిని నిరాదరణ చేశారని అంటున్నారు. అది ఏమో నాకు అర్థము కాలేదు. తరువాత జి. సూర్యనారాయణగారు ప్రాజెక్టులనుగురించి మాట్లాడారు. వారు హరిజనులు కాబట్టి అంటరానితనమును గురించి మాట్లాడారు. అంటరానితనమును తగ్గించటానికి ప్రయత్నాలు జరుగుతున్నవి. చట్టముకూడ ఉన్నది. అంటరానితనము పోగొట్టటానికి కేవలము చట్టములు ఉపయోగించవు. ప్రజలలో పరివర్తన రావాలి అని నేను ఇదివరకు ఎన్నో సార్లు చెప్పాను. సాంఘిక సంస్కరణ తీసుకుని రాదలచినప్పుడు చట్టములే కాకుండా ప్రజానీకములో ఒక విధమైన పరివర్తన కలిగేటట్లు ప్రజలకు బోధించాలి ప్రజల దృక్పధములో మార్పులు రావలసిన అవసరమున్నది. దాని కొరకు సర్వవిధములుగ ప్రయత్నించాలని మనవి చేస్తున్నాను.

తరువాత ఎన్. సి. శేషాద్రిగారు Universities లో ఇంగ్లీషుభాష ఉంచడము చాలా మంచిదిఅని అన్నారు. ఈ విషయములో మన భారతదేశములోకల్లా మన రాష్ట్రమే ఆ గౌరవమును సంపాదించుకున్నది. ఇతర రాష్ట్రములలో తీసివేశారు.

మద్రాసులో collegiate level లో experimental గా తెనుగు భాషను ప్రవేశపెట్టారు. కాని ఇక్కడ మాత్రము అదికాదు. వారు మంచి వ్యవసాయ కుటుంబమునకు చెందినవారు. వారు Bull dozers ను గురించి చెప్పారు. అక్కడ Bull dozers ను ఉపయోగించినట్లైతే, వాటియొక్క blades చెడిపోతాయని దానిని ఇష్టలేదని అన్నారు. ఇది పరిశీలించవలసిన విషయము. వ్యవసాయ శాఖ మంత్రిగారు ఆ ఇబ్బందులు ఏమిటో తెలుసుకుని వాటిని తప్పకుండా తొలగించగలరని ఆశిస్తున్నాను. తరువాత నీరానుంచి white sugar ను తయారు చేయించాలని సలహా ఇచ్చారు. ఆ ప్రయత్నాలుకూడ జరుగుతున్నవి. తరువాత డాక్టర్ వి. వి. యల్. నారాయణగారు మాట్లాడుతూ ఒంగోలులో water supply ని గురించి చెప్పారు. నేను ప్రశ్నల కాలములో దీనికి సమాధానము చెప్పాను. దీని క్రింద దాదాపు 38 లక్షల ఖర్చుతో కూడుకున్న ప్రణాళికను మంజూరు చేయడము జరిగింది. ఆ కార్యక్రమముకూడ చక్కగా జరుగుతున్నది. హాస్పిటల్సులో డాక్టర్ల కొరతఉన్నదని అన్నారు. ఇది అందరికీ తెలిసిన విషయమే. శ్రీ రామ బ్రహ్మం గారు నీరా స్కీమును abolish చేయడము మంచిదిఅని అన్నారు. వారు ఆ విధముగ చెబుతున్నారు కాని, కొందరు అది ఉండాలని అంటున్నారు. దానిని సక్రమంగా నడిపించుతే white sugar తయారు చేయించడానికి ఈ స్కీము బాగా ఉంటుందని అన్నారు. తరువాత కూర్మయ్యగారు చెప్పినదానికి నేను ఇదివరకే సమాధానము చెప్పాను. R. T. C. విషయములో administration సరిగా జరగడములేదని అన్నారు. అలాంటి లోపములు ఏవైనా ఉంటే అవి సరిదిద్దటానికి ప్రభుత్వము ప్రయత్నిస్తుంది. ఈ విషయములో ఇదివరకే అనేక instructionsను పంపించాము. Passengers కు ఉండే ఇబ్బందులు తొలగించే విషయమును గురించి ప్రభుత్వము శ్రద్ధ తీసుకుంటున్నది. Passengers దారి మధ్యలో ఎక్కడముగాని, దిగడముగాని జరిగినప్పుడు వారియొక్క సామానులు ఎక్కించటానికి, దించటానికి R. T. C. వారికి instructions పంపించాము. వారు అన్ని ఏర్పాట్లు చేయమని వారి ఉద్యోగులకు instruction ఇచ్చారు.

తరువాత శ్రీ శంకరయ్యగారు Land Reforms ను గురించి మాట్లాడారు. వారి పార్టీయొక్క అభిప్రాయములు అందరికీ తెలిసినవే. ఇక్కడ అధికారవర్గమునకు చెందినవారి అభిప్రాయములుకూడ వారికి, వారి పార్టీవారికి అందరికికూడ తెలుసు. తరువాత జాలయ్యగారు గుంటూరులో Polytechnic కళాశాలను ప్రారంభించినందుకు చాలా సంతోషమును వెల్లడించారు. ఈ కళాశాలలను ఏర్పాటుచేసే ప్రభుత్వముయొక్క policy ని గురించి ఇదివరకే ప్రకటించింది. రాష్ట్రములో ప్రతిఒక్క జిల్లాలోను ఒక కళాశాలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించినది. నాకు తెలిసినంతవరకు నంద్యాలలో ఈ సంవత్సరము పెట్టు

తున్నాము. అక్కడ పెట్టినప్పుడు కర్నూలు జిల్లాకు వచ్చినట్లే. ప్రొద్దుటూరులో గత సంవత్సరము open చేశాము. అలాంటప్పుడు కడప జిల్లాకు వచ్చినట్లే. తిరుపతిలో పెట్టాము. దానివల్ల చిత్తూరు జిల్లాకు వచ్చినట్లే. అనంతపురంలో అదివరకే ఉన్నది. ఆ జిల్లాకు వచ్చినట్లే, కృష్ణా జిల్లాలో ఉన్నది. గుంటూరు జిల్లాలో ఈ సంవత్సరము open చేశాము అప్పుడు గుంటూరు జిల్లాకు వచ్చినట్లే. ఈ విధముగ అన్ని జిల్లాలలోను ఒక స్కూలును ఏర్పాటు చేయటానికి చూస్తున్నాము. వరంగలు మహబూబునగర్ జిల్లాలలోను మిగత జిల్లాలలోనుకూడ ప్రారంభమైనవి. ఏ జిల్లాలోనైనా పెట్టకపోతే అక్కడకూడ పెట్టటానికి ఏర్పాట్లు జరుగుతాయి. తరువాత బాగినేని వెంకయ్యగారుకూడ ఒంగోలు water supply scheme ను గురించి చెప్పారు. అదిగాకుండా లిపి సంస్కరణకోసము వేసిన కమిటీని గురించి మాట్లాడారు. ఈ కమిటీద్వారా పని జరుగుతున్నది. తరువాత నాగారెడ్డిగారు కోహీములో జరిగిన సంఘటననుగురించి చెప్పారు. పోలీసులు సరిగా పనిచేయలేదని చెప్పారు. కాని అక్కడఉండే పరిస్థితులనుబట్టి అంతకంటే ఏమి చేయటానికి వీలులేదు. ఏమైనప్పటికినీ దర్యాప్తు జరుగుతున్నదని మనవిచేస్తున్నాను. ఇప్పుడు అది కోర్టుదాకా పోయే పరిస్థితి ఉన్నది గనుక, ఇక దానినిగురించి ఎక్కువగా సంప్రదించడము మంచిదికాదు. తరువాత శ్రీ కె. రామచంద్రారెడ్డిగారు బంజరు భూములనుగురించి ఇంకా ఇతర విషయములను గురించి మాట్లాడారు. ఈ ఉదయమే దానినిగురించి సుదీర్ఘంగా చర్చలు జరిగినవి. ఉపముఖ్యమంత్రిగారు సమాధానము చెప్పారు. పేదవారి వద్దనుంచి భూములను తీసుకోరు అని. పేదవారుగా ఉండకుండా భూస్వాములుగా ఉండి భూములను ఆక్రమించుకుని ఉంటే వారిని తొలగించి ఆ భూములను acquire చేస్తారని చెప్పారు. అదిగాక ఎవరైనా అయిదు ఎకరములకంటె ఏ ఒక్క ఎకరమైనా హెచ్చుగా ఆక్రమించుకొని వుంటే, వారు పేదవారుగా వున్నప్పటికిని ఆ ఒక్క ఎకరము మాత్రమే ప్రభుత్వము స్వాధీనము చేసుకుంటుంది. అయిదు ఎకరముల కంటె ఆక్రమించుకొనటానికి వీలులేదు అన్నాము. తరువాత పెనాల్టీలను గురించి చెప్పారు. Penalties ఉండి యింకా అవకాశములు వుంటే అలాంటి వారిపైన పెనాల్టీస్ వేస్తారు కాని మిగిలినవారిపై penalties వేయము అని ఆర్డరులో వేవున్నది.

తరువాత శ్రీ పి. నరసింహ అప్పారావుగారు నందివాడ ప్రాజెక్టును గురించి చెప్పారు. వంశధారనది శ్రీ కాకుళం జిల్లాలోనే వున్నది. లక్ష్మీనరసింహందొరగారు ఇంకా యితరులు ఆ జిల్లానుంచి వచ్చిన సభ్యులు ఆ ప్రాజెక్టు గురించి చెప్పారు. దీనిని గురించి P. W. D మంత్రిగారు యీ వుదయమే సమాధానము చెప్పారు. ఒరిస్సా ప్రాంతమునకు సంబంధించినంతవరకు ఒరిస్సా ముఖ్యమంత్రిగారితోను, అక్కడి P. W. D మంత్రిగారితోను సంప్రదింపులు జరిపారు. ఏదో విధముగ

[illegible] agreement కు రావడము జరిగింది. [illegible] Central Water Commission కు వ్రాసి పంపించాము. [illegible] investigation జరుగుతున్నది. [illegible] Socialistic Pattern of Society ని ప్రభుత్వము ఏర్పాటు చేస్తామని చెబుతున్నారే కాని దానిని గురించి ప్రయత్నాలు ఏమీ జరగడము లేదని అన్నారు. ఆ విషయమునకు సంబంధించిన ప్రయత్నాలను గురించి చెప్పాలంటే చాలా ఉన్నాయి. ముఖ్యంగా wealth tax expenditure tax అని, death duty అని, Zamindari abolition అని, land reforms అని యివి అన్నీ [illegible] చేసినవే Socialistic Pattern of Society ని ఏర్పాటు చేసుకోటానికే మనము అన్నీ అమలు పరుస్తున్నాము కదా. క్రమేణా ఒక్కొక్కటి అమలులోనికి వస్తున్నాయని మనవి చేస్తున్నాను. తరువాత శ్రీ కె. కృష్ణయ్యగారు జిల్లా పరిషత్తు Vice-Chairman గ వున్నారు గనుక వారు జిల్లా పరిషత్తుకు funds ఎక్కువగా యివ్వాలని కోరారు. జిల్లా పరిషత్తుకు చాలా యిస్తున్నాము. Land revenue నుంచి యిస్తున్నాము. మిగిలిన పద్దులనుంచి కూడ elementary education కోసము ప్రత్యేకంగా ఏర్పాటు చేశాము. Social Welfare Fund ను minor irrigation కోసము యివ్వాలని కూడ నిర్ణయం జరిగింది. ఇందువల్ల జిల్లా పరిషత్తులకు చాలా విధములైన funds రావడము తథ్యమని మనవి చేస్తున్నాను. తరువాత శ్రీ ఎస్. కె. లింగంగారు కూడ అంటరాని తనమును గురించి మాట్లాడుతూ దానిని రూపుమాపడానికి చేసే ప్రయత్నాలు చాలడములేదని అన్నారు. ప్రభుత్వము సర్వవిధములుగ ప్రయత్నములు చేస్తున్నామని చెప్పాను. తరువాత శ్రీ ధర్మలింగంగారు administration చాలా inefficient గా నడిపిస్తున్నారని అన్నారు. Inefficient అంటే, దానిని వారు ఎట్లా measure చేయగలిగారో నాకు తెలియడంలేదు. కాని ఎక్కడైనా ఏదైనా లోటుపాట్లు జరిగి ఉంటే, వాటిని తొలగించటానికి Administrative Reforms Committee ని ప్రభుత్వము ఏర్పాటు చేసింది. త్వరలోనే కమిటీ నివేదిక వస్తుంది. తరువాత శ్రీ ఎమ్. సత్యనారాయణరాజుగారు శ్రీకాకుళం జిల్లాలో communications చాలా అరుదుగా ఉన్నవని అన్నారు. దానిని గురించి ఆలోచిస్తాము. P. W. D మంత్రిగారు వాటిని గురించి తప్పకుండా

పరిశీలించి, అభివృద్ధి చేయడానికి ప్రయత్నిస్తాను. తరువాత. డాక్టరు చెన్నారెడ్డిగారు మాట్లాడుతూ పోచంపాడు ప్రాజెక్టును వెంటనే take up చేయాలని అన్నారు. ద్వితీయ పంచవర్ష ప్రణాళిక ముగిసే లోపలనే దానిని ప్రారంభించాలని అన్నారు. కేంద్ర డిప్యూటీ మినిస్టరుగారు వచ్చినారు. వారితో ఈ దినము మాట్లాడటము కూడ జరిగింది. వారు ఈ ప్రాజెక్టు విషయములో సుముఖులుగానే ఉన్నారు కాని ప్లానింగు కమిషను భారత ప్రభుత్వాన్ని ఒప్పించితేగాని ప్రారంభించటానికి వీలుండదు. వారి ఆమోదము త్వరలోనే వస్తుందని ఆశిస్తున్నాను. నాగార్జునసాగర్ కు చాలా హెచ్చుగా పనులు జరగవలసియున్నది. ఇంకా హెచ్చు మొత్తమును ఖర్చు చేయాలంటున్నారు. ఈనాటి పరిస్థితి చెప్పాలంటే—దాదాపు 15 కోట్లదాకా ఖర్చు చేయటానికి ఇంజనీర్లు సిద్ధముగ ఉన్నారు. ఎంతసొమ్ము ఖర్చు చేయటానికి అయినా వారికిశక్తి, సామర్థ్యములు ఉన్నవి. కాని ఈ సంవత్సరము మనకు ఇస్తామన్నది తొమ్మిది కోట్లు. ఈ తొమ్మిది కోట్లలో కూడ మనకు actual గా వచ్చింది ఏడుకోట్లే. మిగిలిన రెండు కోట్లు మనకు ఉన్న resources నుంచి ఖర్చు చేస్తున్నాము. ఈ రెండు కోట్లు కోసము కేంద్ర ప్రభుత్వాన్ని అడుగుతున్నాము. ఇతర రాష్ట్రములనుంచి వారికి వచ్చే demands ను బట్టి మనకు ఈ మిగతా సొమ్ము ఇవ్వటానికి వీలు అవుతుందేమోననుకుంటాను — ఏమైనప్పటికినీ మరల ప్రయత్నిస్తాను — తరువాత వారు ఒక మంచి సలహా కూడ ఇచ్చారు Irrigation Project పదికోట్లు అంతకంటె మించినవి కేంద్ర ప్రభుత్వము వారే take up చేస్తే బాగావుంటుంది. అంతకు తక్కువవి రాష్ట్రప్రభుత్వమువారు take up చేయుటము అంటే ఎక్కువ సులభముగాను, అందులో చిన్న చిన్న ప్రాజెక్టులుకూడ త్వరలో తయారు చేసుకోటానికి వీలుగా ఉంటుందని అన్నారు. ఆవిధముగ కేంద్ర ప్రభుత్వము take up చేస్తే మంచిదే. అట్లా చేస్తే సంతోషిస్తాము. తరువాత కోటిరెడ్డిగారు మాట్లాడుతూ తుంగభద్ర హైలెవెల్ కెనాల్ ను గురించి మాట్లాడారు. దానియొక్క ప్రయోజనము పులివెందల తాలూకాకు ఉంటుందా, లేదా అని అన్నారు. అసలు ఈ స్కీము విషయము ఉన్నదా అని అడిగారు. దీనిని గురించి P. W. D. శాఖ మంత్రిగారు ఎన్నోసార్లు సమాధానము ఇచ్చారు. అదేమో నేను చెప్పలేను కాని పులివెందల తాలూకాకు కూడ ఆ కెనాల్ యొక్క ప్రయోజనము వచ్చేట్లుగా చూడాలని ప్రభుత్వము ఆలోచిస్తున్నదని చెప్పారు. తరువాత శ్రీ చౌదరి సత్యనారాయణ గారుకూడ వంశధార ప్రాజెక్టును గురించి మాట్లాడారు. దీనికి ఇదివరకే సమాధానముచెప్పాను. తరువాత శ్రీ పేట బాపయ్యగారు prohibition తప్పకుండా మరింత కట్టుదిట్టముగా అమలు జరపాలని అన్నారు. నిజమే ప్రభుత్వము యొక్క ఉద్దేశ్యముకూడా అదే. వయో వృద్ధులుగను, కాకపోతే కాంగ్రెసు సిద్ధాంతాలలో సంపూర్ణమైన విశ్వాసము ఉన్నవారుగను, స్వాతంత్ర్య సమరం జరిగిన రోజులలో ఈ సిద్ధాంతాలను బాగా పట్టించుకున్నవారుగా వారు మాట్లాడారు. వారితో నేను సంపూర్ణముగ ఏకీభవిస్తు

న్నాను. తరువాత లక్ష్మణదాసుగారు మాట్లాడుతూ వారు చాలాసార్లు Administrative Reforms Committee ని వేయండి, వేయండి అని చెప్పుతూవచ్చారు. ఇప్పుడు కమిటీని వేస్తే అందులో non-officials వేయలేదు అన్నారు. ఈ విషయమును గురించి ఆలోచించాము. అందులో non-officials ను వేయకపోవడంవల్ల అందులో ఎన్నో సాధక బాధకాలు ఉన్నవి. ఒక ఎంత త్వరగా పరిశీలించటానికి వీలు అవుతుందో అది చేయటానికి ఒక చిన్న కమిటీని highest officials తో వేయడము జరిగింది. వారికి మూడు మాసముల రిపోర్టును అందచేయటానికి టైము ఇచ్చాము. కాని ఈలోగా ప్రతినెలకు ఒక interim report ను పంపమని కూడ కోరియున్నాము. Interim report రాగానే దానిపైన ప్రభుత్వము అప్పటికప్పుడు నిర్ణయములు తీసుకొని అమలు జరుపుకోవచ్చు. మనకు ఇంకా 1962 సంవత్సరములో ఎన్నికలు జరిగేవరకు దాదాపు రెండు సంవత్సరములు టైము ఉన్నది. ఈలోగా ఈ reforms ను ప్రవేశపెట్టి అమలు జరపాలని ప్రభుత్వము ఉద్దేశిస్తున్నది. ఆలోగా ఏదో మనముచేసి చూపించాలి ప్రజానీకానికి. లేకపోతే ఈ ప్రభుత్వము వచ్చి ఆరు నెలలైనా ఏమిచేసిందని అంటారు. కాబట్టి ప్రతి 2,3 మాసాలకు ఈ కార్యక్రమం చేసినామనేటటువంటిది ప్రజలకు చెప్పగలిగితే మంచిదనే వుద్దేశంతో చేయటం తటస్థించింది. వారుకూడ prohibition లో defects వున్నాయి, వాటిని rectify చేయాలని అన్నారు. తరువాత మహమ్మదు తహశీలుగారు కూనవరంలో school bu'lding లేదని అన్నారు. Eductaion Department వారు దానిని గురించి శ్రద్ధవహిస్తారు. అదేకాకుండా యిది tribal area కాబట్టి ఆ శాఖ Director గారు కూడ చూస్తారని నేను మనవి చేస్తున్నాను. తరువాత శ్రీ సన్యాసి నాయుడుగారు ఈ రైవడ, ఆంధ్ర electricity projects ను గురించి చెప్పారు. దాన్ని గురించి యిదివరకే చెప్పాను. తరువాత podu cultivation గురించి, నేను ఆ ప్రాంతానికి పోయినప్పుడు అక్కడి రైతులను, ఆ కొండలలోని వారిని తీసుకొచ్చి చూపించారు. నిజమే, అక్కడవారు చాల బాధ పడుతున్నారు. కాని యీ podu cultivation వల్ల అసలు దేశానికి, రాష్ట్రానికి ఎంతనష్టమో ఆలోచించాలి. వీలైతే వారికి ఒకచోట గృహనిర్మాణంచేసి మంచివసతులు కల్పించి వాళ్ళ పిల్లలకు చదువు సంధ్యలు నేర్పించడానికి అన్ని రకాల సౌకర్యాలు కలుగచేసి వారు ఒకచోట ఉండేట్లు చేస్తే మంచిది. ఈ podu cultivation వల్ల కోరాపుట్టి జిల్లాలో ఎంత నష్టం జరిగిందో నాకు తెలిసేదికాదు. ఇంతకుపూర్వం దేవ్‌గారు చెప్పినారు. అక్కడ forest area అంతా podu cultivation వల్ల నాశనం చేశారు. ఇప్పుడు బాధపడుతున్నారు. ఇటీవల మాచ్‌ఖండ్ వెళ్ళడం తటస్థించింది అక్కడ పెద్ద పెద్ద కొండలు వున్నాయిగాని ఒక చెట్టు కూడ లేకుండ వున్నది. ఇప్పుడు మళ్ళీవారు plantation ప్రారంభంచేశారు. తరువాత లక్ష్మ

నరసింహం దొరగారు పంచదార గురించి ముఖ్యంగా చెప్పుతూ, ఈ చిన్న చిన్న చిటి పనులు రావటం వాటి నీరంతా సముద్రంలోకి పోవటంవల్ల నీరంతా వృధా అయిపోతున్నది కనుక అక్కడ జమీందారీ areas లో వున్నటువంటి చిన్న చిన్న చెరువులను బాగుచేయాలని చెప్పారు విద్యావిధానం గురించి ఈ State Advisory Board లో చెప్పారు, అదే విషయాలు యిక్కడకూడ చెప్పారు. తరువాత వవిలాల గోపాలకృష్ణయ్యగారు తెలుగుభాషకు సంబంధించి చెప్పారు. బి. రామిరెడ్డిగారు కడప famine condition గురించి చెప్పారు. యిదివరకే దానికి సమాధానం చెప్పాను. సంకూరి శ్రీనివాసరావుగారు బంజరుభూములు గురించి చెప్పారు దాన్ని గురించి యిదివరకే చెప్పటమైనట్లు ఒక సంవత్సరంలోగా హరిజనులకు landless poor కు ఆ భూములు కల్పించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. తరువాత టి.వి. కొండయ్య చౌదరిగారు నాగార్జునసాగర్ second stage కూడ కావాలని అన్నారు. అసలు first stage మూడవ ప్లాన్‌లో పూర్తి అవుతుందో లేదో అని అనుమానంగా వుంటే second stage కూడ కావాలంటే అది సాధ్యంకాదని మనవిచేస్తున్నాను. కోదండ రామయ్యగారు ఎక్కువగాకూడ గిరిజనుల సంక్షేమం గురించి మాట్లాడుతున్నారు. గిరిజనుల కోసం విశేషంగా కృషి జరుగుతున్నది. ఈ Financial Development Corporation ఏర్పాటు చేసినాము. అది మొట్టమొదట విశాఖపట్నం, శ్రీకాకుళం జిల్లాలకు మాత్రం పరిమితమైందేది. ఇప్పుడు అన్ని ప్రాంతాలకు పరిమితంచేసి దానివల్ల లాభం కలుగజేయాలని అనుకుంటున్నాము. తరువాత చెంగల్రాయ నాయుడుగారు జిల్లా పరిషత్తులకు విశేషంగా అధికారాలు యివ్వాలని అన్నారు. జిల్లా పరిషత్తు అధ్యక్షుల సమావేశం ఇటీవల జరగడం, అందులో అధికారాలు ఎక్కువచేయడానికి నిర్ణయాలు తీసుకోవడం జరిగింది. ఉత్తరువులు ఇదివరకే జారీ అయివుంటాయని అనుకొంటాను. ఇంకా అనుభవం దృష్ట్యా వారికి ఎక్కువ అధికారాలు ఇవ్వడానికి ప్రభుత్వము శంకించదని నేను మనవిచేస్తున్నాను. తరువాత గోకా రామలింగంగారు ఇంకా ఎక్కువ హరిజన హాస్టల్స్ కావాలని చెప్పారు. బహుశః తెలంగాణాగురించి చెప్పారని అనుకుంటాను. ఆంధ్రప్రాంతములో చాల ఎక్కువగానే ఉన్నాయి. తెలంగాణాలో తక్కువగా ఉన్నాయి. అక్కడకూడా ఎక్కువగా హరిజన హాస్టల్స్ పెట్టడానికి ప్రయత్నం చేస్తున్నాము. వల్లూరి రామాచార్యులుగారు కొన్ని గ్రామాలలో నీళ్ళు లేవని అనేక పర్యాయాలు జాబులు వ్రాశారు. ఆ విషయములో ప్రభుత్వము శ్రద్ధ వహిస్తున్నది. తరువాత వి.వి. రాజేశ్వరరావుగారు సిద్ధిపేట కాలేజిగురించి చెప్పారు. గవర్నరుగారి ప్రసంగములోనే ఉన్నది. సిద్దిపేట కాలేజి తీసుకోంటున్నామని. అదేవిధంగా సీతాకుమారిగారు నిజామాబాద్ కాలేజిగురించి చెప్పారు. నిజామాబాద్ కాలేజి, సిద్దిపేట కాలేజి ఈ రెండుకూడ ఈ సంవత్సరమే ప్రభుత్వము

అని అంటారు. అదే విధానాన్ని వారు అక్కడ అవలంబించింది చెప్పరు. అంతే కాదు. భువనగిరి మునిసిపాలిటీమీద supersession notice ఉన్నది. ఇది కమ్యూనిస్టుల చేతిలో ఉండేటటువంటి మునిసిపాలిటీ కాబట్టి దీనికి supersession notice ఇచ్చారా? supersede చేస్తారా? ఏమిటి కారణం అని ఆయన అన్నారు. ఒక అతను ఒక చిన్న అరుగు కట్టుకోడానికి, ఒక చిన్న కుటీరం వేసుకోడానికి నీకు permission ఇస్తున్నానని Chairman ఆ మునిసిపాలిటీకి reference లేకుండా ఆయనే permission ఇచ్చి, ఆయనే డబ్బు వసూలు చేసుకుని మునిసిపాలిటీ లెక్కలలో ఏమి వ్రాయకుండా misappropriate చేస్తే, ఈ విధంగా చేసినటువంటి వానిని ఉంచడమా లేదా అనేది ఆలోచన చేసి అతను, అతనివెనుక majority గా ఉండే వారు చేసినది అన్యాయమని భావించి అటువంటిదానికి మేము నోటీసు ఇస్తే అది పక్షపాత వైఖరా? నల్లగొండ సమితిలో కోర్టుకువెళ్ళి కోర్టులోనుంచి stay order తెచ్చుకొంటే అదికూడా పక్షపాత వైఖరా? ఇక కంభం Co-operative Central Bank కు ఇదిగో మీరు ఈ తప్పుచేశారు, ఈ bye-law కు వ్యతిరేకంగా ప్రవర్తించారు. ఇది న్యాయం కాదు, దీనికి మీ సంజాయిషీ ఏమిటి అని అడిగితే వారినుంచి సంతృప్తికరమైనటువంటి సమాధానం రాకపోతే దానికి notice ఇస్తే అది పక్షపాత వైఖరా? వీళ్ళ చేతులలో ఉండేటటువంటి సహకార సంఘాలలోగాని మునిసిపాలిటీలలోగాని పంచాయతీ బోర్డులలోగాని ఎవరు ఏమిచేసినా, ఎంత అన్యాయం చేసినా, ఎంత దురాక్రమణ చేసినా, ఎన్ని దురంతాలు చేసినా, వాళ్ళమీద ఏమి action తీసుకోకుండా ఉంటే ప్రభుత్వము న్యాయమైన ప్రభుత్వము, చక్కని ప్రభుత్వము. చర్యలు తీసుకొన్నట్లయితే మాత్రం పక్షపాత వైఖరి? ఇది ఆయన చెప్పింది వెనుకనుంచి చీటీలు అందిస్తే, చెప్పిందే. అదేరకంగా సామర్లకోట మునిసిపాలిటీలో ఏదో జరుగుతున్నదని అన్నారు అక్కడ ఏ మునిసిపాలిటీలోను లేనటువంటి రకంగా, బండ్లమీద ఆరు నెలలకు 2½ రూపాయలు పన్నువేస్తే, అదికాదు మిగతా మునిసిపాలిటీలలో 2-0-0, 1-8-0 వేశారు. మీరుకూడ తగ్గించండి అంటే, అది ఒప్పుకోకుండా, మళ్ళీ ఒంటి ఎద్దుబండికి ఇంత, రెండు ఎద్దుల బండికి ఇంత వేస్తామని ప్రభుత్వం చెప్పింది తప్ప ఏదో చేయాలని చేశారు. ఈ యావదాంధ్ర రాష్ట్రములోని ఏమునిసిపాలిటీలోనైనా ఒంటెద్దు బండికి ఒక పన్ను, రెండెద్దుల బండికి ఇంకొకపన్ను ఉన్నదా? ఎక్కడా లేనటువంటిది యిక్కడ చేయడం న్యాయంకాదని ప్రభుత్వం నోటీసు యిస్తే "ఈ సామర్లకోట మునిసిపాలిటీ కమ్యూనిస్టుల చేతులలో ఉన్నది కాబట్టి దీనిమీద అక్రమంగా పక్షపాత ధోరణితో ప్రభుత్వంచర్య తీసుకొంటోంది" అని ఒక allegation చేశారు.

స్థాపనం చేసుకొని వాటిని అభివృద్ధిచేసి నడపాలనే నిర్ణయం తీసుకొన్నది. తరువాత గౌతు లచ్చన్నగారు వెనుకబడిన జాతులకు కొన్ని హక్కులు కావాలని అన్నారు. భారత ప్రభుత్వానికి వేసు వ్రాసినటువంటిదాన్ని గురించి వారు ఈ ప్రభుత్వాన్ని అభినందించారు. తరువాత రామకృష్ణరాజుగారు ఓట్టూరు famine conditions గురించి చెప్పలేదని అన్నారు. ఆవిషయమైకూడ చర్యలు తీసుకొంటున్నాము. వారు అప్రమానము మాకు దాన్నిగురించి చెప్పుతూనే ఉన్నారు. కలెక్టరునుకూడా అడుగుతున్నాము. ఇంకా వారు minor irrigation కు ఎక్కువగా preference ఇవ్వాలని చెప్పారు. ప్రభుత్వముయొక్క ఉద్దేశం కూడా అదే. Minor irrigation కు ప్రాధాన్యత ఇవ్వడంవల్ల పలుప్రాంతాలు బాగుపడతాయి. ఒక పెద్ద ప్రాజెక్టును ఏదైనా తీసుకొన్నట్లయితే, అది 1, 2 జిల్లాలకు మాత్రమే వర్తిస్తుంది. కాని చిన్నచిన్న minor irrigation sources ప్రతి తాలూకాకు 4, 5 చేయవచ్చు. ప్రతి జిల్లాలో ఒక వందదాకా చేయవచ్చు. దానివల్ల ప్రతి ప్రాంతమునకుకూడ లాభము కలుగుతుంది. తరువాత హయగ్రీవాచారిగారు సహకారశాఖ ఇంకా బాగా పనిచేయాలని అన్నారు. Tappers' Co-operative Societiesలో ఏదో abuse ఉన్నదని అన్నారు. అది నాకు తెలియదు. ఉన్నట్లయితే ఫలానా సంఘములో ఉన్నదని వ్రాస్తే దాన్ని గురించి విచారించి తగినచర్య తీసుకోడానికి సంసిద్ధముగా ఉన్నాము. తరువాత కృష్ణమాచారిగారు బంజరు భూముల విషయం మాట్లాడినారు. బసవ మానయ్యగారు లంచగొండితనం గురించి మాట్లాడినారు. అంతోని రెడ్డిగారు మామూలుగా education లో ఎక్కువగా శ్రద్ధ తీసుకొంటున్నారు కాబట్టి దానిలో కొన్ని సలహాలు ఇచ్చినారు. వాటిని ప్రభుత్వము తప్పకుండా పరిశీలన చేస్తుంది. బంజరు పొలాలను గురించి చాలమంది చెప్పారు. పిల్లలమర్రి వెంకటేశ్వర్లుగారు మాట్లాడడానికి ప్రయత్నం చేశారు. ఈలోగానే వారు వెళ్ళిపోయారు. ఇవి ముఖ్యంగా శాసనసభ్యులు ప్రధానంగా చెప్పినటువంటి విషయాలు. కాని ప్రతిపక్ష నాయకులు మాట్లాడినటువంటి విషయాలు చాల ఉన్నాయి. ముఖ్యంగా ప్రభుత్వము పక్షపాత వైఖరి అవలంబిస్తున్నదని, పనులన్నీ పక్షపాతంతో చేస్తున్నదని చెప్పారు. కంభం మునిసిపాలిటీలో కమ్యూనిస్టు Chairman గా ఉండగా, దాన్ని supersede చేయడానికి ప్రయత్నించి లేక no-confidence motion పెట్టి కమ్యూనిస్టులను ఓడించి కాంగ్రెసువారు Chairman అయినారని అన్నారు. అంటె ఏమిటి? కమ్యూనిస్టులకు బలములేదన్నమాట. కాని అదేవిధంగా భువనగిరిలో వారు చేశారు. భువనగిరిలో కాంగ్రెసువారు Chairman గా ఉండగా అతనిమీద no-confidence motion పెట్టి అతనిని ఓడించి కమ్యూనిస్టు Chairman గా ఉన్నారు. అక్కడ జరిగింది మాత్రం చెప్పరు. ఇది మాత్రం చెప్పుతూ పక్షపాత వైఖరి

కమిటీలను గురించి చెప్పారు. ఏ కమిటీ వేసినా కాంగ్రెసువారినే వేస్తున్నా రని అన్నారు. మొన్న బోట్ ట్రాజెడీ కమిటీ వేయించినప్పుడు వారికి వ్రాసినాను. "అయ్యా మీరు ఛైర్మన్‌గా ఉండండి, ప్రతిపక్ష నాయకులు ఉంటే దీనికి ఒక అంతస్తువస్తుంది, ఒక స్టేటస్ వస్తుంది" అని వ్రాస్తే వారు రాలేకపోయారు. Public Accounts Committee కి శ్రీ రావి నారాయణరెడ్డిగారే Chair-man గా ఉన్నారు. ప్రతిపక్ష సభ్యులు యింకా అనేక కమిటీలలో ఉన్నారు. ఏమి, ఆ సమానం వారినే వేసుకోవాలని ఎక్కడ ఉన్నది? అది ఏ కమిటీయో, మెడికల్ కాలేజి సెలెక్షన్ కమిటీయా, లేక అక్కౌంట్సు కమిటీయా? లేక బోట్ ట్రాజెడీ ఎంక్వయిరీ కమిటీయా. లేక ఏమి కమిటీ అది, దాని నేచరు ఏమిటి పని ఏమిటి అనేది దృష్టియందు ఉంచుకొని దానికి ఎవరైతే తగినవారుంటారో అటువంటి వారిని తీసుకొంటారుగాని ఇతను కమ్యూనిస్టా? ఇతను కాంగ్రెసా? స్వతంత్రపార్టీయా, ఇండిపెండెంటా, లేక డిపెండెంటా, అనేది ప్రభుత్వం చూడదని మాత్రం మనవి చేస్తున్నాను.

నేరడాలో ఎట్టారెడ్డి అనే ఒకాయనను చంపివేశారట. అది మర్డరా (mur.ler) లేక ఆత్మహత్యా అనేది ప్రశ్న. "ఇది మర్డరు, మీరు దీనిని ఆత్మహత్య అని తేల్చారు" అని అన్నారు. ఎవరు తేల్చారు? సంజీవయ్య అభిప్రాయం యిచ్చి తేల్చాడా? లేక ఏ కాంగ్రెసు సర్కారో, కార్యకర్తో వెళ్ళి "ఇది మర్డర్ కాదు యిది ఆత్మహత్య" అని తేల్చారా? అయితే ఈ బిల్డింగ్ యొక్క గట్టితనం sound గా ఉన్నదో లేదో తేల్చవలసినది నేనా? తమరా? ఇంజనీర్ తేల్చాలి. అదే విధంగా ఒక శవం—అది ఏ మనిషికి చెందిందో ఆ మనిషి చంపబడ్డాడా, లేక ఆత్మహత్య చేసుకొన్నాడా, అనేది తేల్చవలసినవారు డాక్టర్సు. డాక్టర్సుయొక్క సర్టిఫికేట్ ప్రకారం అతను ఆత్మహత్య చేసుకొన్నాడని తెలిస్తే దాని ప్రకారం మిగతా చర్యలు కొనసాగిస్తే "ఇది ఏదో జరిగింది," అని చెబితే ఎట్లా? ఇక్కడే కాకుండా యింతకు పూర్వం నా దగ్గరకువచ్చి చెబితే స్పెషల్‌గా. I.G.P. ని, దానికి సంబంధించిన ఉద్యోగస్థులను పిలిచి యిది ఏమిటో కనుక్కొనమని చెబితే మళ్ళీ వారు పరిశీలన చేసి "ఇంతకుముందు జరిగింది వాస్తవమే, సరైన పద్ధతే" అని వారు సంతృప్తిచెంది, నాకుకూడ సంతృప్తి కలుగజేస్తే వారు ఆ విషయం యిక్కడకు తెచ్చి గోరంతలు కొండంతలు చేసి బ్రహ్మాండంగా చెప్పారు.

ప్రొగాటూర్నుకు సంబంధించి దాస్ అనే ఒక కార్మికుడు చంపబడినాడు, వాస్తవమే "దానికి ఏదో రాజకీయ పక్షం ఉంది. కాని కాంగ్రెసుకాదులే" అన్నారు. చాలా సంతోషం. "కాంగ్రెసు కాదులెండి" అంటే యిక కమ్యూనిస్టుపార్టీ కాదుగదా "కాంగ్రెసు కాదులెండి, ఒక రాజకీయ పక్షము దీనికి వెనక ఉందిలెండి" అంటే,

వారు అది ఇక్కడ చెప్పుటకు పూర్వం నాకు వచ్చి చెప్పడం, I. G. P ని పిలిపించి పరిశీలన చేయించడం జరిగింది. అక్కడ ఏదో రాజకీయ పక్షానికి ప్రాబల్యం ఉండి ఉండి. ఇప్పుడు కొత్తగా అక్కడ కమ్యూనిస్టులు ప్రవేశించి ప్రాబల్యం సంపాదించుకొంటున్నారు కాబట్టి వారిని discredit చేయాలనే ఉద్దేశంలో ఇక్కడ responsible pers.n గా, Leader of the Opposition గా Houseలో చెప్పారంటే చాల హృదయ విదారకంగా కనిపిస్తోందని చెబుతున్నాను నాకు ప్రైవేటుగా నా రూములో వచ్చి చెబితే అది వేరే సంగతి. కాని open గా ఒక Political pa.ty మీద allegation చెప్పడం న్యాయంకాదు. అందులో మేము అంతా investigate చేసి, లేదు అని తెలుసుకొన్న తరువాత ;

సిర్పూర్ కాగజ్‌నగర్ గురించి చెప్పారు. ఈ విషయం నాకు చెప్పిందే, మళ్ళీ చెప్పారు. అక్కడ గోపీనాథ్ అనే కమ్యూనిస్టు ఎర్కూరు రు 10/-లు దొంగిలించాడని అతనిని పట్టుకొని పోయారట. ఇంత చిన్న నేరానికే ఎందుకు పట్టుకు పోయారో నేను విచారిస్తాను అని చెప్పాను. మళ్ళీ ఇక్కడ చెప్పారు నేను విచారణ చేశాను. I. G. P ని పిలిపించి అడిగాను. "అయ్యా, 10 రూపాయలు దొంగతనం చేస్తే పట్టుకొనడానికి అది అంత పెద్ద నేరామా? దీనికి చాల కథ ఉన్నది. అతను అక్కడ కమ్యూనిస్టు నాయకుడుగా ఉండి ఎన్నో దురంతాలకు, ఎన్నో అన్యాయాలకు, ఎన్నో హత్యలకు కారణమైనటువంటి మనిషి, చాల ఉంది అతని మీద కేసు అక్కడ జరిగిన సంఘటనలు ఎన్నో ఉన్నవి, కాబట్టి అతనిమీద కేసు పెట్టబడింది" అని వారు చెబితే, వీరు House లో అతని విషయం తెచ్చి పది రూపాయల దొంగతనానికి పట్టుకొన్నారని చెబుతున్నారు. ఈ రకంగా వారి ఉద్దేశం అంతా— "ఈ ప్రభుత్వం పక్షపాత ధోరణిలో పోతోంది, ఇది కాంగ్రెసు ప్రభుత్వం, కాంగ్రెసు పక్షానికే ఈ ప్రభుత్వం, ఇతరులకు కాదు" అని చెప్పారు. ఇది ప్రజలే తేల్చాలి. వీరు ఇట్లా చెప్పినంత మాత్రాన ప్రజలకు ఉన్న అభిప్రాయాలు మారవని నేను మనవిచేస్తున్నాను.

శ్రీ జె. బి. ముత్యాలరావు : పది రూపాయలు దొంగిలించినా అది దొంగతనం అవునా, కాదా?

శ్రీ డి. సంజీవయ్య : దొంగతనమే. కాని దానికి పెద్ద ఏదో చేశారు, అరెస్టు చేశారు, అని వారు చెబుతున్నారు. కాని ఆ ఒక్క దొంగతనమేకాదు, చాల ఉంది అతని చరిత్ర అని మాత్రం నేను మనవిచేస్తున్నాను.

శ్రీ యస్. కె. వి. కృష్ణావతారం : అంతా exparte గా జరుగుతోంది ఫర్వాలేదు, కానివ్వండి.

శ్రీ డి. సంజీవయ్య : వారు ఉన్నాకూడ చెప్పడానికి సంసిద్ధముగా ఉన్నాను. అయితే exparte గా చెప్పడం నాకు యిష్టములేదు కాబట్టి వారు చెప్పినది సరైనది కాదని, న్యాయంకాదని, దానిని నేను ఎదుర్కొనడానికి సంసిద్ధముగా ఉన్నానని, వారు, చెప్పినదంతా సరైనది కాదని ఋజువు చేయడానికి, అందులో ఏమీ సత్యము లేదని చెప్పడానికి కూడ నేను సంసిద్ధముగా ఉన్నానని మనవి చేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ : అవతల పార్టీ ఉన్నా లేకపోయినా press and public కొరకు చెప్పాలి.

శ్రీ డి. సంజీవయ్య : అందువల్లనే చాల పాయింట్స్ deal చేశాను. ఇందులో పాల్గొన్నటువంటి వారి సంఖ్య 60 అనుకుంటాను. చాల మంచి సలహాలు కూడ యిచ్చారు. వారందరికీ నా ధన్యవాదములు. వారు చెప్పిన points అన్నింటికి నేను సమాధానం చెప్పలేకపోయి ఉండవచ్చును. కాని అవన్నీ రికార్డులో ఉంటాయి. ఒక్కొక్క పాయింటు తీసి పరిశీలించి ఎంతవరకు వాటిని అమలు పరచడానికి వీలున్నదో అంతవరకు అమలు పరచడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని మనవి చేస్తూ ఈ అవకాశం కలుగజేసినందుకు మీకు నా ధన్యవాదములు అర్పిస్తున్నాను. గవర్నరుగారి యొక్క ప్రసంగానికి అభినందనలు తెలుపుతూ ప్రవేశపెట్టిన తీర్మానాన్ని అందరూ ఆమోదించాలని కోరుతున్నాను

శ్రీ పి. గోపాలరెడ్డి : అధ్యక్షా నాకు మాట్లాడటానికి అవకాశం దొరకలేదు: నూతనంగా ఏర్పడిన సత్యవీడు తాలూకా గురించి ముఖ్యమంత్రిగారు చెబుతారని ఆశించితిని. వారికి అక్కడనుంచి representations కూడ వచ్చాయి. వారికి ప్రభుత్వం ఏమైనా తలపెట్టిందా ?

మిస్టర్ స్పీకర్ : ఇది debate కు జవాబు. అవి వేరే ప్రశ్నల రూపములో తేవచ్చును. సత్యవీడు తాలూకా కొత్తగా వచ్చిందని neglect అయినదనీ, ఎక్కువ ప్రాముఖ్యత యిస్తూనే ఉన్నారు.

(Pause)

I am glad to say that May's Parliamentary Practice 15th Edition, page 361, confirms my opinion. It says:–

"Explanation by a Member of the circumstances which have caused his resignation of Office in the Government is usually made immediately before the commencement of

public business........A debate must not arise on the explanation......The statements pertaining thereto on behalf of the Government are permitted."

(Pause)

On the 31st July 1956, the Prime Minister made a statement at the Commonwealth Prime Ministers' Conference in London in July 1956 and during his visit abroad. Thereafter, Smt. Renuka Chakravarthy asked a question seeking certain clarification, దానిని గురించి ఆయన స్టేట్ మెంట్ చేశాడు; తరువాత రేణుకా చక్రవర్తి అడిగింది దానిమీద చెప్పారు. Dealing with the question, the Speaker observed: "Hon. Members are aware that after a statement is made no questions are put and no debate takes place."

Then in reply to a point raised by Sri Hiren Mukerjee the Speaker of the Lok Sabha observed: "do not want to make an innovation for the first time."

The rulings of the Lok Sabha are binding upon us. ఏది ఎట్లా ఉన్నా మనము కూడ రూల్సు స్పష్టంగా చేసుకొన్నాము.

Mr. Speaker : The question is.

శ్రీ పి. సుందరయ్య: ఈ క్రింది సవరణను ప్రతిపాదిస్తున్నాను. తీర్మానమునకు చివర యీ క్రింది విషయములు చేర్చాలి.

"అయితే ప్రభుత్వము- తమ పార్టీకి అనుకూలంగా తమ అధికారాన్ని, పరిపాలనా యంత్రాన్ని అనేక సమస్యలమీద వినియోగిస్తూ సామాన్య పరిపాలన విధానాలను వదలివేసి ప్రజలందరి శ్రేయస్సుకొరకు పనిచేయక తమ పార్టీ ప్రయోజనాలకోసమే కృషిచేస్తూ పార్టీ ప్రభుత్వంగా పనిచేస్తున్నందుకు ఈ సభ విచారపడుతున్నది."

Add the following at the end.

"But regret to note that no mention has been made about the uplift of the Backward classes in the Address."

తీర్మానమునకు చివర యీ క్రింది విషయములు చేర్చాలి.

"గౌరవనీయులైన గవర్నరుగారి ప్రసంగములో ఏలేరు రిజర్వాయరు నిర్మాణము సూచించనందుకు విచారము ప్రకటించుచున్నాను.

Add the following at the end:

But regret to note for not mentioning the undue interference of the Ministers in the day to day administration for strengthening the Congress party.

Add the following at the end:

"But regret to note for not mentioning about the eviction of the poor cultivators of Banjar, Sivaijama and Gairan lands, instead of giving them pattas immediately, inspite of repeated promises made by the Government."

Add the following at the end:

"But regret to note for not mentioning the necessity for taking up two tunnels of the right canal of Nagarjunasagar Project at a time, instead of postponing one till the first phase is completed."

Add the following at the end:

"But regret to note for not mentioning about the pro-employer attitude of the Government in the implementing labour laws against the workers.

Add the following at the end:

"But regret to note for not mentioning about the discriminatory and partisan attitude of the Government in administration.

Add the following at the end:

"But regret to note that effective measures were not taken in time to control famine conditions in Chittoor, Anantapur, Cuddapah and Nellore districts and nothing has been mentioned regarding steps to be taken to avert the recurrence of famine conditions in those districts."

Add the following at the end:

"But regret to find that the statement made by the hon. Revenue Minister regarding assignment of Banjar lands to deserving landless persons in Andhra area within a period of one year, finds no place in the policy statement made by the Governor."

Add the following at the end:

"But regret to note the failure to take note of corrupt practices and inefficient administration in the Road Transport Corporation and suggest measures for the eradication of such practices."

Add the following at the end:

"But regret to note the failure to take note of the police excesses committed in Mungala Pargana at the instance of the local congress leaders and for not taking measures to put an end to such practices."

Add the following at the end:

"But regret to note the failure to take into consideration the vindictive attitude taken by Government in dealing with the palm jaggery neera society in taking away some of the villages from neera society to benefit the abkari contractors."

Add the following at the end:

"But regret to note the failure to make a mention about the inefficiency and corruption that was rampant in the Govt. Printing Presses and failure to suggest measures for its eradication."

Add the following at the end:

"But regret to note the failure to make a mention about the failure of the Government to solve the problems of NGOs and particulary of those employed as work-

charged or NMR in PWD, Highways and Electricity Depts."

Add the following at the end:

"But regret to note the failure to make a mention about the failure of the Govt. to fix the minimum wage for the local board employees, work-charged and contingency departments as was agreed in the Pay Committee report for the similar categories."

Add the following at the end:

"But regret to note the failure of the Government to solve the labour disputes in bringing in conciliatory machinery even where the State Government are involved."

Add the following at the end:

"But regret to note that no mention has been made of the partial attitude of the Govt. administration, Ministers, Zilla Parishad Chairmen and some Samithi Presidents towards parties other than ruling party."

Add the following at the end:

"But regret to note the omission of measures to improve the social and economic conditions of the Harijans and Tribes in particular."

Add the following at the end:

"But regret to note that no mention has been made regarding the improvement of communications in tribal and backward area for which it is essential for the social and economic development of the said communities."

Add the following at the end:

"But regret to note that the Governor has mentioned no scheme to check the rising trend of prices and relieve the distress of the common people."

Add the following at the end:

"But regret to note that no mention has been made regarding the grievances of the linguistic minorities in connection with the educational affairs."

Add the following at the end:

"But regret to note the failure of insufficient staff in Multipurpose High Schools which resulted in waste of human energy instead of improvement in studies."

Add the following at the end:

"But regret to note that the Planning work has not been done satisfactorily."

Add the following at the end:

"But regret to note that no elections were held since seven years for the old Panchayats and for postponement of the Panchayat elections."

Add the following at the end:

"But regret to note that the big factories and Projects have not been established by the Centre, as done in Madras."

Add the following at the end:

"But regret to note for not giving adequate aid to small scale industries in villages."

Add the following at the end:

"But regret to note for not solving the unemployment problem."

Add the following at the end:

"But regret to note that there are no improvements for Education in Andole constituency."

Add the following at the end:

"But regret to note that there is no proper distribution of funds in Social Welfare Department."

Add the following at the end:

"But regret to note that the amounts sanctioned for the construction of wells are not being released in time with the result that the works are being stopped half finished."

Add the following at the end:

"But regret to note that there is no proper supply of medicines to the Hospitals and for allowing the Doctors to have private practice."

Add the following at the end:

"But regret to note that there is no medical committee at Jogipet, Andole Taluq."

Add the following at the end:

"But regret to note that the food scheme failed and rates are rising up."

Add the following at the end:

"But regret to note that the common man's standard of living has not been improved."

Add the following at the end:

"But regret to note that no mention has been made regarding the introduction of Prohibition in Telangana area."

తీర్మానమునకు చివర ఈ క్రింది విషయములు చేర్చాలి—

అయితే గుంటూరు జిల్లాలో నూతన విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేసే విషయం ఉదహరించనందుకు విచారించుచున్నాము.

తీర్మానమునకు చివర ఈ క్రింది విషయములు చేర్చాలి.

అయితే మూడవ పంచవర్ష ప్రణాళిక 600 కోట్ల రూపాయలకు నిర్ణయించనందులకు విచారించుచున్నాము.

తీర్మానమునకు చివర యీ క్రింది విషయములు చేర్చాలి.

ఆయితే పరిపాలనా సంస్కరణ సంఘంలో అనధికారులను వేయనందుకు చింతించుచున్నాము.

తీర్మానమునకు చివర యీ క్రింది విషయములు చేర్చాలి.

తెలుగు భాషను అధికార భాషగా నిర్ణయించి అన్ని స్థాయిలలోను విశ్వవిద్యాలయాలలో కూడ బోధనకు నిర్ణయించుట ఉపసంహరించనందుకు విచారించుచున్నాము.

తీర్మానమునకు చివర యీ క్రింది విషయములు చేర్చాలి.

జిల్లా స్థాయిలో యీ సంవత్సరమే తెలుగు భాష ద్వారా వ్యవహారము నడుపుటకు నిర్ణయిస్తామని చెప్పనందుకు,

తీర్మానమునకు చివర యీ క్రింది విషయములు చేర్చాలి.

తెలుగులిపి సంస్కరణ సంఘము సూచనలు వెంటనే తెప్పించి అమలు పరుస్తామని చెప్పనందుకు—

తీర్మానమునకు చివర యీ క్రింది విషయములు చేర్చాలి.

ఖాదీ చౌక చేయుటకు అధిక నూలు వడకగల రాట్నము పరిశోధిస్తామని ప్రకటించనందుకు.

తీర్మానమునకు చివర యీ క్రింది విషయములు చేర్చాలి —

ఉక్కు, ఇనుము ఉత్పత్తి చిన్న పరిశ్రమగ పారంభించుటకు ప్రైవేటు వ్యక్తులకు ప్రోత్సాహమిస్తామని ప్రకటించనందుకు —

తీర్మానమునకు చివర యీ క్రింది విషయములు చేర్చాలి —

అమోనియం సల్ఫేటు, సూపర్ ఫాస్ఫేటు, చేపల ఎరువు ఉత్పత్తికి చిన్న రకము పరిశ్రమలను పెట్టుటకు ప్రోత్సాహమిస్తామని ప్రకటించనందుకు విచారము ప్రకటించుచున్నాము,

తీర్మానమునకు చివర యీ క్రింది విషయములు చేర్చాలి —

నెల్లూరు జిల్లాలో 1959లో జరిగిన పంచాయతీ ఎన్నికలలో, అధికారుల కక్షము, పక్షపాతము, అవినీతి మొదలగు తీవ్రమైన చర్యలు జరిపినారని అన్ని

పంచాయితీ ఆఫీసరు శ్రీ డి. సుబ్బారెడ్డిగారిపై బాధ్యులగు శాసనసభ్యులు, జిల్లా ప్రముఖులు ఇచ్చిన విషయాలు ఇంకా విచారణలో నుండగా సదరు శ్రీ డి. సుబ్బారెడ్డిగారినే, మరల నెల్లూరు జిల్లాకు, పంచాయితీ అధ్యక్షుల ట్రైయినింగ్ ఆఫీసరుగా నియమించిన, ప్రభుత్వ చర్యను, నిరసించనందుకు,

తీర్మానమునకు చివర యీ క్రింది విషయములు చేర్చాలి –

ఆంధ్ర ప్రాంతములోని, మెడికల్, ఇంజనీరింగ్, అగ్రికల్చర్, వెటర్నరీ మొదలగు కాలేజీలకు, విద్యార్థులను సెలక్టు చేయుటకు నియమించబడిన నాన్ అఫీషియల్ శాసన సభ్యులందరిని పక్షపాతములో కాంగ్రెసువారినే నియమించిన ప్రభుత్వ చర్యలను తీవ్రముగా విరసించనందులకు –

తీర్మానమునకు చివర యీ క్రింది విషయములు చేర్చాలి –

మైకా లేబర్ వెల్ఫేర్ ఫండు కమిటీ కార్యాలయము నెల్లూరునుండి, మైకా గనులున్న 'కలిచెడు' వగైరా ప్రాంతాలకు మార్చవలసిన అవసరాన్ని గురించి చెప్పనందులకు –

తీర్మానమునకు చివర యీ క్రింది విషయములు చేర్చాలి –

వర్క్మెన్ కంపెన్సేషను కమిషనరువద్ద నెల్లూరు జిల్లాలోని మైకా వర్కర్ల కంపెన్సేషన్ కేసులు చాల కాలంగా పెండింగులో నున్నప్పటికీ, వాటిని త్వరగా పరిష్కరించవలసిన అవసరాన్ని గురించి తెలుపనందులకు –

తీర్మానమునకు చివర యీ క్రింది విషయములు చేర్చాలి.

కంపెన్సేషన్ కొరకు "సిలికాసిస్" జబ్బుతోనున్న మైకావర్కర్లు అనేక మంది దరఖాస్తులు పెట్టియున్నారు. దరఖాస్తుదారులు అనేకమంది చనిపోతున్నప్పటికి చాల కాలంగా వాటిని పరిష్కరించక, చేయుచున్న ఆలస్యాన్ని గురించి నిరసించ నందులకు —

తీర్మానమునకు చివర యీ క్రింది విషయములు చేర్చాలి –

మైకా వర్కర్ల వేతనాలను 1. రివైజ్డ్ మినిమమ్ వేజెస్, 2. అమలు జరుపుటలో జాప్యాన్ని వదలి తక్షణమే అమలు జరిపించు విషయాన్ని గురించి చెప్పనందులకు —

తీర్మానమునకు చివర యీ క్రింది విషయములు చేర్చాలి —

మైకా వర్కర్సుకు ప్రతివారము వేతనాలను బట్వాడా చేయని యజమానులపై చర్య తీసుకోమని విషయము చెప్పనందులకు —

తీర్మానమునకు చివర యీ క్రింది విషయములు చేర్చాలి

మైకా పరిశ్రమ అభివృద్ధి కొరకు " ప్రోస్పెక్టింగ్ అపరేషను " చేయగల హెవీ డ్రిల్లింగ్ అపరేషను ప్రభుత్వం సప్లయి చేయవలసిన అవసరాన్ని గురించి చెప్పనందులకు —

తీర్మానమునకు చివర యీ క్రింది విషయములు చేర్చాలి.

జాగా ప్రభుత్వానికి ఆదాయము చేకూర్చగల మైకా గనులను వేలం వద్ద ప్రవేశపెట్టి ప్రభుత్వానికి ఆదాయాన్ని రాబట్టుటకు తగిన చర్యలు తీసుకోమని చెప్పనందులకు —

తీర్మానమునకు చివర యీ క్రింది విషయములు చేర్చాలి —

నెల్లూరు జిల్లానుండి "చెన్నూరు" వగైరా గ్రామాలకు ఎస్టేటుగా గెజెట్ పబ్లికేషన్ చేయమని రివిన్యూ బోర్డుకు జిల్లా కలక్టరు వ్రాసి 6 మాసములైనప్పటికీ ఇంతవరకు గెజెట్ పబ్లికేషను చేయనందులకు ప్రభుత్వ చర్యను విరసించ నందులకు —

తీర్మానమునకు చివర యీ క్రింది విషయములు చేర్చాలి —

చెన్నూరు, చెన్నూరు మజరా సిద్దారెడ్డి పాలెం చెరువులకు గండ్లుపడి చాలా కాలం నుండి రిపేరు లేక పంటలు నష్టమై రైతులు అనేక కష్టనష్టములకు గురి అవుతున్నప్పటికి, ప్రభుత్వం తక్షణమే సదరు చెరువులకు మరమ్మతులకు పూను కోవాలని చెప్పనందులకు —

తీర్మానమునకు చివర యీ క్రింది విషయములు చేర్చాలి —

అనేకమంది ఉద్యోగులను పబ్లిక్ సర్వీస్ కమిషన్ సెలక్షన్‌కు పంపక, ప్రభుత్వమే కంట్రాక్టు బేసిస్ మీదనో, లేక మరొక పేరుతోనో, పక్షపాతంగా నియమించుచున్న చర్యలను నిరసించనందులకు —

తీర్మానమునకు చివర యీ క్రింది విషయములు చేర్చాలి—

జిల్లాపరిషత్తు నియమించవలసిన ఉద్యోగులను సెలక్టు చేయుటకు నియమించబడిన కమిటీలో ప్రభుత్వం 20 జిల్లాలలోను, రాజకీయ పక్షపాతముతో 20 మంది కాంగ్రెసువారిని, నియమించినందులకు నిరసన తెల్పనందులకు—

తీర్మానమునకు చివర యీ క్రింది విషయములు చేర్చాలి—

వ్యవసాయ కార్మికులకు కనీస వేతనాలను ఆంధ్ర ప్రదేశ్ అంతటా నిర్ణయించి అమలు జరుపనందులకు—

తీర్మానమునకు చివర యీ క్రింది విషయములు చేర్చాలి—

ఒక సంవత్సరములో బంజరు భూములు పంచుతామని ప్రకటనలు చేస్తూ నెల్లూరు జిల్లాలోని, నెల్లూరు తాలూకాలో బంజరు సాగుదార్లపై హెచ్చు పెనాల్టీలు విధించినందులకు—

తీర్మానమునకు చివర యీ క్రింది విషయములు చేర్చాలి—

నెల్లూరు జిల్లా నాగార్జున సాగర్ ప్రాజెక్టు క్రిందికి వస్తుంది గనుక పది ఏరియాలోని బంజర్లను పట్టాలకివ్వరాదని ఇదివరకు ఏర్పర్చిన నిబంధనలు తొలగించి దరఖాస్తులు తీసుకొనుటకు తగిన చర్యలు తీసుకోవాలని చెప్పనందులకు—

తీర్మానమునకు చివర యీ క్రింది విషయములు చేర్చాలి —

కనుపూరు కాల్వ స్కీముకు గ్రాంటు ఇచ్చినట్లే — కావలి కాల్వకు గ్రాంటు యిచ్చి తక్షణమే పని ప్రారంభించాలని చెప్పనందులకు —

తీర్మానమునకు చివర యీ క్రింది విషయములు చేర్చాలి.

ఎస్టేట్సు ల్యాండు చట్టాన్ని సవరించి గవర్నమెంటు గ్రామాలకు అనుబంధంగా ఉన్న మజరా ఇనాం గ్రామాలను ఎస్టేట్లుగా పరిగణించునట్లు చేస్తామని 1956 సంవత్సరములో కర్నూలు అసెంబ్లీలో ప్రభుత్వం తరపున కీర్తిశేషులైన శ్రీ కళా వెంకటారావుగారిచ్చిన హామీ ననుసరించి అట్టి బిల్లును ఇంతవరకు తేనందుకు ప్రభుత్వ చర్యను తీవ్రంగా నిరసించనందులకు —

తీర్మానమునకు చివర యీ క్రింది విషయములు చేర్చాలి —

రసాయనిక ఎరువుల పంపకానికి ప్రభుత్వం తీసుకోదలచిన చర్యలను ఇంతవరకు అమలు జరుపనందులకు నెల్లూరు జిల్లా, కోవూరు తాలూకాలో 1, తలమంచి,

2. ముదివర్తి, 3. నార్తు మోపూరు వగైరా [illegible] రసాయనిక ఎరువుల కోటా కొరకు పెట్టిన దరఖాస్తుల గురించి [illegible] ప్రభుత్వ పర్యనను గౌరవనీయులైన గవర్నరుగారు తన ఉపన్యాసములో [illegible] నందులకు —

తీర్మానమునకు చివర యీ క్రింది విషయములు చేర్చాలి —

నెల్లూరు జిల్లా, కోవూరు తాలూకా, ఇందుకూరు పంచాయతీ [illegible] మెంబరు రాజీనామా ఇచ్చినప్పటికీ ఇంతవరకు సదరు రాజీనామాపై [illegible] తీసుకో నందుకుగాను ప్రభుత్వ చర్యను విరసించనందులకు —

తీర్మానమునకు చివర యీ క్రింది విషయములు చేర్చాలి —

నెల్లూరు జిల్లా, కోవూరు తాలూకా మానేగుంటపాడు పంచాయతీని 1. మానే గుంటపాడు, 2. అర్లపాడు రెవిన్యూ గ్రామాల ప్రాతిపదికపై రెండు పంచాయతీ లుగా ఏర్పాటు చేయమని శాసన సభ్యులు కోరినప్పటికీ ఇంతవరకు తగిన చర్యలు తీసుకోని ప్రభుత్వ చర్యలను గౌరవనీయులైన గవర్నరుగారు తన ప్రసంగములో నిరసన తెల్పనందులకు —

All the amendments were negatived.

Mr. Speaker: The question is:

"That the members of the Andhra Pradesh Legislative Assembly assembled in this Session are deeply grateful to the Governor for the Address which he has been pleased to deliver to both the Houses of the Legislature assembled together on the 22nd June 1960."

The motion was adopted.

The House then adjourned till Half Past Eight of the clock on Thursday, the 30th June 1960.